www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 39 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు ఆషాఢ బహుళ ద్వాదశి
21-27 జూలై 2025
వెల : ₹20/-

# ద్రవిడవాద సిలువపై సనాతన నాగరికత!




జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



అడ్డూరి శ్రీరామ్
ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, బీజేపీ
భారతీయ జనతా యువమోర్చాతో క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టి,
అంచెలంచెలుగా ఎదిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ
నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ, నిగర్వి, అజాతశత్రువు
శ్రీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ గారికి హార్ధిక శుభాకాంక్షలు...
షేక్ బాజీ
కోలపల్లి గణేష్
మాదాల రమేష్
అవ్వారు బుల్లబ్బాయి
మువ్వల సుబ్బయ్య
కాకాని తరుణ్
పి. రఘురాముడు
బొడ్డు లక్ష్మి
పి. సురేష్ బాబు
సయ్యద్ బాషా
బాల నూతులపాటి
సుమతి ఇమ్మడి
నున్న కృష్ణ
సి.వి. నర్సరాజు
పి. శివప్రసాద్,
డా. దుర్గా శ్రీలక్ష్మి
భారతీయ జనతాపార్టీ, ఎన్టీఆర్ జిల్లా





# కరాచీలో కమనీయ రామాయణం

పాకిస్తాన్‌లోని కరాచీలో జూలై 12, 13 తేదీల్లో మౌజ్ థియేటర్ గ్రూప్ ఆధ్వర్యంలో రామాయణం నాటక ప్రదర్శన జరిగింది. కృత్రిమ మేథ (ఏఐ) సాంకేతికతను వినియోగించడం ద్వారా నిర్వాహకులు ప్రదర్శనకు నిండుదనం తీసుకొనివచ్చారు. ఇస్లాం దేశంలో తొలిసారిగా రామాయణ ప్రదర్శన అక్కడి హిందువులను ఎంతగానో ఆకట్టుకుంది. రామాయణాన్ని మరిన్నిచోట్ల ప్రదర్శిస్తామని నిర్వాహకులు తెలిపారు.













Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140532 5, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**‘20**47 నాటికి భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చాలన్నదే వాళ్ల కోరిక’. 2022లో పీఎఫ్ఐని నిషేధించినప్పుడు ఇదే మాట వినిపించింది. ఆ మాటనే ఇక్కడ పునరుద్ఘాటించడం లేదు. ఇది ఇటీవల ఒక ఉత్తరప్రదేశ్ మహిళ చెప్పిన మాట. ప్రలోభాలకో, భయానికో హిందూధర్మం నుంచి ఇస్లాంలోకి వెళ్లి తిరిగి వచ్చిన మహిళ ఆమె. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌ను, కాస్త జాతీయ స్పృహ ఉన్న భారతీయులను కుదుపుతున్న, కలవరపెడుతున్న చాహంగూర్ బాబా ఉదంతంలో మళ్లీ అదే మాట వినిపించింది. జలాలుద్దీన్ అనే చాహంగూర్ బాబా మహిళలను మోసగించి మత మార్పిడి చేస్తున్న దొంగ ఆధ్యాత్మికవేత్త అని సాక్షాత్తు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారంటే, ఈ వ్యవహారం తీవ్రతను అర్థం చేసుకోవాలి. అతడొక దేశద్రోహి, సంఘ విద్రోహి అని కూడా యోగి నిర్ద్వంద్వంగా ప్రకటించారు. తవ్వే కొద్దీ బయటపడుతున్నాయి ఈ బాబా అకృత్యాలు. నిజానికి అవన్నీ కేవలం నేరాలు కాదు. భారత్, హిందూధర్మాలకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రమాదకర కుట్రలు. అందుకు అద్దం పట్టేదే ఆ మహిళ చెప్పిన విషయం. ఈ బాబాను పోలీసులు, యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్ జూలై 5న అరెస్టు చేశారు.

అమిత్ పేరుతో, హిందూ యువకునిగా తమ కుటుంబానికి దగ్గరైన అబూ అన్సారీ తనకు 2019లో చాహంగూర్ బాబాను చూపించాడని మరొక మహిళ చెప్పారు. తాను వాళ్ల కేంద్రానికి వెళ్లినప్పుడు వాతావరణం అనుమానాస్పదంగానే ఉందనీ, అక్కడ అంతా మహిళలే కనిపించారనీ, వాళ్లంతా ‘బ్రెయిన్‌వాష్’ చేసినట్టే ఉన్మాదంతో ఉన్నారని చెప్పారు. ఈమె అంచనా ప్రకారం ఈ దొంగ బాబా 5000 మందిని మతం మార్చాడు. ఈ ప్రమాదకర సాలెగూడు సంగతి గమనించి హిందూధర్మంలోకి పున:ప్రవేశం చేసిన వారికి చంపేస్తామంటూ బెదిరింపులు రావడం మరొక కోణం. దొంగబాబా ఇదంతా అజ్ఞాతం నుంచే చేస్తున్నాడని అర్థమవుతుంది. లేకపోతే ఇతడి ఆచూకీ చెప్పిన వారికి పోలీసులు రూ. 50,000 బహుమానం ప్రకటించవలసిన అవసరం ఏమిటి? కేవలం విభజన, విద్రోహాల కుట్రలో ఇరుక్కుని మతం మారిన వారిలో చాలామందిని జూలై 3న విశ్వహిందూ పరిషత్ ఘర్‌వాప్సీ

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు ఆషాఢ బహుళ ద్వాదశి**

## లోపలి పేజీలలో...




6లో
ముఖపత్ర కథనం
**ద్రవిడవాద సిలువపై సనాతన నాగరికత!**

నివాళి
**విలక్షణతకు ‘కోట’**
18లో



ప్రత్యేక వ్యాసం
**కార్గిల్ కదనరంగ విజయం..**
24లో



# జాగృతి

## సంపాదకీయం

కింద తిరిగి హిందూత్వంలోకి తెచ్చింది. మారుమూల ఉన్న బలరామ్‌పూర్, మధ్‌పూర్ వంటి జిల్లాలలో ఈ దురాగతాలు సాగుతున్నాయి. ఆ రాష్ట్రంలోని చాలాచోట్ల, నేపాల్‌లోను కూడా ఆ దొంగబాబా కార్యకలాపాలు సాగాయి. అదికూడా పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ సాయంతో. మరొక విశేషం– క్రైస్తవ మిషనరీలు కూడా ఈ ముస్లిం దొంగబాబాకి తమ వంతు సాయం చేశాయి. ఎంత ప్రమాదకర పరిణామం! ఎంత ఘోరమైన కలయిక! దీనికితోడు లంచగొండి అధికారులు, పోలీసులు ఈ దేశ, ధార్మిక విధ్వంస క్రీడలో పూర్తిగా సహకరించారు. బాబా మీద ఫిర్యాదు చేయడానికి గోమ్తి నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళితే,

## ఇంకా సహించాలా?

పట్టించుకోలేదని విశ్వ హిందూ రక్షా పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్‌రాయ్ చెప్పడం ఇంకా పెద్ద విశేషం. పోలీసు వ్యవస్థను, అధికారులను బాబా లంచాలతో ఎంత ఏపుగా మేపాడో ఇవి చెబుతాయి. తన అడ్డాలలో ఈ దొంగ బాబా కోట్లాది రూపాయలతో నిర్మించిన భవంతులు కూడా యథేచ్ఛగా సాగిపోతున్న ఇతడి సామ్రాజ్య నిర్మాణాన్ని చూపిస్తాయి. ఇవన్నీ ఇప్పుడు నేలమట్టమవుతున్నాయి.

నెగేషనిజమ్ – జరుగుతున్నది స్పష్టంగా కళ్లకు కనిపిస్తున్నా, నిరాకరించకూడని సత్యమే ఉన్నా; అదేం కాదులే అన్న ఆత్మహత్యాసదృశమైన నిర్లిప్తతే నెగేషనిజమ్ అంటే. భారత జాతీయ కాంగ్రెస్ స్వాతంత్ర్యోద్యమంలో ప్రదర్శించినది ముమ్మాటికీ ఇదే. ఫలితం–పాకిస్తాన్ ఏర్పాటు. ప్రపంచంలో ఎక్కడా లేనంత హింస, రక్తపాతం, కుటుంబాల ధ్వంసం. అదే నెగేషనిజమ్ స్వతంత్ర భారతదేశంలోను కొనసాగుతున్నది. అటు చాహంగూర్ బాబా విద్రోహం బయట ప్రపంచానికి తెలిసిన క్షణాలలోనే అస్సాం నుంచి మరొక ప్రమాదకర పరిణామం గురించి వార్త వెలువడింది. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి నుమల్ మోమిన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పిన కలచివేసే విషయమిది. స్వాతంత్ర్యం వచ్చే నాటికి రాష్ట్రంలో ముస్లిం ఆధిక్యత ఉన్న జిల్లా ఒక్కటి కూడా లేదు. ఇప్పుడు 15 జిల్లాలలో (మొత్తం 35) ముస్లింలే అధిక సంఖ్యాకులు. ఆయన తాను చూసిన ఒక పరిణామాన్ని జాతి ముందుకు తెచ్చారు కూడా. తన చిన్నతనంలో పొరుగున ఉన్న గోలాఘాట్ జిల్లాలోని సరూపత్తర్ అనే ప్రాంతంలో 60 నుంచి 70 మాత్రమే ముస్లింల నివాసాలు ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య 6000 నుంచి 7000 వరకు ఉందని ఆయన వెల్లడించారు. దేశంలో చొరబాట్లు ఎంత వేగంగా సాగుతున్నాయో, జన సమీకరణలను తారుమారు చేస్తున్నాయో ఇదే చెబుతోంది.

కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో విభజన, విధ్వంసమే ధ్యేయంగా ముస్లిం మతోన్మాద సంస్థలు పనిచేస్తున్నాయి. ఇది ఎన్నోసార్లు రుజువైంది. 2047 నాటికి, అంటే భారత స్వరాజ్య శతాబ్దికి తిరిగి ఈ దేశాన్ని మొగల్ యుగంలోకి నెట్టాలన్న దురద ముస్లిం మతోన్మాదులను నిద్రపోనివ్వడం లేదు. ఆ మూడు రాష్ట్రాలలో రెండు సరిహద్దు రాష్ట్రాలు. 1947 విభజన నాటి నెత్తుటి జ్ఞాపకాలు చవి చూసినవి. అస్సాం ప్రజలు కాస్త తొందరగానే మేల్కొన్నా, పశ్చిమ బెంగాల్ హిందువులు ఇప్పటికీ మత్తు వీడడానికి బద్ధకిస్తున్నారు. సి. సదానందన్ మాస్టర్‌ను కేరళ నుంచి రాజ్యసభకు ఎంపిక చేయడంతో ఆ రాష్ట్రంలో మార్క్సిస్టులు చేసిన దారుణ మారణకాండను దేశం నెమరు వేసుకునే అవకాశం కల్పించింది కేంద్ర. అస్సాం, పశ్చిమ బెంగాల్ ప్రజలు కూడా పరిపూర్ణమైన జాతీయ స్పృహతో ఉండడం నేటి కచ్చితమైన అవసరం. 1947కు ముందు దేశంలో విలయతాండవం చేసిన నెగేషనిజాన్ని మళ్లీ అనుమతించరాదు. తమిళనాడు రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై చెప్పినట్టు, హిందువులు శరణార్థులుగా వెళ్లిపోదామన్నా మరొక దేశమేదీ లేదు. ★

21 జులై 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



40లో

కథ

**వేదాశీర్వచనం**

– పాంద్రంకి సుబ్రమణి

ధరహాసం




'నోబెల్ శాంతి' పోటీదారులు..


| | | |
|---|---|---|
| హెలికాప్టర్ల వాడకంలో ఇష్టారాజ్యం (తెలంగాణ) | - | 14 |
| రాష్ట్ర ఉత్పత్తులకు జాతీయ కీర్తి (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| డీ–డాలరైజేషన్‌పైనే బ్రిక్స్ భవిష్యత్తు!! (అంతర్జాతీయం) | - | 20 |
| అందరి దృష్టి బిహార్ ఎన్నికల పైనే! (జాతీయం) | - | 22 |
| విద్వన్మణి... సేవా రమణి (మహిళ) | - | 28 |
| ఓ వ్యాపారి మానసపుత్రిక రెడ్‌క్రాస్ (గళమెత్తిన గతం) | - | 30 |
| ఉనికి కోసమే థాక్రేల పోరు (జాతీయం-1) | - | 34 |
| రికార్డుల ఖజానా.. స్మృతి మందన...! (క్రీడ) | - | 43 |
| పురాణ నామకోశాధికారి (పుస్తక పరిచయం) | - | 44 |
| ప్రథమార్ధం నిరాశాజనకం (సినిమా) | - | 50 |

# ద్రవిడవాద సిలువ

దక్షిణ భారతదేశంలో భారతీయ నాగరికత, సంస్కృతీ సంప్రదాయాల ఆనవాళ్లు లేకుండా చేయడానికి తమిళనాడు కేంద్రంగా పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోంది. ఈ కుట్రలో ద్రవిడవాదపు పెద్దలు, క్రైస్తవ మత ప్రచారకులు ఒక జుగుప్సాకరమైన బంధంతో పెనువేసుకు పోయారు. పురావస్తు తవ్వకాల్లో బయటపడిన అపురూపమైన మన సంపదను మనది కాకుండా చేయడానికి పీకల్లోతు ప్రయత్నాల్లో మునిగి ఉన్నారు. దానిని ఘనమైన భారతీయ నాగరికత కాలిగోటికి సైతం ఏ మాత్రం సరిపోని పాశ్చాత్య నాగరికతతో ముడిపెట్టే పనిలో ఉన్నారు. భారతీయ మూలాలకు క్రైస్తవం అనే అంటుకట్టే సాహసానికి పూను కుంటున్నారు. ఈ అపవిత్రమైన కార్యానికి పెట్టుబడి కోసమని పాశ్చాత్య దేశాల నుంచి మనదేశానికి నిధులు వరద వెల్లువెత్తుతోంది. సామాజిక సేవ ముసుగులో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన అనేక ప్రభుత్వేతర సంస్థలు – ఎన్జీవోలు ఈ పాపకార్యానికి కాపుకాస్తు న్నాయి. నేర చరిత్రలో నిండా మునిగిన ఓ రెవరెండ్ మన నాగరికతను లేకుండా చేయడానికి దేశవిదేశాల్లో తన పలుకుబడిని ఉపయోగించుకొని చేయాల్సిందంతా చేస్తున్నాడు. ఇంతటి దారుణానికి ఒడిగడు తున్న ఈ మూక కడకు తమిళనాడులో తవ్వకాల్లో బైటపడిన శిథిలాల అసలు కాలాన్ని మార్చి, వాటిని తమకు అనుకూలమైన కాలానికి చెందినవిగా నిరూపించడానికి కిందామీదా పడుతోంది.



టెర్రకోట మట్టి కుండ

తమిళనాడులోని కీళడి గ్రామంలో చేపట్టిన పురావస్తు తవ్వకాలు ఈ దారుణానికి కార్యక్షేత్రంగా మారింది. ఇదే విషయమై పేరొందిన పురావస్తు శాస్త్రవేత్త డాక్టర్ హరిశంకర్ తన పరి శోధనా పత్రంలో పలు దిగ్భ్రాంతి కరమైన వాస్తవాలను వెలుగులోకి తెచ్చారు. తవ్వకాల పేరుతో సాగించిన అరాచకాలను తూర్పారపట్టారు. భారతీయ నాగరికతతో ముడిపడిన తమిళనాగరికత క్రైస్తవీకరణకు కుట్రలు పన్నుతున్న డీఎంకే ఎంపీ కనిమొళి, ఆయుధాల ఏజెంట్ రెవరెండ్ జస్పేర్ రాజ్ తవ్వకాలు జరిగిన చోటున అణువణువును సందర్శించారు. దీనికి అప్పట్లో తవ్వకాలకు నేతృత్వం వహించిన కె. అమర్‌నాథ్ రామకృష్ణ కారణమయ్యారు. ఆ ఇద్దరిని ఆయన తవ్వకాలు జరుగుతున్న చోటుకు స్వయంగా తీసుకొని వెళ్లారు. అయితే భారత పురావస్తు సర్వేక్షణ –ఆర్కియా లజికల్ సర్వే ఆఫ్ ఇండియా – ఏఎస్ఐ మాజీ డైరెక్టర్ డాక్టర్ టీఎస్ సత్యమూర్తిని మాత్రం అక్కడకు రావడానికి అనుమతించ లేదు సరికదా తవ్వకాల్లో బైటపడిన వస్తువులను కనీసం చూడనైనా చూడనివ్వ లేదు. ఇదిలా ఉంటే భారతీయ ఆత్మనిర్భర భారత్ పేరిట దేశీయ పరిజ్ఞానంతో స్వావ లంబన దిశగా ముందుకు సాగుతున్న మనదేశంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, పరికరాలతో కూడుకున్న ప్రయోగశాలలకు కొదవేముంది? అలాగని తవ్వితీసిన పురాతన వస్తువులను భారత్‌లో ప్రయోగశాలలకు పంపిస్తే వాటి అసలు కాలం బయటపడుతుంది. దాంతో ఇటుక మీద ఇటుక అన్నట్టుగా భారతీయ







సనాతన ధర్మానికి వ్యతిరేకంగా, క్రైస్తవ మతానికి అండగా కట్టుకున్న కలల సౌధం కూలిపోతుంది. అందుకునే ఈ గడ్డమీదనే పుట్టి, ఇక్కడి సంస్కృతిని ధ్వంసం చేయాలని చూస్తున్న దుండుగుల ముఠా పురాతన వస్తువులను విదేశాల్లో ప్రయోగశాలలకు పంపించేలా చేయడంలో అక్కడ తనకున్న పలుకుబడిని విచ్చలవిడిగా వాడుకుంది. వాటి కాలాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. మనదేశ విద్యాసంస్థల్లో పురావస్తుశాస్త్రంలో పెద్ద పెద్ద చదువులు చదివి ప్రభుత్వంలో

# ...పై సనాతన నాగరికత!












అత్యున్నత పదవులను పొందిన వారు మన నాగరికతపై ఇంటి దొంగలు అండగా పాశ్చాత్య నాగరికతా ప్రభువులు సాగిస్తున్న దండయాత్రకు దారి చూపించడం దేశ ద్రోహానికన్నా మించిన నేరం. అయినా సరే నిస్సిగ్గుగా, తల్లి పాలు తాగి రొమ్మును గుద్దుతున్నామనే కనీస స్పృహ లేకుండా పోయిన కొందరు అధికారులు ద్రవిడవాదపు పెత్తందార్లకు, మన దేశ చరిత్రకు మసిపూసి మారేడుకాయ చేసి అందులో ఇసుమంతైన భారతీయత లేకుండా చేసే తమిళనాట ఘనత వహించిన విశ్వవిద్యాలయాల్లో చరిత్రకారులకు, చర్చి ఫాదర్లకు దాసోహమన్నారు. రాత్రికి రాత్రే నివేదికలో రాతలు, అంకెలు మారిపోయాయి. పురావస్తు వస్తువుల కాలమాన పరిస్థితులూ మారిపోయాయి. ఇంతటి నాగరికతా ఘోర విధ్వంసానికి పవిత్ర వైగై నదీ తీరంలో వెలసిన కీళడి గ్రామం కార్యక్షేత్రంగా మారింది. ఇంతకీ ఇంతటి దారుణానికి ఒడిగడుతున్నది మరెవరో కాదు. హిందీ భాష అంటే మంట, దశాబ్ద కాలానికిపైగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అంటే కడుపు మంటతో రగిలిపోతున్న డీఎంకే అధినేత స్టాలిన్ హయాంలోని తమిళనాడు సర్కారు. మాజీ సీఎం కరుణానిధి కుమార్తె కనిమొళి, నేర చరిత్ర ఉన్న రెవరెండ్ జస్పెర్ రాజ్. వీరందరికి అదుపాజ్ఞల్లో పనిచేసే కొన్ని ఎన్జీవోలు. ప్రజల దృష్టిని డీఎంకే సర్కారు అవినీతి నుంచి, తీరని సమస్యల నుంచి మరల్చడానికి కీళడిలో తవ్వకాల వ్యవహారాన్ని ఎన్నికల్లో ప్రచార అస్త్రంగా మార్చుకోవడానికి ఈ ముఠా ప్రయత్నిస్తోంది. అలాగని మోదీ సర్కారు డీఎంకే రంగస్థలం పైన నడుస్తున్న నాటకం విషయంలో కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితం అనుకుంటే పొరపాటు పడినట్టే. మన వారసత్వ సంపదకు అద్దం పట్టే పురాతన వస్తువుల పుట్టుకను వక్రీకరించిన వారి తలరాతలను మార్చే పనిలో కేంద్రం ఉంది. నివేదికల మీద నివేదికలు అడుగు తోంది. ఇవాళ కాకపోతే రేపైనా అసలు నిజం వెలుగులోకి రాకుండాఉండదు. అప్పుడిక ద్రవిడవాదాన్ని భుజాలకు ఎత్తుకొని, క్రైస్తవాన్ని చంకన పెట్టుకొని, పాశ్చాత్య పోకడలను ఊత కర్రగా చేసుకొని ప్రజల మీద పెత్తనం చేస్తూ భారతీయతను భూస్థాపితం చేయాలనుకునే స్టాలిన్ లాంటి రాజకీయ నాయకుల ఆట కట్టవుతుంది.

# తమిళ నాగరి

కీళడి గ్రామంలో 2013-14, 2014-15, 2015-16 ఇలా మూడు సీజన్లలో పురావస్తు ప్రదేశాల కోసమని తవ్వకాలు జరిగాయి. వీటికి భారత పురావస్తు సర్వేక్షణ -ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా - ఏఎస్ఐ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ (ఎస్ఏ) కె. అమర్‌నాథ్ రామకృష్ణ నేతృత్వం వహించారు. వైగై నది వెంబడి పురావస్తు ప్రదేశాలు, అవశేషాలను కనిపెట్టడం ఈ తవ్వకాల ఉద్దేశం. అందులో భాగంగా వైగై నది వెంబడి దాదాపు 293 పురావస్తు ప్రదేశాలు, వివిధ రకాల పురాతన అవశేషాలు ఉన్న లోయను గుర్తించారు. ఇది నేల మట్టానికి రెండున్నర మీటర్ల దిగువన ఉందని కనుగొన్నారు. ప్రస్తుతం ఏఎస్ఐ తవ్వకాలు జరుపుతున్న ప్రాంతం 3.5 కి.మీ.ల వ్యాసార్థంలో 80 ఎకరాల మేర విస్తరించి ఉంది. కొందగై, మణలూర్ అనే పురాతన పట్టణాలు కూడా ఈ ప్రాంతంలో భాగం. ఈ తవ్వకాలు ఇక్కడి సాంస్కృతిక పరిణామాలపై కీలకమైన వివరాలను అందిస్తు న్నాయి. అనేక ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి రాసాగాయి.

ప్రారంభంలో, ఈ ప్రదేశం క్రీ.పూ. 5వ శతాబ్దం, క్రీ.పూ. 3వ శతాబ్దం మధ్య కాలం నాటిదని అంచనా వేశారు. దీన్ని నిర్ధారించడం కోసమని 2017లో ఇక్కడి నుంచి రెండు నమూనాలను కార్బన్ డేటింగ్ (రేడియో కార్బన్ సహాయంతో వయసును నిర్ధారించే ప్రక్రియ) కోసమని అమెరికా, ఫ్లోరిడా రాష్ట్రంలో మియామీలోని బీటా అనలిటిక్ అనే రేడియో కార్బన్ డేటింగ్ ప్రయోగశాలకు పంపించారు.

జూలై, 2017లో కార్బన్ డేటింగ్ ఫలితాలు వచ్చాయి. రెండు నమూనాలు సుమారు 2,200 సంవత్సరాల క్రితం అంటే క్రీ.పూ. 3వ శతాబ్దం నాటివని అవి నిర్ధారించాయి. నాల్గవ దశ తవ్వకం నుంచి పొందిన నమూనాల రేడియో కార్బన్ డేటింగ్‌లో ఒక కళాఖండం క్రీ.పూ. 6వ శతాబ్దం నాటిదని తేలింది. మరొక నమూనా కాలాన్ని నిర్ధారించడంలో మరింత కచ్చితత్వాన్ని ప్రదర్శించే యాక్సలరేటర్ మాస్ స్పెక్ట్రోమెట్రీ-ఏఎంఎస్ డేటింగ్ కోసమని బీటా అనలిటిక్‌కు పంపించారు. అది భూమిలో 353 సెం.మీ.ల లోతు నుంచి సేకరిం చింది. ఏఎంఎస్ డేటింగ్ ఫలితాల్లో ఆ నమూనా 580 బీసీయీ(సాధారణ శకానికి పూర్వం) నాటిదని తేలింది.

కీళడి తవ్వకాల్లో ఇటుక గోడలతో కట్టిన భవనాలు, మట్టి పాత్రలు, టెర్రకోట మట్టికుండలు, పాత్రలు, పూసలు, విలువైన గాజులు, రాళ్లు, చదరంగంలో ఉపయోగించే పావులు, పాత్రం, దంతపు దువ్వెన, ఎముకలతో తయారు చేసిన నేత పనిలో వాడే సామగ్రి, వలయాకార బావులు బైటపడ్డాయి. ఇటుకల్లో కొన్ని 38 సెం.మీ.ల పొడుగు, 26 సెం.మీ.ల వెడల్పు, 6 సెం.మీ.ల మందంతో ఉన్నాయి. మరి కొన్ని 38 సెం.మీ.ల పొడుగు, 23 సెం.మీ.ల వెడల్పు 6 సెం.మీ.ల మందం కలిగి ఉన్నాయి.


బ్రాహ్మి లిపిలో కుండపై రాసిన ఆదన్, కువిరన్

ఈ ఆవిష్కరణల గురించి పురావస్తు శాస్త్రవేత్త వేలప్పన్ మాట్లాడుతూ తమిళులు నది ఒడ్డున చెరువులలో నీటి కోసం బావులను ఉపయోగించారని సూచించే పురాతన సంప్రదాయాన్ని ఇది రుజువు చేస్తుందని అన్నారు. పురాతన కాలంలో అరుదుగా భావించే ఇటుక భవనాలు ఇక్కడ పెద్ద సంఖ్యలో బైటపడ్డాయి.

కీళడి ఇనుప యుగం నుంచి ప్రారంభ చారిత్రక కాలానికి పరివర్తనను వివరించే ఓ ప్రదేశం. ఇనుప యుగం, ప్రారంభ యుగం మధ్య ఉన్న సంబంధాలను, చారిత్రక కాలం, తదుపరి సాంస్కృతిక పరిణామాలు అర్థం చేసుకోవడానికి కీళడిలో తవ్వకాలు ఎంతగానో ఉపయోగపడతాయి.

కీళడి తవ్వకాల్లో వెలుగుచూసిన ఆరు వస్తువులను అధికారులు ఏఎంఎస్ డేటింగ్ కోసమని బీటా అనలిటిక్‌కు పంపించారు. ఈ వస్తువులు క్రీ.పూ. ఆరు, మూడు శతాబ్దాల మధ్య కాలానివని పరీక్షల్లో తేలింది. భూమి ఉపరితలం నుంచి 353 సెం.మీ.ల లోతులో బయటపడిన వస్తువులు క్రీ.పూ.580వ సంవత్సరానివని, 200 సెం.మీ.ల లోతులో దొరికినవి క్రీ.పూ. 205వ సంవత్సరానివని పరిశోధనలో వెల్లడైంది. ఈ రెండు లోతుల ఎగువన, దిగువన ఇంకా వస్తువులు ఉండటాన్ని పరిగణనలోకి తీసుకొని, కీళడి తవ్వకాల ప్రాంతం క్రీ.పూ. మూడో శతాబ్దానికి చెందినదిగా ఏఎస్ఐ తేల్చింది.

ప్రస్తుత తమిళనాడు చరిత్ర క్రీ.పూ. మూడో శతాబ్దంతో మొదలవుతుంది. అయితే గంగా నదీ తీర పట్టణ నాగరికత తరహాలో అప్పట్లో తమిళనాడులో పట్టణ నాగరికత లేదని అధ్యయనకారులు భావిస్తూ వచ్చారు. కానీ, గంగా పట్టణ నాగరికత కాలంలోనే తమిళనాడులో పట్టణ నాగరికత ప్రారంభమైందని కీళడి తవ్వకాల్లో లభించిన తాజా ఆధారాలు చెబుతున్నాయి.

కోడుమణల్, అళగాంకుళం గ్రామాల్లో గతంలో లభించిన శాసనాలను బట్టి బ్రాహ్మి లిపి క్రీ.పూ. మూడో శతాబ్దం నాటిదని భావించారు. కీళడిలో బయల్పడిన వస్తువులు ఈ లిపి క్రీ.పూ. ఆరో శతాబ్దానిదని సూచిస్తున్నాయి. కీళడిలో సుమారు 2,600 ఏళ్ల క్రితం నివసించినవారు అక్షరాస్యులని, వారికి చదవడం, రాయడం వచ్చని ఈ ఆధారాలను బట్టి తెలుస్తోందని తమిళనాడు పురావస్తు శాఖ తెలిపింది. కీళడి తవ్వకాల్లో పరిశోధకులకు సుమారు 70 ఎముకలు లభించాయి. వీటిలో 53 శాతం ఎముకలు ఎద్దు, బర్రె, మేకలు, ఆవులు లాంటి జంతువులవి. నాటి ప్రజలు పశుపోషణ చేసినట్లు




## కీళడి ప్రాశస్త్యం

కీళడి గ్రామం తమిళనాడులోని శివగంగా జిల్లా, తిరుప్పువనం తాలూకాలో ఉంది. మదురై నుంచి సుమారు 20 కి.మీ.ల దూరంలో ప్రవహిస్తున్న ప్రఖ్యాత వైగై నది దక్షిణ ఒడ్డున ఈ గ్రామం ఉంది. వైగై పవిత్ర నదులలో ఒకటిగా తమిళుల పూజలందుకుంటోంది. మరీ ముఖ్యంగా దక్షిణ తమిళనాడు ప్రజలకు ఈ నది ప్రధాన జీవనాధారం. ఇది పశ్చిమ కనుమలలోని వెళ్లిమలై దగ్గర ఉద్భవించింది. తేని, మదురై, శివగంగై, రామనాథపురం జిల్లాల గుండా ప్రవహిస్తుంది. అనంతరం చారిత్రాత్మక ఓడరేవు నగరం అలగంకుళం సమీపంలోని బంగాళాఖాతంలో కలుస్తుంది. అపారమైన పురావస్తు సంపద కలిగిన వైగై నది లోయ చాలాకాలంగా ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైంది.

# కత ఆనవాళ్లు

వీటిని బట్టి స్పష్టమవుతోంది.

ఇక్కడ దొరికిన గవ్వలు, కళాఖండాల్లో, ఇసుక, ఇనుము, మెగ్నీషియం, అల్యూమినియం ఉన్నట్లు గుర్తించారు.

భారత్‌లో గుర్తించిన అత్యంత పురాతన శాసనం సింధు లోయ నాగరికతది. సింధు లోయ నాగరికత ముగిశాక, బ్రాహ్మి లిపిలో శాసనాలు రూపొందించక ముందు శాసనాలు వేయడానికి గ్రాఫిటీ (గోడ రాతలు) అనే పద్ధతి వాడుకలో ఉందని పరిశోధకులు భావిస్తున్నారు. సింధు నాగరికత శాసనాల తరహాలో ఈ గ్రాఫిటీ పద్ధతులను అర్థం చేసుకోవాల్సి ఉంది. బృహత్పరికర లేదా మహాపాత్రా (మెగాలిథిక్)

కనుగొన్నారు. టెర్రకోటతో తయారుచేసిన ఆటవస్తువులను కూడా గుర్తించారు.

కార్నీలియం, అకోట్‌తో తయారుచేసిన పూసలు కీళడిలో దొరికాయి. ఇవి సాధారణంగా గుజరాత్, మహారాష్ట్రలో లభిస్తుంటాయి. 13 మనిషి బొమ్మలు, మూడు జంతువుల బొమ్మలు, టెర్రకోట మట్టితో తయారుచేసిన 650 ఆటవస్తువులు, 35 చెవిదిద్దులను ఏఎస్ఐ గుర్తించింది. అయితే పూజించడాన్ని సూచించే వస్తువేదీ కనిపించలేదు.

తమిళ సంగం యుగం మూడో శతాబ్దం, రెండో శతాబ్దం మధ్యదని ఇప్పటివరకు పరిగణిస్తూ వచ్చారు. కీళడిలో ఇటీవల బ్రాహ్మి లిపిలో లభించిన శాసనాలను బట్టి సంగం కాలం అంతకంటే ఇంకా మూడు వందల ఏళ్ల



ఎముకలతో తయారుచేసిన నేత సామగ్రి

నాగరికతలో, కాంస్య యుగ నాగరికతలో ఈ పద్ధతుల్లో రాసిన శాసనాలు ఉన్నాయి. కీళడిలో 1001 కళాఖండాల్లో ఈ శాసనాలు కనిపించాయి. 56 కళాకృతులపై బ్రాహ్మి లిపిలో శాసనాలు ఉన్నాయి. ఆదన్, కువిరన్ ఆద(న్) అనే పదాలు కూడా ఉన్నాయి. ఇవి కుండలపై ఉన్నాయి. ఈ రాతలను సాధారణ పద్ధతికి భిన్నంగా, కుండ పూర్తిగా తయారై ఆరిపోయాక రాశారు. ఒకరి కంటే ఎక్కువ మంది వీటిని రాసి ఉండొచ్చని పరిశోధకులు తెలిపారు.

కీళడిలో నాలుగు మీటర్ల ఎత్తున్న కుండను పోలిన కళాఖండాలను పెద్ద మొత్తంలో రెండు చోట్ల కనుగొన్నారు. నాడు కుండల తయారీ పరిశ్రమ భారీగా ఉండేదని వీటి ఆధారంగా ఏఎస్ఐ అంచనాకు వచ్చింది. నాటి మహిళలు ధరించిన ఏడు వేర్వేరు ఆభరణాల్లోని కొన్ని భాగాలను పరిశోధకులు

పురాతనమైనదని పరిశోధకులు భావిస్తున్నారు.

భారత్‌లో తొలి పట్టణ నాగరికత సింధు లోయ నాగరికత అయితే రెండవదిగా గంగా పట్టణ నాగరికత ఉంది. గంగా పట్టణ నాగరికత కాలంలో భారత్‌లో మరే పట్టణ నాగరికతా లేదని ఇంతకాలం భావిస్తూ వచ్చారు. ఈ భావన తప్పని తొలిసారిగా కీళడి ఆధారాలు రుజువు చేశాయి. గంగా పట్టణ నాగరికత కాలంలోనే భారత్‌లో మరో పట్టణ నాగరికత ఉందని ఈ ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. గంగా పట్టణ నాగరికత తరహాలో దక్షిణ భారతదేశంలోనూ పట్టణ నాగరికత (తమిళ సంగం) రెండో పట్టణ నాగరికతగా విలసిల్లిందని వీటిని బట్టి చెప్పొచ్చు. ఉత్తర భారతదేశంలోని ప్రజలతో, రోమన్లతో కీళడి ప్రాంత ప్రజలు వ్యాపారం సాగించినట్లు ఇక్కడ లభించిన చాలా కళాఖండాలు సూచిస్తున్నాయి.

# ఆరోపణలు.. ఆక్రోశాలు..!

కేంద్ర ప్రభుత్వం కీళడి తవ్వకాల విషయంలో పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని, తవ్వకాలను ఆపడానికి ప్రయత్నిస్తోందని డీఎంకే ప్రభుత్వం,ఆ పార్టీ నేతలు, తమిళ విద్యావేత్తలు ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి "హిందుత్వ ఎజెండా" ఉందని విమర్శించారు. ఆ ప్రదేశంలో తవ్వకాలు ద్రావిడ దేశంలో అంటే, "దక్షిణ భారతదేశంలో సెక్యులర్ సంస్కృతికి తిరుగులేని రుజువు"గా నిలిచాయని చెప్పుకొచ్చారు. అక్కడ ఏ విధమైన హిందు చిహ్నాలు, హిందు దేవతల విగ్రహాలు దొరకలేదని నమ్మబలికారు.

ఏఎస్ఐ సాధారణంగా ఒక ప్రధాన పురావస్తు ప్రదేశంలో తవ్వకాలను ఐదు సీజన్లలో (వానలు కూరవని పొడి వాతావరణంలో) చేపడుతుంది. ఏఎస్ఐ 2016-17లో కీళడిలో రెండవ సీజన్ ముగిసిన తర్వాత, ఎస్ఏ కె. అమర్‌నాథ్ రామకృష్ణను నియమ, నిబంధనలకు లోబడి గౌహతి సర్కిల్‌కు బదిలీ చేసింది. ఇది తమిళనాడులో వివాదానికి దారితీసింది. ఏఎస్ఐ తవ్వకాలను నిలిపివేయడానికి అమర్‌నాథ్ రామకృష్ణను బదిలీ చేసిందని డీఎంకే సర్కారు, ఆ పార్టీ నేతలు విమర్శలకు దిగారు. తవ్వకాలకు కావాలనే నిధులని కూడా నిలిపివేసిందంటూ అటు ఏఎస్ఐపైన, ఇటు కేంద్ర ప్రభుత్వంపైన అభాండాలు వేయడం మొదలుపెట్టారు. అమర్‌నాథ్ తన బదిలీ ఉత్తర్వును సవాల్ చేస్తూ కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా ఒక నిర్దిష్ట సర్కిల్‌లో ఎస్ఏ గరిష్ఠ పదవీకాలం రెండేళ్లు మాత్రమే ఉంటుందని ఏఎస్ఐ తెలిపింది. ఆ నిబంధనకు లోబడే ఆయన్ను బదిలీ చేసినట్టు పేర్కొంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా మరో 26 మంది అధికారులను బదిలీ చేసినట్టు తెలిపింది. అమర్‌నాథ్ రామకృష్ణ బెంగళూరు సర్కిల్ పరిధిలో మూడు సంవత్సరాలకు పైగా పని చేశారు. ఆయన ఆ కాలంలోనే కీళడిలో తవ్వకాలను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ఏఎస్ఐ అమర్‌నాథ్ స్థానంలో జోధ్‌పూర్ సర్కిల్‌లో డిప్యూటీ ఎస్ఏగా పనిచేసిన పీఎస్ శ్రీరామన్‌ను నియమించింది. అయితే తదుపరి తవ్వకాలలో ఏ ప్రమాణాలు, ఆనవాళ్లు దొరకలేదు.

కీళడిలో తవ్వకాలను ఆపడం లేదా ఆలస్యం చేయాలనే ఉద్దేశం తమకు లేదని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. గత రెండు

సంవత్సరాలుగా జరిగిన పనులకు సంబంధించిన నివేదిక సకాలంలో అందని కారణంగా మూడవ సీజన్ తవ్వకానికి నిధుల కేటాయింపులో జాప్యం జరిగిందని వెల్లడించింది. కొద్ది కాలానికి మంత్రిత్వ శాఖకు నివేదిక అందింది. మూడవ సీజన్ తవ్వకాలకు నిధులు మంజూరు అయ్యాయి.

అమర్‌నాథ్ కీళడిలో వెలికితీసిన పురాతన నాగరికతపై ఏఎస్ఐకు సమర్పించిన నివేదిక వివాదానికి దారి తీసింది. నివేదికను సవరించాలని ఏఎస్ఐ ఆయన్ను కోరింది. అయితే అందుకు అమర్‌నాథ్ నిరాకరించారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ ఘర్షణకు మరింత ఆజ్యం పోసింది. నివేదికలోని కొన్ని పరిశోధనల డేటింగ్‌ను ఏఎస్ ఐ వేలెత్తి చూపింది. తొలి కాలానికి ఆధారాలను హడావుడిగా సమర్పించినట్టు ఉందని పేర్కొంది. మరింత విశ్లేషణ అవసరమని అంది. అయితే, నివేదికను తిరిగి రాయడానికి ఆయన నిరాకరించారు. శాస్త్రీయ పద్ధతులను, కఠినమైన పురావస్తు ప్రమాణాల ఆధారంగా నివేదికను పూర్తి చేసినట్టు చెప్పుకొచ్చారు. కాలక్రమం, స్తరిత శిలా శాస్త్రపు–స్ట్రాటోగ్రాఫిక్ క్రమాలు, పదార్థ సంవర్ధనం–మెటీరియల్ కల్చర్, ఏఎంఎస్ డేటింగ్ ఫలితాలకు తగ్గట్టుగా నివేదికను రూపొందించినట్టు తెలిపారు. ఏఎస్ఐ నివేదికను తిరగరాయాలంటూ కోరడంపై డీఎంకే, వీసీకే, ద్రావిడ కళగం నాయకులు, చరిత్ర కారులు వక్రభాష్యం చెప్పారు. తమిళ వారసత్వాన్ని అణచివేసే ప్రయత్నంగా దుష్ప్రచారం చేశారు. కేంద్ర సాంస్కృతిక మంత్రి షెఖావత్ మాట్లాడుతూ అమర్‌నాథ్ కనుగొన్న వాటికి సాంకేతికంగా ధ్రువీకరణకు నోచుకోలేదని తెలిపారు. వాటికి మరిన్ని డేటింగ్ ఫలితాలు, డేటా, ఆధారాల ఆవశ్యకతను మంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఒకే ఒక తవ్వకంతో మొత్తం తర్కాన్ని మార్చలేమని అన్నారు. తమిళ నాడులో డీఎంకే సర్కారు మంత్రి వ్యాఖ్యలకు లేనిపోని అర్థాలను జోడించింది. కేంద్ర ప్రభుత్వానికి “తమిళు లను రెండవ తరగతి పౌరులుగా చూడాలనే అపరిమితమైన కోరిక” ఉందని ఆరోపించింది. కేంద్రం “లేని సంస్కృత నాగరికతను” ప్రోత్సహిస్తూ తమిళ నాగరికతను అణచివేయడానికి ప్రయత్ని స్తోందని ఎండీఎంకే పార్టీ విమర్శించింది.

అమర్‌నాథ్ బదిలీ తర్వాత ఆయన స్థానంలో ఎస్ఏగా పనిచేసిన పీఎస్ శ్రీరామన్ 2017లో మే నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కీళడిలో మూడవ దశ తవ్వకాలకు, 2017–18 మధ్య కాలంలో కొడుమనల్‌లో చేపట్టిన తవ్వకాలకు నేతృత్వం వహించారు. కీళడిలో మొదటి రెండు దశల తవ్వకాల్లో కనుగొన్న ఇటుక నిర్మాణా లకు సంబంధం చిన మరిన్ని ఆనవాళ్లు బైటపడలేదని పేర్కొన్నారు. ఆయన 2019లో పదవీవిరమణ చేశారు. కీళడిలో మూడవ దశ తవ్వకాలపై, కొడుమనల్‌లో తవ్వకాలపై నివేదిక ఇవ్వాలని ఏఎస్ఐ ఇటీవల శ్రీరామన్‌ను కోరింది.










# కుట్రలు.. కుతంత్రాలు.!

భారత్‌ను ముక్కలు ముక్కలుగా చేయడానికి ప్రయత్నిస్తున్న అరాచక శక్తులు కీళడి మీద కన్నేశాయి. పాలక డీఎంకే, చర్చి ఫాదర్లు, మోసపూరిత ఎన్‌జీవోలు అనే అపవిత్రమైన త్రయం తమిళ సంస్కృతిని క్రైస్తవీకరణ చేయడానికి ప్రయత్నిస్తోంది. కీళడిలో చేపట్టిన తవ్వకాలతో వెలుగులో వచ్చిన పురాతన వస్తువులను వేరువేరుగా చూస్తోంది. హిందూ నాగరికతను ప్రతిబింబిస్తూ ద్రవిడవాదంతో ఏ మాత్రం సంబంధం లేని వస్తువులను నామ రూపాల్లేకుండా చేస్తోంది. తద్వారా తమిళుల సొంత నాగరికతను భూస్థాపితం చేస్తోంది. క్రైస్తవంతో రంగరించిన సరికొత్త అక్రమ నాగరికతకు పురుడు పోసే పనిలో ఈ అపవిత్రమైన త్రయం ఉంది. ఈ మాట ఎవరో అనామకుడు అన్నారంటే పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. కానీ రెండు పోస్ట్–డాక్టోరల్ పరిశోధనలను తన ఖాతాలో వేసుకొన్న ప్రఖ్యాత పురావస్తు శాస్త్రవేత్త డాక్టర్ బీఎస్ హరిశంకర్ అన్నారంటే మాత్రం దాని గురించి మన బుర్రలకు పనిపెట్టాల్సిందే. అంతటి శాస్త్రవేత్త కేవలం మాటలతో సరిపుచ్చక "కీళడి తవ్వకాల్లో అంతర్జాతీయ జోక్యాలు" (గ్లోబల్ ఇంటర్‌వెన్షన్స్ ఇన్ కీళడి ఎక్స్‌కావషియన్స్) పేరిట ఒక శాస్త్రీయమైన అధ్యయన పత్రాన్ని సమర్పించారు. ఆ పత్రం కేసరి వీక్లీలో ప్రచురితమైంది. అందులో ప్రస్తావించిన అంశాలు తవ్వకాల వెనుక వివాదాల తేనెతుట్టెను కదిపాయి. తమిళనాడు ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేశాయి.

తవ్వకాల వెనుక చరిత్రను తారుమారు చేసే స్వార్థపూరితమైన దురుద్దేశాలు దాగి ఉన్నాయి. ఇందులో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కుమార్తె, తూత్తుకుడి ఎంపీ కనిమొళి హస్తం ఉంది. స్వయంప్రకటిత పురావస్తు శాస్త్రవేత్తలు కీళడిలో తవ్వకాలకు సంబంధించి అన్ని నిబంధన లను ఉల్లంఘించారు. దేశవ్యాప్తంగా పురావస్తు ప్రాంతాల్లో తవ్వకాలు బహిరంగంగా జరుగుతుండగా కీళడిలో మాత్రం అత్యంత గోప్యంగా మూడో కంటికి తెలియకుండా జరిపారు. తవ్వకాల గోప్యత ఎంత దాకా వెళ్లిందంటే బైటపడిన వస్తువులను చూడ్డానికి సాక్షాత్తూ భారత పురావస్తు సర్వేక్షణ –ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా – ఏఎస్ఐ మాజీ డైరెక్టర్ డాక్టర్ టీఎస్ సత్యమూర్తి వంటి పురావస్తుశాస్త్రవేత్తలను అనుమతించలేదు. వారిని తవ్వకాలు జరిగే చోటుకు రానివ్వలేదు. తవ్వకాల వెనుక ఉన్న వ్యక్తులు కీళడిలో వెలుగులోకి వచ్చిన నాగరికతకు భారతీయ నాగరికతకు ఏ మాత్రం సంబంధం లేదని నిరూపించడానికి కంకణం కట్టుకున్నారు. వేర్పాటువాదాన్ని పెంచి పోషించడానికి , ద్రవిడ జాతిని స్థాపించడానికి అనుకూలమైన ఫలితాలను తవ్వకాల నుంచి రాబట్టడానికి అత్యంత దారుణమైన పనికి పాల్పడ్డారు. అందులో భాగంగా దేశంలో విస్తృతమైన సౌకర్యాలు ఉన్నప్పటికీ తవ్వకాల్లో బైటపడిన వస్తువులు ఏ కాలానికి చెందినవో నిర్ధారించడానికి అమెరికాలో ప్రయోగశాలకు వాటిని పంపించారు. తమకు అనుకూలమైన ఫలితాన్ని రాబట్టుకున్నారని ఆ పత్రం వెల్లడించింది.

**తవ్వకాల నుంచి చర్చి చరిత్ర సృష్టి**

డాక్టర్ హరిశంకర్ "కీళడి: ఓ చర్చి చరిత్రను సృష్టించే తవ్వకం" (కీళడి: డిగ్గింగ్ టు క్రియేట్ ఏ చర్చ్ హిస్టరీ) పేరిట మరో వ్యాసాన్ని రాశారు. కీళడిలో తవ్వకాలకు నేతృత్వం వహించిన కె. అమర్‌నాథ్ రామకృష్ణకు, నేర చరిత్ర కలిగిన రెవరెండ్ జస్పేర్ రాజ్‌కు మధ్య సంబంధాలను చూసీ చూడనట్టుగా వదిలేయకూడదని హెచ్చరించారు. రాజ్‌కు, కనిమొళికి మద్దతు ఇవ్వడంలో అమర్‌నాథ్ రామకృష్ణ ప్రదర్శించిన అత్యుత్సాహం అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఆ క్రమంలో ఆయన కీళడిలో అపోస్తల్ థామస్ చరిత్రకు చెందిన ఆనవాళ్లు ఉన్నాయని నిరూపించేందుకు వామపక్షాలకు, చర్చి చరిత్రకారులకు అనుకూలంగా తవ్వకాలపై ఒక నివేదికను రూపొందించారనడంలో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని హరిశంకర్ రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా కేరళలో పట్టణంలో చేపట్టిన తవ్వకాలకు(ఇక్కడ రోమన్ సామ్రాజ్యపు అవశేషాలు బైటపడ్డాయట!), కీళడిలో తవ్వకాలకు ముడిపెట్టడం ద్వారా హిందూ నాగరికతలో వేళ్లూనుకున్న తమిళ నాగరికత రూపురేఖలు మార్చడానికి పెద్ద కుట్ర జరిగింది. ఆ క్రమంలో అప్పటి తమిళనాడు రాష్ట్ర పురావస్తు విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఆర్. శివనాథన్ దీనికి అవసరమైన వేదికను సిద్ధం చేశారు. పట్టణంలో



రెవరెండ్ జస్పేర్ రాజ్

తవ్వకాలకు నేతృత్వం వహించిన శాస్త్రవేత్త పీజే చెరియన్‌ను చెన్నయ్‌కు పిలిపించారు. ఆయనతో ఒక బ్రహ్మాండమైన ప్రసంగాన్ని ఇప్పించారు. కీళడిలో బైటపడినవాటికి, పట్టణంలో బైటపడినవాటికి చాలా విషయాల్లో పోలికలు ఉన్నాయని చెరియన్‌తో చెప్పించారు.

**ఎన్‌జీవోల ఇష్టారాజ్యం!**

తమిళనాడులో ఎన్‌జీవోలకు తవ్వకాల్లో బైటపడిన పురాతన వస్తువులపై పూర్తి పెత్తనం ఉంటుంది. పురావస్తు శాస్త్రవేత్త పీజే చెరియన్ నిర్వహణలోని పామా అనే ఎన్‌జీవోకు వాటిపై అంతే పట్టు ఉంటుంది. లోర్దు ఆనందం, విన్సెంట్ చిన్నదురై లాంటి కాథోలిక్ ఫాదర్‌లతో నిండి ఉన్న రెవరెండ్ జస్పేర్ రాజ్‌కు చెందిన తమిళ్ మయం అనే ఎన్‌జీవోదీ ఇదే దారి. సాధారణంగా తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో జరిపే పురావస్తు తవ్వకాల్లో బైటపడిన వస్తువులను అధ్యయనం చేయడం కోసమని కర్నాటకలోని బెంగళూరులో భారత పురావస్తు సర్వేక్షణ –ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా – ఏఎస్‌ఐకి చెందిన కార్యాలయానికి పంపిస్తుంటారు. అయితే అలా పంపిస్తే హిందూ నాగరికతతో ముడిపడిన తమిళ నాగరికత వెలుగులోకి వస్తుందనే అనుమానంతో ఈ దుష్ట దుర్మార్గపు ఎన్‌జీవోలు కోర్టు మెట్లు ఎక్కాయి.

కేళడిలో బైటపడిన వస్తువులను కర్ణాటకకు పంపించవద్దని కోరుతూ ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశాయి. వీటికి ఇంత బరితెగింపునకు కారణం విదేశాల నుంచి అప్పనంగా వచ్చి పడే నిధులు. దేశం మొత్తమ్మీద చూస్తే తమిళనాడులో ఉన్న ఎన్‌జీవోలకు పెద్ద మొత్తంలో విదేశాల నుంచి నిధులు అందుతున్నాయి. కేంద్ర హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం 2013–14 ఆర్థిక సంవత్సరానికి తమిళనాడులో ఎన్‌జీవోలు విదేశాల నుంచి దాదాపు రూ.547 కోట్లను అందుకున్నాయి.



జస్పేర్ రాజ్‌తో కనిమొళి



మదురైలో కీళడి మ్యూజియంలో సీఎం స్టాలిన్

**జస్పేర్ రాజ్‌తో కనిమొళి కుమ్మక్కు**

తమిళ్ మయం అనే ఎన్‌జీవోను నడుపుతున్న రెవరెండ్ జస్పేర్ రాజ్ నేర చరిత్ర మామూలుగా లేదు. ఒకప్పుడు అటు శ్రీలంకలోనూ, ఇటు భారత్‌లోను వేర్పాటువాదానికి, హింసాత్మక ఘటనలకు కారణమైన లిబరేషన్ తమిళ్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలమ్–ఎల్‌టీటీఈకి ఆయుధాల ఏజెంట్‌గా రెవరెండ్ జస్పేర్ రాజ్ ఉన్నాడు. ఆయుధాలను అక్రమంగా రవాణా చేసేవాడు. రాజ్‌ను తమకు అప్పగించాలని అమెరికాకు చెందిన ఎఫ్‌బీఐ భారత్‌ను కోరిందని పేర్కొంటూ డాక్టర్ సుబ్రమణియన్ స్వామి సెప్టెంబర్ 9, 2013న ట్వీట్ చేశారు. పురావస్తు శాస్త్రవేత్త డాక్టర్ శంకర్ ఆ ట్వీట్‌ను తన వ్యాసంలో ప్రస్తావించారు.

కనిమొళి అతడితో కలిసి చెన్నయ్ సంగమమ్ పేరిట ఒక జానపద సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్‌టీటీఈతో ఉభయులకు గల సంబంధాలను బహిర్గతం చేసిన ఆ కార్యక్రమం తీవ్రమైన విమర్శలను ఎదుర్కొంది. ఇదిలా ఉండగా కీళడిలో పురాతన వస్తువులు వెలుగులోకి రావడం మొదలుకావడంతోనే ఆ విషయం వారిద్దరికీ తెలిసింది. సెప్టెంబర్ 24, 2016న కీళడిలో తవ్వకాలకు నేతృత్వం వహించిన అమర్‌నాథ్ రామకృష్ణ రాజ్‌ను, కనిమొళిని వెంటపెట్టుకొని మరీ తవ్వకాలు జరుగుతున్న చోటుకు తీసుకొని వెళ్లారు. వారిద్దరిని కందకాల్లో తిప్పారు. అణువణువు చూపించారు. అప్పుడే తమిళనాడులో వెలుగులోకి వచ్చిన హిందూ నాగరికత మూలాలతో కూడిన తమిళనాడు నాగరికతను నామరూపాల్లేకుండా చేసే ఓ కుట్రపూరితమైన కార్యక్రమం పురుడు పోసుకుంది.

ఇప్పటివరకు నాగరికతకు సంబంధించి ఉత్తర, దక్షిణ భారతాలు అనే పేరుతో జరుగుతున్న వేర్పాటు వాద కుట్ర కొత్త రూపాన్ని దాల్చింది. ఆర్య నాగరికత, ద్రవిడ నాగరికత అనే ద్వంద్వ కపటోపాయానికి కాలం చెల్లింది. మన నాగరికతకు మనుగడ లేకుండా చేస్తున్న దుష్ట శక్తులు తవ్వకాల్లో బైటపడిన పురాతన వస్తువులు సాకుగా చూపి పాశ్చాత్య నాగరికతను మరీ ముఖ్యంగా క్రైస్తవ నాగరికతను భారతీయుల మీదకు రుద్దే దారుణమైన కార్యక్రమానికి కీళడిని వేదికగా చేసుకోవడం గమనార్హం.

దేశంలో పురావస్తు పరిశోధనల కోసం తొలిసారి తవ్వకాలు నిర్వహించిన వారు బ్రిటిష్ పురావస్తు నిపుణుడు జాన్ మార్షల్ (1920). హరప్పా, మొహెంజదారోలలో సింధు నాగరికత ఆనవాళ్లు ఆనాడే బయటపడినాయి. మోర్టిమ్ వీలర్, కన్నింగ్ హామ్ తరువాత తోడ్పడ్డారు. వారు ఆంగ్లేయులే అయినా సింధు నాగరికతను సిలువెక్కించలేదు. ఆ పని ఇప్పుడు జరుగుతోంది. ఆర్యులు మధ్య ఆసియా నుంచి వచ్చారంటూ అంతకు ముందే జర్మన్ జాతి మూలాలున్న మ్యాక్స్ ముల్లర్ వంటి కుహనా పండితుల వాదనలను ఆ తవ్వకాలలోకి చొప్పించ లేదు కూడా. జాత్యహంకార మ్యాక్స్ ముల్లర్ మధ్య ఆసియా నుంచి 'ఆర్య' విషవాయువును సృష్టించే ప్రయత్నం చేస్తే, జాతివ్యతిరేక ద్రవిడ పిడివాదులు దక్షిణ భారతం నుంచి భారతీయ వ్యతిరేక విషపు గాలిని దేశం మీదకు వీచేటట్టు చేయాలని చూస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త.



**జ్యోశ్యుల**

# ప్రత్తిపాడులో భారతమాత విగ్రహ ప్రతిష్ఠాపన



**ప్రత్తిపాడు :** దేశభక్తి గల దైవభక్తి జాతికి అత్యంత ఆవశ్యకమని వాత్సల్య భారతి మార్గదర్శకమండలి అధ్యక్షులు డాక్టర్ అన్నదానం చిదంబర శాస్త్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అరుణాచలేశ్వర క్షేత్రంలో వాత్సల్యానంద ఆశ్రమం ఆధ్వర్యంలో జూలై 7న భారతమాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రత్తిపాడు మండలంలోని రాచపల్లి శ్రీరమణ సేవాశ్రమంలో జరిగింది.

ఆంధ్రా అరుణాచలంగా ఆసియాలోనే రెండో అరుణాచల క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో నాయనార్ల ప్రతిష్ఠ ముదావహమన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాజీ చీఫ్‌సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్, స్థానిక శాసనసభ్యులు , వాత్సల్య భారతి సంఘటన కార్యదర్శి మద్దాలి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కుటుంబ ప్రబోధన్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి కార్యక్రమం



**మాదాపూర్:** మాతృదేవోభవ, పితృదేవోభవ, గురుదేవోభవ అనే హిందూ ధర్మ పరంపరను పాటిస్తూ, బాలబాలికలు తమ తొలి గురువు అయిన తల్లిదండ్రులకు గురుపౌర్ణమి సందర్భంగా పాదపూజ చేశారు. కూకట్‌పల్లి భాగ్ కుటుంబ ప్రబోధన్ ఆధ్వర్యంలో గురు పౌర్ణిమ సందర్భంగా జూలై 10న మాదాపూర్‌నగర్‌లోని శ్రీకృష్ణమందిర్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో 20 కుటుంబాల నుంచి 60 మంది పాల్గొన్నారు.

# మార్క్సిస్టు హింసకు వెరవని మాస్టర్

2016 కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారం కోసం ప్రధాని నరేంద్ర మోదీ వెళ్లారు. ఆయన కూతుపరంబు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి మాటలకు కట్టుబడి పోయారు. అక్కడే చాలాసేపు ఉండిపోయారు. పేరు సి. సదానందన్. ఆ ఎన్నికల ప్రచార సభలో సీపీఎం కార్యకర్తల క్రూరత్వం గురించి ఆ సదానందన్ కళ్లకు కట్టినట్టు వివరించారు. అదే ప్రధానిని నిలిపివేసింది. ఇంతకీ సదానందన్‌కు రెండు కాళ్లు లేవు. సీపీఎం కార్యకర్తల చేతుల్లో రెండు కాళ్లు పోగొట్టుకున్నారు. ఇది జరిగిన పదేళ్ల తరువాత సదానందన్ రాజ్యసభ సభ్యులుగా రాష్ట్రపతి చేత నియమితులయ్యారు. కన్నూర్‌లో అందరికీ సదానందన్ మాస్టర్‌గానే పరిచయం.

కరుడగట్టిన సీపీఎం కుటుంబం నుంచి వచ్చారు సదానందన్. ఒకప్పుడు ఎస్ఎఫ్ఐలో పనిచేశారు. తరువాత ఆ సంస్థను వదిలిపెట్టి ఆర్ఎస్ఎస్ కోసం పనిచేయడం ఆరంభించారు. ముప్పయ్ సంవత్సరాల వయసులో ఉపాధ్యాయునిగా చేరిన సదానందన్ అక్కితం అనే కవి రచనలు చదివిన తరువాత మారిపోయారు. ఆర్ఎస్ఎస్ నమ్మే సాంస్కృతిక జాతీయవాదం వైపు వచ్చి చేరారు. ఇది సహించని సీపీఎం సభ్యులు ఆయన మీద ద్రోహి ముద్ర వేశారు. దానికి శిక్ష 1994 జనవరిలో ఆయన మీద దాడి చేసి రెండు కాళ్లు



నరికేశారు. కన్నూర్ జిల్లా థాలస్సేరిలో ఈ దురాగతం జరిగింది. పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. ఎనిమిది మందికి శిక్ష పడింది. అయితే ఆ ఏడేళ్ల శిక్ష చాలా తక్కువని సదానందన్ హైకోర్టుకు వెళ్లారు. కానీ ఆ పని రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. అందుకే జరగలేదు. కానీ సదానందన్ పిటిషన్ మీద హైకోర్టు చేసిన వ్యాఖ్యలు సీపీఎం హత్యా రాజకీయాలను ఎత్తి చూపాయి. ఆయన ఎస్ఎఫ్ఐని వీడినప్పటి నుంచి కక్ష కట్టిన ఎస్ఎఫ్ఐ ఒక పథకం ప్రకారమే ఈ దురాగతానికి పాల్పడిందని, దాడికి పాల్పడిన వారంతా సీపీఎం సభ్యులేనని చెప్పింది. ఇప్పుడు సదానందన్‌ను రాజ్యసభకు ఎంపిక చేయడంతో సీపీఎం హత్యా రాజకీయాలు మళ్లీ చర్చకు వచ్చాయి. సదానందన్ జీవితం అంటే ధైర్య సాహసాలకు ప్రతీక అని, అన్యాయానికి తలొగ్గనిదని ప్రధాని జూలై 13న అభినందిస్తూ వ్యాఖ్యానించారు.

ఇది వాస్తవం. సీపీఎం దుండగులు ఇంతటి దారుణానికి ఒడిగట్టినా ఆయన భయపడలేదు. హింసకు వ్యతిరేకంగా మాట్లాడుతూనే ఉన్నారు. తన కాళ్లు నరికిన తరువాత కొందరి మీద ప్రతీకార దాడులు జరిగాయి. ఇద్దరు మరణించారు. నా కాళ్లు తెగిపోకుండా ఉంటే వారి ప్రాణాలు కూడా పోయి ఉండేవి కాదు అని ఒక టీవీ ఇంటర్వ్యూలో నిర్భీకతతోనే ఆయన చెప్పారు. అయినా రాష్ట్రంలో రాజకీయ హింసను నివారించడానికి తాను చేయగలిగినంతా చేస్తాననే ఆయన చెప్పారు.

రాజ్యసభకు నామినేట్ అయిన మిగిలినవారి వివరాలు పే.36

రాష్ట్రంలో.. ముఖ్యంగా మంత్రివర్గ సహచరుల మధ్య, హెలికాప్టర్ వినియోగం చర్చనీయాంశమైంది. తమలోని కొందరు మంత్రులు చిన్నపాటి పర్యటనలకు కూడా హెలికాప్టర్‌లు వాడుతున్నారని, కొందరు మంత్రులు సుదూర ప్రాంతాల్లోని కార్యక్రమాలకు హాజరుకావలసి వచ్చినా అవి అందుబాటులో ఉండడం లేదని నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఖజానా వట్టిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు బహిరంగంగా ప్రకటిస్తుంటే... మంత్రుల విచ్చలవిడితనం ఏమిటని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.



# హెలికాప్టర్ల వాడకంలో

తెలంగాణ రాష్ట్రం ఓ రకంగా దివాళా తీసిందన్నట్లుగా మాట్లాడతారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరోవైపు. రాష్ట్ర మంత్రులు కొందరు ఆడంబరాలకు, అతి ఖర్చులకు దారితీసేలా వ్యవహరిస్తూ, ఖజానాపై భారం పెంచుతున్నారు. అంటే.. రాష్ట్ర ప్రభుత్వంలో ఎవరిపై ఎవరికి అజమాయిషీ ఉందో, ఎవరు ఎవరిని అదుపులో పెడుతున్నారో అర్థం కాని పరిస్థితి. మంత్రి వర్గ సహచరులు, ప్రభుత్వ అధికారులకే ఈ విషయం అంతుపట్టడం లేదంటున్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి హెలికాప్టర్‌ల వాడకంపై చేస్తున్న ఖర్చుపై వివాదం రగులుతోంది. అయితే, ఈ వివాదం ఇప్పుడే మొదలు కాలేదు. ఈ ప్రభుత్వం ఏర్పడి యేడాదిన్నర గడిచి పోగా... దాదాపు ఏడాది కాలంగా ఈ హెలికాప్టర్ల వాడకంపై తరచూ వివాదాలు తలెత్తుతున్నాయి. ఏకంగా మంత్రి వర్గంలోని కొందరు హెలికాప్టర్ సర్వీసులను ఎక్కువగా వినియోగించుకుంటున్న మంత్రులపై బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు లేదు.

చిన్న చిన్న కార్యక్రమాలకు, రాజధాని హైదరాబాద్‌కు కూతవేటు దూరంలోని ప్రాంతాలకు, చివరకు శివారు ప్రాంతాలకు వెళ్లేందుకు కూడా హెలికాప్టర్లు వినియోగిస్తున్నారు. ఈ బంపర్ ఆఫర్ కొంతమంది మంత్రులకే పరిమితమవుతోంది. ముగ్గురు, నలుగురు మంత్రులు మాత్రమే ముఖ్యమంత్రి స్థాయిలో హెలికాప్టర్‌ను వాడేస్తున్నారు. మిగతా కొందరు మంత్రులు అరిచి గీపెట్టినా, ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్య కార్యక్రమమైనా హెలికాప్టర్ సర్వీసు అందుబాటులో లేదంటున్నారట అధికారులు. అంటే.. కొంతమందికి మాత్రమే ఈ వెసులుబాటు కల్పించడం, కొందరు మాత్రమే ఇష్టారాజ్యంగా వినియోగించడం వెనుక మతలబు ఏమై ఉంటుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. కొందరు మంత్రులు మాత్రమే హెలికాప్టర్ సౌకర్యాన్ని వినియోగించుకుంటుండగా.. మిగతావారికి ఆ అవకాశం దక్కకపోవడంపై వారిలో అసహనం వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామం ప్రభుత్వానికి.. ఇంటా, బయటా తలనొప్పిగా పరిణమించింది. కానీ, పరిష్కారం ఎవరి చేతుల్లో ఉందన్న విషయం మాత్రం ఎవరికీ అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అసంతృప్తి, అసహనంగా ఉన్నప్పటికీ దారిలో పెట్టలేక పోతున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.




ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల కోసం ప్రభుత్వ హెలికాప్టర్‌ను వినియోగించే వెసులుబాటు ఉంటుంది. ఆయన పర్యటనలు లేనప్పుడు, హెలికాప్టర్ ఖాళీగా ఉన్న సందర్భాల్లో కేబినెట్‌లోని ఇతర మంత్రులు కూడా దూర ప్రాంతాల పర్యటనల కోసం దానిని ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అది కూడా ఒక మంత్రి కాకుండా ఇద్దరు ముగ్గురు మంత్రులు, ఉన్నతాధికారులు కలిసి రాజధానికి దూరంగా ఉన్న జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరయ్యేటప్పుడే హెలికాప్టర్లు వినియోగించుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఇందుకు సంబంధించి ప్రత్యేకంగా నిబంధనలు అంటూ లేవని అధికారులు చెబుతున్నారు. ఆ

# ఇష్టారాజ్యం-ఖజానాకు గండి



కారణంగానే హెలికాప్టర్ కొందరికి ఎప్పుడంటే అప్పుడు అందుబాటులో ఉండటం, మరికొందరికి అందుబాటు కానీ పరిస్థితి. ఫలితంగా మంత్రివర్గ సహచరుల మధ్యే అసమానతలు చోటు చేసుకుంటున్నాయి.

కొన్ని ముఖ్య శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు తక్కువ దూరాలకు కూడా తరుచుగా హెలికాప్టర్ వినియోగిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకే కాకుండా చివరకు ప్రైవేట్ ఫంక్షన్లు, విందులకు కూడా వినియోగిస్తున్నారనే ఆరోపణలు రాజకీయ వర్గాల్లో ఉన్నాయి. ఒకరిద్దరు మంత్రులైతే హెలికాప్టర్ దిగడం లేదని, ఇంట్లో నుంచి కాలు బయట పెడితే హెలికాప్టర్‌లో విహరిస్తున్నారని చెబుతున్నారు. ఎవరైనా అభ్యంతరం చెబితే తాము కూడా ముఖ్యమంత్రి అభ్యర్థులమేనని, తమకూ రేవంత్‌రెడ్డితో సమానంగా హెలికాప్టర్ వాడే వెసులుబాటు ఉందని తెగేసి చెబుతున్నట్లు సమాచారం.

నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు అసలు హెలికాప్టర్‌ను విడిచిపెట్టడం లేదని, పోటీ పడి మరీ వినియోగిస్తున్నారని, సొంత నియోజకవర్గానికి వెళ్లినా, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినా, చివరకు 50 నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పర్యటనలకు వెళ్లినా దానిని వాడుతున్నారని చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలు సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. మరీ ముఖ్యంగా, నలుగురైదుగురు మంత్రులే రెగ్యులర్‌గా హెలికాప్టర్‌ను వాడుతున్నారని అంటున్నారు. ఒక మంత్రి రంగారెడ్డి జిల్లాలో, మరొకరు హైదరాబాద్ శివారులో పర్యటన కోసం కూడా హెలికాప్టర్ వాడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.

మరికొందరు మంత్రులు ప్రభుత్వ కార్యక్రమాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినా, హెలికాప్టర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోతున్నారు. హెలికాప్టర్ ఎక్కే భాగ్యం దక్కని ఆ మంత్రులు.. ప్రొటోకాల్ విభాగం అధికారులపై మండిపడుతున్నారు. ఇలాంటి పరిణామాలతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదముందని కొందరు రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాత్రమే హెలికాప్టర్‌ను ఎక్కువగా వాడుతున్నారని ఓ సీనియర్ మంత్రి బహిరంగంగానే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో మంత్రుల మధ్యే హెలికాప్టర్ పంచాయతీ నడుస్తోందన్న విషయం తేటతెల్లమయ్యింది. గత ఏప్రిల్ రెండో వారంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత మంటపెట్టాయి. నల్గొండ, ఖమ్మం మంత్రులకే గాలిమోటర్ భాగ్యం లభిస్తోందని, రాష్ట్రంలో ఆ రెండు జిల్లాల నేతల రాజ్యం నడుస్తోందన్న ఆయన వ్యాఖ్యలు కలకలం రేపాయి. హెలికాప్టర్ ఎక్కాలన్నా వాళ్లే.. వాటిని కొనాలన్నా వాళ్లేనని మంత్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ మంత్రులు సొంత నియోజకవర్గాల నుంచి హైదరాబాద్ రావడానికి సెక్రటేరియట్‌పై ఒక హెలిపాడ్ నిర్మించాలని కూడా దామోదర ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటి వరకు తాను సొంతంగా ఒక్కసారి కూడా హెలికాప్టర్ ఎక్కలేదని తెలిపారు. ఒకరిద్దరు మంత్రులకే హెలికాప్టర్ సదుపాయాన్ని తరచూ అందించడం, మిగతా మంత్రులను కనీసం ఖాతరు చేయకపోతుండటంపై కొందరు మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు కూడా చేసినట్లు చెబుతున్నారు. అయినప్పటికీ నెలల తరబడి ఈ హెలికాప్టర్ పంచాయతీ మాత్రం కొలిక్కి రావడం లేదు. ఆ మంత్రులు వెనక్కి తగ్గడం లేదు.

మొదటి నుంచి రాజకీయాల్లో ఉన్న వారికి, రాజకీయ పార్టీలపై అవగాహన ఉన్నవారికీ కాంగ్రెస్ పార్టీ సహజ స్వభావం ఏంటన్నది స్పష్టంగా తెలుసు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూప్ పాలిటిక్స్, హస్తిన నుంచి రిమోట్‌తో నడిపిస్తారన్న ప్రచారం ఉండనే ఉంది. ఏ పార్టీలో లేనంత స్వేచ్ఛ, అంతర్గత ప్రజాస్వామ్యం అందులో ఉంటుందని ఇంటా, బయటా చెప్పుకుంటారు. ఈ అంశాలకు బలం చేకూర్చేలా ప్రస్తుతం మంత్రుల హెలికాప్టర్ల వాడకం ఉందన్న చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. కొందరు మంత్రులు తమ పదవులను బాగా ఎంజాయ్ చేస్తున్నారని అంటున్నారు. అయితే, ఇలా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న మంత్రులను ఎవరు కంట్రోల్ చేయాలన్న అంశం అందరినీ వెంటాడుతోంది.

ఈ పరిస్థితులు గమనిస్తే.. కొందరు మంత్రులకు హెలికాప్టర్ షటిల్ సర్వీసులా మారందన్న వెటకారపు వ్యాఖ్యలు వ్యక్తమవుతున్నాయి. సొంత పార్టీలోనే, అదికూడా సహచర మంత్రుల్లోనే ఈ హెలికాప్టర్ వాడకం అంశం వివాదంగా మారిన నేపథ్యంలో.. సహజంగానే విపక్షాలు కూడా తీవ్రంగా విమర్శిస్తున్నాయి. కొంతమంది మంత్రులు హెలికాప్టర్‌ను పల్లె వెలుగు బస్సులా మార్చేశారంటూ సెటైర్లు వేస్తున్నారు. మరికొందరైతే హెలికాప్టర్‌ను రిక్షాలా మార్చేశారంటూ వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. ప్రజల పన్నులపై నడుస్తున్న ప్రభుత్వం, కొందరు మంత్రులను సంతృప్తి పరిచేందుకే ఖర్చు చేస్తోందని ఆరోపిస్తున్నారు. ఒక గంట హెలికాప్టర్ ప్రయాణానికి లక్షల్లోనే ఖర్చు అవుతుందని, మంత్రులకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా అనవసరంగా ఇలా ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

ఇక, ఈ అంశానికి సంబంధించి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చెప్పిన భాష్యం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు పర్యటనకు ఒక అధికారిణికి ప్రత్యేకంగా హెలికాప్టర్ కేటాయించారని విమర్శించారు. ఇప్పుడు మంత్రులు హెలికాప్టర్లు వినియోగించుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. రోడ్డు మార్గంలో ప్రయాణించడం కంటే హెలికాప్టర్లో ప్రయాణించడం వల్ల ఖర్చు తక్కువ అవుతుందని, బీఆర్ఎస్ నేతలు ఇది తెలుసుకోవాలని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఈ హెలికాప్టర్ వివాదానికి సీఎం రేవంత్ రెడ్డి ఫుల్‌స్టాప్ ఎలా పెడతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఓవైపు.. స్వయంగా తానే రాష్ట్ర ఖజానా గురించి ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో.. ఇప్పుడు మంత్రుల దుబారా ఖర్చును అదుపులో పెట్టగలుగుతారా? లేదంటే వాళ్లను టచ్ చేయలేరా? అన్నది చూడాలి.

**సుజాత గోపగోని**
**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**

**'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' అవార్డులతో వెలుగులీనిన హస్తకళలు, వ్యవసాయ ఉత్పత్తులు ఆంధ్రప్రదేశ్ హస్తకళలు, వ్యవసాయ ఉత్పత్తుల ఖ్యాతి మరోసారి జాతీయ స్థాయిలో రెపరెపలాడింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' (ఓడీఓపీ) కార్యక్రమంలో రాష్ట్రానికి ఏకంగా పది జాతీయ పురస్కారాలు లభించడం తెలుగువారికి గర్వకారణం. విజయనగరం జిల్లాకు చెందిన బొబ్బిలి వీణ, అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక కొయ్యబొమ్మలు, కాకినాడ జిల్లా పెద్దాపురం నేత, సిల్క్‌చీరలు, బాపట్ల జిల్లా చీరాల చేనేత వస్త్రాలు, తిరుపతి జిల్లా వెంకటగిరి చీరలు, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లేస్ అల్లికలు, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టుచీరలు హస్తకళల విభాగంలో పురస్కారాలు అందుకోగా, వ్యవసాయ విభాగంలో గుంటూరు మిర్చి, శ్రీకాకుళం జీడిపప్పు ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నాయి.**

# రాష్ట్ర ఉత్పత్తులకు

దేశంలోని ప్రతి జిల్లాలోని ప్రత్యేక ఉత్పత్తిని గుర్తించి, వాటిని ప్రోత్సహించడం ద్వారా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' (ఓడీఓపీ) పథకాన్ని ప్రారంభించింది. ప్రతి జిల్లాకు ఒక బ్రాండ్‌ను సృష్టించడం, పెట్టుబడులను ఆకర్షించడం, స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచడం, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఆయా ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం కింద ఎంపికైన ఉత్పత్తులకు నాణ్యత మెరుగుదల, సాంకేతిక సహాయం, నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్, బ్రాండింగ్ వంటి అనేక రకాలుగా ప్రభుత్వం చేయూతనిస్తుంది. ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో అవార్డులు ప్రదానం చేస్తారు.

ఈ పురస్కారాలు కేవలం గుర్తింపు మాత్రమే కాదు. ఆయా ఉత్పత్తుల తయారీలో నిమగ్నమైన కళాకారులు, రైతులు, పారిశ్రామికవేత్తలకు లభించిన ఒక పెద్ద ప్రోత్సాహం. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. జాతీయ అవార్డు రావడం వల్ల ఈ ఉత్పత్తులకు దేశ, విదేశీ మార్కెట్లలో మరింత డిమాండ్ పెరుగుతుంది. ప్రభుత్వ పథకాల ద్వారా సులభంగా రుణాలు, ఆర్థిక సహాయం అందే అవకాశం మెరుగుపడుతుంది. ఈ ఉత్పత్తులు తయారయ్యే ప్రాంతాలు పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందుతాయి. అంతరించిపోతున్న సంప్రదాయ కళలకు, చేతివృత్తులకు పునరుజ్జీవం లభిస్తుంది. యువతరం ఈ వృత్తుల పట్ల ఆకర్షితు లవుతారు.



ఏటికొప్పాక బొమ్మలు,



బొబ్బిలి వీణ,



పెద్దాపురం పట్టు చీరలు,

**అవార్డులు గెలుచుకున్న ఉత్పత్తులు - వాటి విశిష్టతలు**

**హస్తకళల విభాగం:**

**బొబ్బిలి వీణ (విజయనగరం జిల్లా):**

బొబ్బిలి వీణను భారతీయ సంగీతంలో ఒక ప్రతిష్టాత్మక వాద్యంగా పరిగణిస్తారు. దీని తయారీకి పనస, లేదా రోజ్‌వుడ్ వంటి అరుదైన చెక్కలను ఉపయోగిస్తారు. ఒకే ఒక్క కర్ర దుంగతతో ఎలాంటి అతుకులు లేకుండా తయారుచేస్తారు. దీనిని 'ఏకశిల వీణ' అని కూడా పిలుస్తారు. దీని నాదం మధురంగా, స్పష్టంగా ఉంటుంది. కళాత్మకమైన చెక్కడాలు, సింహతలాటం వంటి అలంకరణలు దీనికి రాజసాన్నిస్తాయి. ఇది దీన్ని జాతీయ, అంతర్జాతీయ సంగీత పరిశీలకులకు ఆకర్షణీయంగా మార్చింది. పూర్వం బొబ్బిలి సంస్థానాధీశులు సంగీతానికి ఇచ్చిన ప్రాధాన్యానికి ఇది నిలువుటద్దం. ఈ వీణకు 2012లో భౌగోళిక సూచిక ట్యాగ్ లభించింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కు సైతం ఈ వీణను బహూకరించడం దీని ఖ్యాతికి నిదర్శనం.

**ఏటికొప్పాక బొమ్మలు (అనకాపల్లి జిల్లా):**

ఏటికొప్పాక బొమ్మలు 'అంకుడు కర్ర' అనే మెత్తటి కొయ్యతో, సహజమైన రంగులతో ఈ బొమ్మలను తయారు చేస్తారు. పిల్లల కోసం ఆట బొమ్మలుగా, ఇంటి అలంకరణలుగా ఉపయోగిస్తారు. లక్కపిడతలు, గిలకలు, వంటసామాగ్రి సెట్లు వంటివి ప్రసిద్ధి. చెట్ల ఆకులు, బెరడు, విత్తనాల నుండి సేకరించిన రంగులను లక్కలో కలిపి వాడతారు. ఎలాంటి రసాయనాలు వాడరు. అందువల్ల ఇవి పిల్లలకు అత్యంత సురక్షితమైనవి. పర్యావరణ హితమైనవి. ఈ కళ వందల ఏళ్లుగా వస్తోంది. ఇవి జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్‌ను కూడా పొందాయి.

**పెద్దాపురం పట్టుచీరలు (కాకినాడ జిల్లా):**

పెద్దాపురం పట్టు చీరలు నాణ్యతకు, మన్నికకు పెట్టింది పేరు. ప్రత్యేకమైన మగ్గంపై నేయడం వల్ల చీరకు ఒక ప్రత్యేకమైన ఆకృతి వస్తుంది. మగ్గంపైనే నూలుకు రంగు అద్దే సాంకేతికత ఈ చీరలకే సొంతం. ఒకప్పుడు పాతూరు గ్రామంలో 'పాతూరు పట్టు చీరలు' గా ప్రసిద్ధి చెందిన ఈ నేత కళ, పెద్దాపురం ప్రాంతానికి విస్తరించి తన ప్రత్యేకతను నిలబెట్టు కుంటోంది. ఈ పట్టు చీరలు, వాటి క్లిష్టమైన డిజైన్లు, గొప్ప అల్లికలకు, అద్భుతమైన నైపుణ్యం,



**పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం అల్లికలు వాటి సూక్ష్మమైన చేతి పని, అందమైన కళాకృతికి ప్రసిద్ధి చెందాయి. ఈ అల్లికలు సాధారణంగా కుటుంబ ఆదాయాన్ని పెంచడానికి మహిళలు తయారుచేస్తారు. దీనినే 'క్రోచెట్ లేస్' అంటారు. సన్నని నూలు దారాన్ని, చిన్న కొక్కెంతో అల్లడం ద్వారా అద్భుతమైన కళాఖండాలను సృష్టిస్తారు.**

# జాతీయ కీర్తి

శక్తిమంతమైన రంగులు, విలాసవంతమైన అనుభూతికి ప్రసిద్ధి చెందాయి. ధోతీలు, చొక్కాలు కూడా మంచి డిమాండ్ కలిగి ఉన్నాయి.

**చీరాల చేనేత చీరలు (బాపట్ల జిల్లా):**

బాపట్ల జిల్లా చీరాల చేనేతలు తెలుగు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. 'అగ్గిపెట్టెలో పట్టే చీర'గా ప్రఖ్యాతి గాంచిన ప్రాంతం చీరాల. ఇక్కడి నేత కార్మికుల నైపుణ్యం అలాంటిది. 'కుప్పడం' అనే ప్రత్యేకమైన నేత పద్ధతి ద్వారా చీరకు ఇరువైపులా పటిష్టమైన, ఆకర్షణీయమైన అంచులను (బార్డర్) నేస్తారు. 'హ్యాండ్ బుట్టా' డిజైన్‌లో భాగంగా జరీ డిజైన్ మధ్యలో చేతితో రంగులు అద్దడం మరో ప్రత్యేకత. 120 కౌంట్ నూలుతో నేయడం వల్ల ఈ



ధర్మవరం పట్టుచీరలు, గుంటూరు మిర్చి

చీరలు అత్యంత మృదువుగా, తేలికగా ఉంటాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో మహాత్మా గాంధీ పిలుపు మేరకు విదేశీ వస్త్రాలను బహిష్కరించి, చేనేతకు ప్రాధాన్యం ఇచ్చిన చరిత్ర చీరాలకు ఉంది.

**వెంకటగిరి చీరలు (తిరుపతి జిల్లా):**

తిరుపతి జిల్లాలో వెంకటగిరి చీరలు సున్నితమైన బన్నాలు, అద్భుతమైన జరీ బోర్డర్‌లతో ప్రసిద్ధి చెందాయి. ఈ వస్త్రాలను పరిశుభ్రమైన సిల్క్ థ్రెడ్‌లతో సాయంతో తయారు చేస్తారు. వీటి డిజైన్‌లు సాంప్రదాయక, ఆధునిక శైలులను కలిపి ఉంటాయి. ఈ వస్త్రాలు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గొప్ప డిమాండ్ కలిగి ఉన్నాయి. అత్యంత సున్నితమైన నూలుతో, జమ్దానీ సాంకేతికతతో వెంకటగిరి చీరలను నేస్తారు. ఈ చీరలపై హంసలు, నెమళ్లు, చిలుకలు, ఆకులు వంటి సుందరమైన జరీ బూటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. తేలికగా, ధరించడానికి సౌకర్యవంతంగా ఉండటం వీటి లక్షణం. ఒకప్పుడు రాజవంశీకులు, జమీందారులు మాత్రమే ధరించే ఈ చీరలు, ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఈ చీరలకు కూడా భౌగోళిక సూచిక ట్యాగ్ ఉంది.

**నరసాపురం అల్లికలు (పశ్చిమగోదావరి జిల్లా):**

పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం అల్లికలు వాటి సూక్ష్మమైన చేతి పని, అందమైన కళాకృతికి ప్రసిద్ధి చెందాయి. ఈ అల్లికలు సాధారణంగా కుటుంబ ఆదాయాన్ని పెంచడానికి మహిళలు తయారుచేస్తారు. దీనినే 'క్రోచెట్ లేస్' అంటారు. సన్నని నూలు దారాన్ని, చిన్న కొక్కెంతో అల్లడం ద్వారా అద్భుతమైన కళాఖండాలను సృష్టిస్తారు. 1844లో ఐరిష్ మిషనరీలు ఈ కళను ఇక్కడి మహిళలకు నేర్పించగా, నేడు ఇది అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. టేబుల్ క్లాత్‌లు, డోయిలీలు, కర్టెన్లు, దుస్తులు, అలంకరణ వస్తువులు వంటివి ఇక్కడ తయారవుతాయి. లక్షలాది మంది మహిళలకు ఇది ఉపాధి మార్గంగా నిలుస్తోంది. ఇటీవల ఈ కళకు కూడా జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ లభించింది.

**ధర్మవరం పట్టుచీరలు (శ్రీసత్యసాయి జిల్లా):**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టు చీరలు గాఢమైన రంగులు, భారీ డిజైన్‌లతో ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందాయి. ఈ చీరలు రాయలసీమ ప్రాంతంలోని కళాకారుల చేతుల ద్వారా రూపొందాయి. వీటిని వివాహాలు, మతపరమైన కార్యక్రమాల కోసం ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ చీరల తయారీలో వందలాది సంవత్సరాల చరిత్ర ఉంది.

ధర్మవరం చీరలు వాటి భారీ పట్టు, వెడల్పైన అంచులు, రిచ్ పల్లూలకు ప్రసిద్ధి. వీటిని 'వివాహ పట్టుచీరలు'గా ఎక్కువగా ఇష్టపడతారు. చీర రెండు వైపులా విభిన్న రంగులతో కనిపించడం (డబుల్ షేడ్) దీని మరో ప్రత్యేకత. ఆలయాల గోపురాలు, ఏనుగులు, నెమళ్ల వంటి సాంప్రదాయక డిజైన్లను చీరలపై నేస్తారు. ఈ చీరల మన్నిక ఎక్కువ. వీటికి కూడా జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ ఉంది.

**వ్యవసాయ విభాగం:**

**గుంటూరు మిర్చి (గుంటూరు జిల్లా):**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గుంటూరు మిర్చి దాని ఘాటుకు, రంగుకు పెట్టింది పేరు. దేశంలోని ఘాటైన, రుచికరమైన మిర్చిగా గుర్తింపు పొందింది. ఈ మిర్చిని వంటకాలలో ఉపయోగించడంతో పాటు ఎరుపు మిర్చి పొడి, మసాలా తయారీలో కూడా గణనీయమైన ఆవశ్యకతను కలిగి ఉంది. ఈ మిర్చిని సహజ విధానంలో సాగు చేస్తారు, ఇది దాని నాణ్యతను మరింత పెంచుతుంది. ఇక్కడి నేలలు, వాతావరణం మిర్చి సాగుకు అత్యంత అనుకూలం. 334, తేజ, సన్నం వంటి అనేక రకాలు ఇక్కడ పండుతాయి. గుంటూరు మిర్చి యార్డు ఆసియాలోనే అతిపెద్దది. ఇక్కడి నుండి అనేక దేశాలకు మిర్చి ఉత్పత్తులు ఎగుమతి అవుతాయి. దీని కారం, రంగుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. 'గుంటూరు సన్నం మిర్చి'కి జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ కూడా ఉంది.

**శ్రీకాకుళం జీడిపప్పు (శ్రీకాకుళం జిల్లా):**

శ్రీకాకుళం జిల్లాలో పండే జీడిపప్పు ప్రత్యేకమైన రుచి, నాణ్యత కు పేరు. జిల్లాలోని ఉద్దానం ప్రాంతం జీడిపప్పు సాగుకు ప్రసిద్ధి. నాణ్యత, పరిమాణానికి పేరుగాంచింది. ఇక్కడి వాతావరణం వల్ల పప్పులో తియ్యదనం ఎక్కువగా ఉంటుందని చెబుతారు. ఈ పప్పును తిరుమల శ్రీవారి ప్రసాదంలో వినియోగిస్తారు. ఈ పప్పు ఆరోగ్యానికి మేలు చేసే గుణాలు కలిగి ఉంటుంది. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి గిరాకీ ఉంది. ఈ పప్పు తయారీలో సహజ పద్ధతులు అనుసరిస్తారు. పలాస పట్టణం జీడిపప్పు పరిశ్రమకు కేంద్రంగా ఉంది. ఇక్కడ అనేక ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. స్థానికంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ పంట దోహదపడుతోంది. ఈ ఉత్పత్తులకు జాతీయ అవార్డులు రావడం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, వ్యవసాయ వారసత్వ సంపదకు, ఇక్కడి కళాకారులు, రైతుల నైపుణ్యానికి లభించిన గౌరవం. ఈ గుర్తింపుతో ఈ ఉత్పత్తులు 'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌తో ప్రపంచ మార్కెట్‌లో తమదైన ముద్ర వేస్తాయి.



**తుర్లగా నాగభూషణం**

సీనియర్ జర్నలిస్ట్



కోట శ్రీనివాసరావు
(1942–2025)

'నవ్విపోదురు కాక నాకేటి సిగ్గు..నా ఇచ్ఛయే కాని నాకేటి వెరపు'అన్న భావకవితా చక్రవర్తి దేవులపల్లి కృష్ణశాస్త్రి పలుకులు నటుడు కోట శ్రీనివాసరావు తీరుకు చాలా వరకు వర్తిస్తాయి. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండడమే కాదు...నచ్చని అంశాలను నిక్కచ్చిగా చెప్పడం ఆయన నైజం. కొన్ని ప్రమాణాలు, పద్ధతులు, సంస్కారం పాటిస్తూ, వివాదరహితుడిగా పేరున్నా మనసులోని మాట వెల్లడిలో మొహమాట పడలేదు. అది ధర్మాగ్రహమే తప్ప ఈర్ష్యాసూయలు కావని ఆయనను బాగా ఎరుగున్న వారు చెబుతారు. ముఖ్యంగా తెలుగు సినిమా రంగానికి సంబంధించి స్వభాష నటీనటులకు అవకాశాలు దక్కక పోవడం పట్ల ఆవేదన చెందేవారు. తెలుగు భాషంటే మక్కువ. రంగస్థలం, వెండితెర రెండు కళ్లుగా భావించిన ఆయన 83 ఏళ్ల వయస్సులో జూలై 12న నటన'కోట'ను ఖాళీ చేసి సెలవంటూ వెళ్లిపోయారు. ఆయనకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు.

# విలక్షణతకు 'కోట'

ఆయన నటనే కాదు.. వ్యక్తిత్వం విలక్షణమే. రెండున్నర దశాబ్దాల పాటు రంగస్థలాన్ని, నాలుగు దశాబ్దాలు వెండితెర నటనను శ్వాసించిన నట దిగ్గజం నేల కొరిగింది. అవకాశాలు రాకుండా ఎందరో కునారిల్లుతుంటే, అదృష్టవశాత్తు వచ్చిన అవకాశాలను వడిసి పట్టాలన్నది ఆయన విధానం. అందుకు ఆయన నట జీవితమే నిదర్శనం. ప్రతినాయకులుగా కైకాల సత్యనారాయణ, రావు గోపాలరావు, గిరిబాబు శకం ముగింపు దశలో ఆ తరహా పాత్రలకు ఆయన పెట్టని 'కోట' అయ్యారు. 'గుమ్మడి కాయంత కృషికి ఆవగింజంత అదృష్టం' అవసరమని విశ్వసించి స్వయం ప్రతిభతో ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగారు.

ప్రతిభకు పట్టం కట్టండి. అందచందాలకు, డాబుదర్పాలకు కాదని, భాష, భావం తెలియని పరభాషా నటీనటులు,సాంకేతిక నిపుణుల కంటే స్థానిక కళాకారుల్లోని ప్రతిభను,నైపుణ్యాన్ని వెలికితీయాలన్నది ఆయన ఆకాంక్ష. 'ఏ భాషలోనైనా స్థానికులకే పెద్ద పీట. మన భాషకు వచ్చేసరికి ఎందుకీ వివక్ష?' అని ప్రశ్నించేవారు. మాతృభాష కళాకారులు, సాంకేతిక నిపుణుల తరపున గొంతెత్తిన ఏకైక నటుడు బహుశా ఆయనే కావచ్చు. సొంతభాషతో పాటు హిందీ సహా దక్షిణాది భాషా సినిమాల్లో నటించిన ఆయన పరభాషా నటీనటులకు వ్యతిరేకం కాదు. అయితే, తెలుగు భాష పట్ల అవగాహనలేని, తెలుగు నేర్చుకోవాలనే ఆసక్తిలేని వారికి పెద్ద పీట వేయడంపై బాహాటంగానే నిరసనవ్యక్తం చేసేవారు. స్వభాషలో సమర్థులైన కళాకారులు ఉండగా, పరభాషా వారి కోసం వెంపర్లాట ఎందుకన్నది ఆయన వాదన. అది రుచించని 'వి'చిత్రసీమలో కొందరికి కంటగింపయ్యారు. అయినా వెరవలేదు. అవకాశాలు రావేమోనని బెంగపడలేదు. వేషాలను అర్థించలేదు. వచ్చిన వాటిని కాదనలేదు. నటుడు ప్రకాష్ రాజ్ వ్యాఖ్యానించినట్లు 'ఆయన అందరికి నచ్చుడు, ఎవరిని మెప్పించడానికి ప్రయత్నించడు'. అదే కోట ప్రత్యేకత.

సినిమా కార్మికుల మేలు కోరే వారిలో ఆయన ముందుండేవారు. చిత్ర పరిశ్రమలోని అందరి ఆర్థిక స్థితి సమం కాదని, అయినా ప్రతి ఒక్కరు మూడు పూటలు భోజనం చేయగలగాలి అనేవారు. పరిశ్రమ సంక్షోభంలో ఉన్నప్పుడు తన వంతు ప్రయత్నం చేసేవారు. అందుకు సరిగ్గా మూడు దశాబ్దాల క్రితం (1994)నాటి సందర్భం ఓ ఉదాహరణ. దక్షిణ భారత చలనచిత్ర సమాఖ్య, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర సమాఖ్య మధ్య ఏర్పడిన వివాదంతో, ఉభయ వర్గాల సంక్షేమం కోసం నిరాహారదీక్షకు దిగి పరిస్థితి చక్కబడేలా చేశారు. తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్ వచ్చేందుకు తన వంతు కృషి చేశారు. అయితే, అది తన గొప్పతనం కాదని, అన్నం పెట్టే పరిశ్రమకు ఆసరగా నిలవడం తన వంతు బాధ్యతని కృతజ్ఞతగా చెప్పేవారు.

1970 దశకం ఉత్తరార్థంలో 'ప్రాణం ఖరీదు' చిత్రంలో చిన్న పాత్రలో మెరిసిన శ్రీనివాసరావు తిరిగి వెండితెరపై కనిపించేందుకు దాదాపు ఏడేళ్లు పట్టింది. ఒకే ఒక సినిమా (ప్రతిఘట)తో రాత్రికి రాత్రి తీరికలేనంత నటుడిగా మారారు. ఆ చిత్రంలో ఆయనతో కేవలం రెండు, మూడు దృశ్యాలు చిత్రించాలనుకున్న దర్శకుడు, ఆయన సంభాషణ ఉచ్చారణ తీరుకు మురిసి తన పాత్ర నిడివి పెంచారని కోట చెప్పేవారు. ఇక అక్కడి నుంచి వెనుతిరిగి చూడలేదు.అది తన అదృష్టంగా భావించారే కానీ విర్రవీగలేదు. 'టైం అంటూ వస్తేటైం ఉండదు.దానిని సద్వినియోగం చేసుకోవడమే మన పని'అనేవారు. . 'ఈ రూపురేఖలు సినిమాకు పనికి వస్తాయా? అని ఊగిసలాడిన నాకు ఇంతటి గుర్తింపు వచ్చింది. మలిచిత్రం 'ప్రతిఘటన'లోని కాశయ్య పాత్రకు స్పెషల్ జ్యూరీ నంది పురస్కారం, నట ప్రస్థానంలో తొమ్మిది సార్లు నందులు అందుకున్నాను. కేంద్ర ప్రభుత్వం 'పద్మశ్రీ'తో సత్కరించింది. ఇదంతా అదృష్టం కాక మరేమిటి?' అని సమాధానమిచ్చేవారు. అంతోఇంతో తన కృషి ఉన్నా, గుర్తింపు ముఖ్యమని, ఎంత బంగారు పళ్లానికైనా గోడవాటు కావాలని దాటేసేవారు. 'ఈనాటి నా పురోగతికి ఆనాటి పునాదిరాళ్లు'

అంటూ, నాటకాల్లో చక్కటి పాత్రలతో ప్రోత్సహించిన దర్శకులు, సహనటులను తాను 300 సినిమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా సత్కరించారు.

తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' నుంచి త్వరలో విడుదల అయ్యే (మలిచిత్రం) 'హరిహర వీరమల్లు' దాకా ఏడు వందల యాభయ్‌కి పైగా చిత్రాలలో నటించినా, ప్రతి చిత్రాన్ని సవాల్‌గా భావించారు. పాత్ర పోషణంలో వైరుధ్యం,వైవిధ్యం చూపారు. చేతికి అందిన సంభాషణలను యథాతథంగా చెప్పడం కాదు. వాటిని పలకడంలో సహజత్వాన్ని ప్రదర్శించారు. దర్శకుడి అనుమతితో వాటిని మెరుగుపరచి 'మేనరిజం' జత చేయడం ఆయన ప్రత్యేకత.

మంచి పాత్రలు చేయాలన్న తపనే కానీ పారితోషికాలు పెంచుకోవాలనే ధ్యాసపెట్టలేదనేవారు. డబ్బు అవసరమే కాని 'డబ్బే' ప్రధానం కాదన్నది ఆయన విధానం. కొందరు నిర్మాతలు, నటులు సినిమా బడ్జెట్, పారితోషికాల గురించి చెప్పే గొప్పలను మెచ్చేవారు కాదు. ప్రతివారి జీవితంలో కష్టాలు, దుఃఖం ఉంటాయని, అవి వృత్తిపై ప్రభావం చూపకూడదనే వారు. అలా ఆచరించి చూపారు కూడా. కడుపున పుట్టినవారు కళ్లముందే కనుమరుగైతే కలిగే వేదన వర్ణనాతీతం. అలాంటి అనుభవం చవిచూసిన తమలాంటి వారికి మరణం ఒక



నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి 'పద్మశ్రీ' స్వీకరిస్తూ..

లెక్క కాదని, అయితే వారసుల భవిత కోసం మనసును దిటవు చేసుకోవాలని, వ్యాపకమే వేదన మరపునకు ఔషధం అనే వారు. అలా...నటనను కొనసాగించారు. 'కష్టానికి కుంగిపోతే నమ్ముకున్న వారి పరిస్థితేమిటి' అని ఆచరించి చూపిన ఆయన, క్షణికావేశంలో విపరీత నిర్ణయాలు తీసుకొనే వారికి స్ఫూర్తిదాయకం కావాలి.

**ప్రజాప్రతినిధిగా...**

హిందూధర్మం పట్ల అమిత అభిమానం గల శ్రీనివాసరావుకు ప్రత్యక్ష రాజకీయాల పట్ల ఆసక్తి లేపోయినా బీజేపీ అగ్రనేత అటల్ బిహారి వాజ్‌పాయ్ పట్ల అపార అభిమానం ఉండేది. అది గమనించిన పార్టీ నేత సిహెచ్. విద్యాసాగర్ రావు తన ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఆహ్వానించారు. అదే కోట క్రియాశీలక రాజకీయాలకు పునాది. 1999 శాసనసభ ఎన్నికల్లో అనూహ్యంగా విజయవాడ 'తూర్పు' నుంచి బీజేపీ తరపున తలపడి కాంగ్రెస్ అభ్యర్థి ఐలాపురం వెంకయ్యపై 57వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. రాజకీయాలు తనకు సరిపడవంటూ, 2004 తర్వాత వాటికి దూరంగా, బీజేపీకి మద్దతుగా కొనసాగారు.




**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**

సీనియర్ జర్నలిస్ట్




# ముద్దు పలుకుల 'సరోజం' దివికి...

అందంతో పాటు అభినయం బి.సరోజాదేవి సొంతం.అనుకోకుండా పదమూడేళ్ల ప్రాయంలో కన్నడ చలన చిత్ర రంగ ప్రవేశం చేసి కేవలం ఏడేళ్లలో హిందీతో పాటు దక్షిణాది భాషల్లో వంద చిత్రాల్లో నటించిన అరుదైన నటిగా చరిత్రకెక్కారు. పాఠశాల వార్షికోత్సవంలో ఇచ్చిన ప్రదర్శన ఆమె వెండితెర జీవితానికి బాటలు వేసింది. ఆ కార్యక్రమం చూసిన ప్రముఖ దర్శకనిర్మాత హొన్నప్ప భాగవతార్ తన 'కాళిదాసు' చిత్రంలో అవకాశం ఇచ్చారు. అది విజయవంతం కావడంతో అవకాశాలు వెదుక్కుంటూ వచ్చాయి.

సినిమా పరిశ్రమకు స్వర్ణయుగంగా చెప్పుకొనే 1960 వ దశకంలో దక్షిణాదిలో తిరుగులేని తారగా వెలుగొందారు. 200కి పైగా చిత్రాల్లో నటించి 'అభినయ సరస్వతి,జగదేకసుందరి'గా మన్ననలు అందుకున్న ఆమె తెలుగులో నటించిన చిత్రాలు నాలుగు పదులలోపే. అయినా తెలుగు ప్రేక్షకుల విశేష ఆదరణ పొందారు. తెలుగులో 'పాండురంగ మహాత్మ్యం' తొలి చిత్రం. 'చిన్నన్నయ్య... చిన్నన్నయ..'అనే ముద్దుముద్దు పలుకులు సుభద్ర (శ్రీ కృష్ణార్జునయుద్ధం), 'హల' దేవకన్య (జగదేకవీరునికథ) పాత్రలు మదిలో మెదులుతాయి. పద్మశ్రీ (1969), పద్మభూషణ్ (1992), కేంద్ర ప్రభుత్వ జీవన సాఫల్య పురస్కారం (2008),ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నుంచి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం,రాజ్‌కుమార జీవన సాఫల్య పురస్కారం, ఎంజీఆర్ పురస్కారంతో పాటు అనేక సంస్థల నుంచి సత్కారాలు అందుకున్నారు. పురస్కారాలు అందుకున్నారు. ఉత్తరాది పత్రికలు'మద్రాస్ కా సుందర్ తార' అని అభివర్ణించాయి. జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో 'మీరు బాగా ప్రకాశిస్తున్నారు'(తుమ్ బహుత్ చమక్ తీహో)అన్న ఆయన ప్రశంస గొప్ప మధురానుభూతి అని ఒక ముఖాముఖిలో చెప్పారు. కర్ణాటక రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్‌గా వ్యవహరించిన సరోజాదేవి, ఈ తరం చిత్రాలో నటించే ఒకనాటి నటీనటులకు తగు గౌరవం దక్కడంలేదని ఒక సందర్భంలో ఆవేదన వ్యక్తం చేశారు.'మన వెనుకటి తరం వారిని గౌరవించుకోలేకపోతే, తరువాతి తరాల నుంచి అదే గౌరవాన్ని ఎలా ఆశించగలం' అని ప్రశ్నించేవారు. ప్రస్తుతం నటించే అలనాటి నటీనటుల పేర్లకు (టైటిల్స్) ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనారోగ్య సమస్యలతో జులై 14న 'జగదేకసుందరి'దివికేగింది. ★

**ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల బ్రెజిల్ రాజధాని రియో డిజెనెరోలో జులై 6-7 తేదీల్లో జరిగిన 17వ బ్రిక్స్ సమావేశంలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరుకాకపోవడం గమనార్హం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధం, ఆపరేషన్ సిందూర్ వంటి అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో జరిగిన ఈ సమావేశానికి సహజంగానే ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా యు.ఎస్.ఎస్.ఆర్. పతనం తర్వాత అమెరికా నేతృత్వం వహిస్తున్న ఏకధ్రువ ప్రపంచం ఇక బహుముఖ నాయకత్వం దిశగా పయనించాల్సిన అవసరాన్ని ఈ బ్రిక్స్ సమావేశం మరోసారి నొక్కి చెప్పింది.**

ముఖ్యంగా గ్లోబల్ సౌత్ వాణిని బలీయంగా వినిపించడానికి యత్నించింది. ఈసారి బ్రిక్స్ సమావేశ ఇతివృత్తం 'సమ్మిళిత, సుస్థిర పాలన కోసం గ్లోబల్ సౌత్ సహకారం'. 2026 బ్రిక్స్‌కు మనదేశం ఛైర్మన్‌గా వ్యవహరించి, 18వ బ్రిక్స్ సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది బ్రిక్స్‌కు బ్రెజిల్ అధ్యక్షత వహిస్తోంది. అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాధాన్యం కల్పించాలని ఈ సమావేశం స్పష్టం చేసింది.

**ఐదు అంశాలకు ప్రాధాన్యత**

ఈ బ్రిక్స్ సదస్సు ప్రధానంగా ఐదు అంశాలకు ప్రాధాన్యతనిచ్చింది. మారిన ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఐక్యరాజ్య సమితిని (యు.ఎన్.) మరింత విస్తరించాలని కోరింది. ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ విధంగా యు.ఎన్.లో గ్లోబల్ సౌత్ భాగస్వామ్యం మరింత పెరగాల్సి అవసరాన్ని నొక్కి చెప్పింది. ఇదే సమయంలో ఉద్భవిస్తున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల (ఈఎండీసీలు)కు మరింత పాత్రను కల్పించే విధంగా నిబంధనల్లో మార్పులు చేయాలని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీఓ), అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లను కోరింది. వాతావరణ పరిరక్షణకు పెట్టుబడుల కోసం "లీడర్స్ ఫ్రేమ్‌వర్క్ డిక్లరేషన్"ను బ్రిక్స్ ఆమోదించింది. పర్యావరణ పరిరక్షణకు సృజనాత్మక రీతిలో పెట్టుబడులు పెట్టాల్సిన అవసరాన్ని చెప్పింది. వాణిజ్య సంబంధాలను మరింత వైవిధ్యభరితం చేయడం, ప్రత్యామ్నాయ చెల్లింపు విధానాలను అభివృద్ధి చేయాలని కోరింది.

ముఖ్యంగా సంప్రదాయికంగా అనుసరిస్తున్న ఆర్థిక నిర్మాణాలపై ఎక్కువగా ఆధారపడకుండా, సౌత్-సౌత్ ఆర్థిక సహకారాన్ని పెంచే రీతిలో కార్యక్రమాల రూపకల్పన జరగాలని కోరింది. బ్రిక్స్ సమావేశం మొట్టమొదటిసారి కృత్రిమమేధకు ప్రాధాన్యతనిచ్చింది. గ్లోబల్ సౌత్ అభివృద్ధి అవసరాలు, దృక్కోణాలకు అనుగుణంగా ఈ కృత్రిమ మేధ వినియోగం జరగాలని కోరింది. అంతర్జాతీయ భద్రతకు సవాలు విసురుతున్న ఉగ్రవాదంపై పోరాటానికి, ప్రాంతీయ సంఘర్షణల నివారణకు బహుముఖ కార్యక్రమాలను అమలు చేయాలని కోరింది.

**భారత్ వ్యూహాత్మక స్థితి, లక్ష్యాలు**

బహుళ అంతర్జాతీయ భాగస్వామ్యాల మధ్య ఆధునిక దౌత్యపరమైన సమతుల్యతను పాటించడంలో మనదేశ పాత్ర కీలకంగా మారింది. ప్రధాని నరేంద్రమోదీ ఈ సమావేశంలో పాల్గొనడం ద్వారా, వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని పాటిస్తూనే ఆర్థికాభివృద్ధికి సహకారం ద్వారా భారత్ వ్యూహాత్మక లక్ష్యాలను చక్కగా వివరించారు. గత నాలుగేళ్ల కాలంలో బ్రిక్స్ సహచర దేశాలతో మనదేశ ఆర్థిక భాగస్వామ్యం గణనీయంగా పెరిగింది. 2024 సంవత్సరంలో బ్రిక్స్ దేశాలతో మనదేశ వాణిజ్యం ఏకంగా 399 బిలియన్ యు.ఎస్. డాలర్లకు చేరడమే ఇందుకు ఉదాహరణ. ఈ విస్తరణవల్ల కొన్ని ప్రయోజనాలు, కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలతో జరిపే వాణిజ్య సమతుల్యత విషయంలో ఈ ప్రతికూలతలను జాగ్రత్తగా అధిగమించాల్సి ఉంటుంది. ఈ వాణిజ్య సంబంధాలు కొన్ని నిర్మాణాత్మక సంక్లిష్టతలను వెల్లడిస్తున్నాయి. బ్రిక్స్ భాగస్వాములతో మనం జరిపే వాణిజ్యంలో లోటు 209 బిలియన్ డాలర్లు. ముఖ్యంగా ఇంధన, తయారీ రంగ దిగుమతులు అధికంగా ఉండటమే ఇందుకు కారణం.

**ఎన్‌డీబీ వల్ల ప్రయోజనం**

న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) వల్ల మనదేశానికి సహకార పరమైన ప్రయోజనాలు కలుగుతున్నాయి. ఎన్‌డీబీ నుంచి మనదేశానికి 6.9 బిలియన్ యు.ఎస్.డాలర్ల విలువైన 18 ప్రాజెక్టులు లభించాయి. ఇవి ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పన, హరిత ఇంధనానికి సంబంధించిన ప్రాజెక్టులు కావడం విశేషం. వీటితోపాటు సుస్థిర పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఇవి బహుపాక్షిక ఆర్థిక సహకారానికి ఉదాహరణగా నిలుస్తున్నాయి. బ్రిక్స్ దేశాలతో భద్రతాపరమైన సహకారం ప్రధానంగా ఉగ్రవాదానికి వ్యతిరేక పోరు విషయంపై మనదేశం దృష్టి కేంద్రీకరిస్తోంది. 2025 ఏప్రిల్‌లో జరిగిన పెహల్గావ్ ఉగ్రదాడిని ఉమ్మడి ప్రకటనలో చేర్చడం, ఈ విషయంలో మనదేశానికి ప్రపంచ దేశాల మద్దతు లభిస్తున్నదనడానికి చిహ్నం.

**బ్రిక్స్ విస్తరణ-సంక్లిష్టతలు**

బ్రిక్స్‌లో ఎక్కువ దేశాలను సభ్యులుగా చేర్చుకోవడంవల్ల అంతర్జాతీయంగా ఈ గ్రూపునకు ప్రాముఖ్యత పెరుగుతుంది. ఇదే సమయంలో అంతర్గత సంక్లిష్టతలు కూడా చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం ఈ బ్రిక్స్ బ్లాక్‌లో సభ్యులుగా ఉన్న దేశాలు, విభిన్న రాజకీయ, ఆర్థిక వ్యవస్థలతో ఉండటం గమనార్హం. ఇదే సమయంలో ఆయా దేశాలు అనుసరించే విదేశాంగ విధానాలు కూడా భిన్నం. సభ్యదేశాల మధ్య ప్రస్తుతం అనేక ద్వైపాక్షిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా భారత్- చైనాల మధ్య సరిహద్దు వివాదం




కొనసాగుతోంది. కొత్తగా సభ్యత్వం తీసుకున్న దేశాల మధ్య ప్రాదేశిక సమస్యలున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న సమస్యలపై ఒక్కో సభ్య దేశం ఒక్కో విధంగా స్పందించే తీరు కూడా ఇబ్బందులకు కారణమవుతోంది.

డీ-డాలరైజేషన్ దిశగా భారత్ చేపడుతున్న ఆర్థిక విధానాలు ఈ సంక్లిష్టతలకు ఒక ఉదాహరణ. మనదేశం ఒక పక్కన ఆర్థిక వైవిధ్యతను పాటిస్తూనే మరో పక్క పశ్చిమ దేశాలతో వ్యూహాత్మక వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తోంది. ఈవిధమైన ఆచరణ శైలి, ఆర్థికంగా మరిన్ని ప్రభావాలను చూపే అవకాశం ఎక్కువ. ఈ సదస్సు ప్రధానంగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు, ఆర్థిక యంత్రాంగాల వినియోగాన్ని పరిశీలిస్తే అంతర్జాతీయ వాణిజ్య పోకడల్లో అనుసరిస్తున్న మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బ్రిక్స్ దేశాల విభిన్న మార్గాల ద్వారా వాణిజ్య




సహకారాన్ని పెంపొందించుకోవడానికి యత్నిస్తున్నాయి. ముఖ్యంగా కొత్త సభ్యులకు ఆర్థికపరమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ యత్నాలు కొనసాగుతున్నాయి. మనదేశం విషయానికి వస్తే ఈ రకమైన యత్నాలు మిశ్రమ ఫలితాలను మాత్రమే ఇవ్వగలవు. బ్రిక్స్ భాగస్వాములతో విస్తరించిన వాణిజ్య సంబంధాలు, మార్కెట్ అందుబాటు, పరస్పర సహకారం విషయంలో మంచి సన్నిహిత సంబంధాలకు దారితీయగలవు. అయితే నిర్మాణాత్మక వాణిజ్య నమూనాలు, ఇంధనం, తయారీ రంగ వస్తువుల దిగుమతులు అధికంగా ఉండటం వాణిజ్య చెల్లింపుల సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. చమురు ఉత్పత్తి దేశాలను ఈ బ్రిక్స్ గ్రూపులోకి చేర్చుకోవడం వల్ల, అంతర్జాతీయంగా ఇంధన ఉత్పత్తి బ్లాక్‌గా బ్రిక్స్ రూపొందుతుంది. ఈరకంగా ఇంధన ఉత్పత్తి బ్లాక్ బ్రిక్స్‌లో కేంద్రీకృతం కావడంవల్ల అంతర్జాతీయంగా ఇంధన మార్కెట్‌పై మంచి ప్రభావాన్ని చూపవచ్చు. కానీ ఇది అంతర్గత సమన్వయ సహకార స్థాయి, బాహ్య మార్కెట్ కారకాలపై ఆధారపడి ఉంటుందనేది ఇక్కడ కీలకాంశం.

**కృత్రిమమేధకు ప్రాధాన్యం**

అంతర్జాతీయ సంబంధాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి ముఖ్యంగా కృత్రిమమేధ ప్రాధాన్యానికి ఈ సదస్సు గట్టి మద్దతునిచ్చింది. ప్రపంచ పాలనా వ్యవహారాలకు సంబంధించి ఉద్గమిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం విషయంలో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను బ్రిక్స్ దేశాలు అన్వేషించడం గమనార్హం. మనదేశంలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఇటువంటి సమన్వయ సహకారాలకు ఎంతో ఉపయోగపడుతుంది. మనదేశంలోని డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, బ్లాక్ చైన్ వేదికలు అంతర్జాతీయ లావాదేవీలకు ఎంతగానో దోహదం చేయగలవు. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంలో ఇదొక నవకల్పనగా భావించవచ్చు.

**బ్రిక్ భావన**

నిజానికి బ్రిక్ భావనను అభివృద్ధి చేసింది గోల్డ్‌మన్ సాచ్స్‌కు చెందిన ప్రముఖ ఆర్థిక వేత్త జిమ్ ఓ నీల్. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు రాబోయే కాలంలో ప్రపంచంలో ఉద్గమిస్తున్న ఆర్థిక పవర్ హౌజ్‌లుగా రూపొందుతాయని ఆయన 2001లో సిద్ధాంతీకరించాడు. ఈ విశ్లేషణ క్రమంగా దౌత్యరూపు దాల్చి 2006 నాటికి బ్రిక్ గ్రూపు ఏర్పాటునకు దారితీసింది. అయితే 2010 నాటికి బ్రిక్ గ్రూపులోకి దక్షిణాఫ్రికాను కూడా చేర్చుకోవడంతో ఇది 'బ్రిక్స్'గా రూపొందింది. నేడు బ్రిక్స్ ప్రపంచంలోని అనేక ఉద్గమిస్తున్న ఆర్థిక వ్యవస్థలను వెనక్కు నెట్టేసిందనే చెప్పాలి. ప్రపంచంలో 49% జనాభా బ్రిక్స్ దేశాల్లోనే ఉన్నారు. ప్రపంచ జీడీపీలో 40%, అంతర్జాతీయ వాణిజ్యంలో 26% బ్రిక్స్ దేశాలు వాటా కలిగివున్నాయి. దీన్ని అమెరికా నేతృత్వంలోని నాటో, యూరప్ దేశాలు అంత తేలిగ్గా కొట్టిపారేయలేవు.

ఇటీవలి కాలంలో బ్రిక్స్ గ్రూపులోకి కొత్త దేశాలు చేరడంతో దీని ప్రాధాన్యత మరింతగా పెరిగింది. ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, యుఏఈ, ఇండొనేషియాలు (ఈ సమావేశంలో ఇండొనేషియా అధికారికంగా సభ్యురాలైంది) పూర్తిస్థాయి సభ్యులుగా ఈ గ్రూపులో చేరాయి. బ్రిక్స్ సభ్యత్వం విషయంలో కొన్ని దశలను ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా బెలారస్, బొలీవియా, కజకిస్థాన్, క్యూబా, నైజీరియా, మలేసియా, థాయ్‌లాండ్, వియత్నాం, ఉగాండా, ఉజ్బెకిస్తాన్‌లు బ్రిక్స్ భాగస్వామ్య దేశాలుగా సమావేశానికి ఆహ్వానాలను పొందాయి. మరిన్ని దేశాలు బ్రిక్స్‌లో సభ్యత్వం తీసుకోవడంతో ప్రస్తుతం బ్రిక్స్+ అని వ్యవహరిస్తున్నారు. బ్రిక్స్ క్రమంగా విస్తరించడం మరో సత్యాన్ని కూడా వెల్లడిస్తోంది. ముఖ్యంగా సౌత్-సౌత్ సహకారంతో పాటు, బహుపాక్షిక వేదికల ఏర్పాటును ప్రపంచ దౌత్య గతిశీలతల్లో మార్పునకు దోహదం చేస్తోంది. కాగా కొన్ని పశ్చిమ దేశాలు, బ్రిక్స్ అనేది జి7 వంటి పశ్చిమ దేశాల ఆధిపత్యంలోని గ్రూపులకు ముఖ్యంగా అమెరికా, దాని సహచరదేశాలకు వ్యతిరేకంగా పనిచేసే గ్రూపుగా ప్రచారం చేయడం సహజమే. బ్రిక్స్ ఇప్పటివరకు న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు, బ్రిక్స్ కాంటింజెంట్ రిజర్వ్ అరేంజ్‌మెంట్, బ్రిక్స్ పే, ది బ్రిక్స్ జాయింట్ స్టాటిస్టికల్ పబ్లికేషన్, బ్రిక్స్ బాస్కెట్ కరెన్సీ వాటి ప్రాజెక్టులను పశ్చిమ దేశాలకు పోటీగా అమల్లోకి తెచ్చింది. బ్రిక్స్‌లో వ్యవస్థాపక ఐదు సభ్యదేశాలు, ఈ ఏడాది చేరిన ఇండొనేషియాలు జీ20లో భాగస్వాములు కావడం విశేషం.

**విమర్శలు-సమస్యలు**

2013లో అమెరికాకు చెందిన అమెరికన్ థింక్ ట్యాంక్‌కు నాయకత్వం వహించిన ఐసోబెల్ కోలోమెన్ బ్రిక్స్ సభ్యదేశాల్లో ఏకాభిప్రాయం చాలా కష్టమని అభిప్రాయపడ్డారు. అంతేకాదు ప్రజాస్వామ్య, నిరంకుశ దేశాలతో కలిగిన ఈ గ్రూపులో సమన్వయ సాధన దుస్సాధ్యమన్నారు. అంతేకాదు ఈ గ్రూపునకు 41% నిధుల కేటాయింపు చైనా చేస్తున్నది కనుక దాని ఆధిపత్యమే కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఇది నిజమేనని అనిపించే కొన్ని సంఘటనలు జరగడం గమనార్హం. ఉదాహరణకు 2017లో డోక్లాం ప్రతిష్టంభన జరిగినపుడు, అదే ఏడాది షియామిన్ బ్రిక్స్ సదస్సుకు హాజరుకాబోనని భారత్ బెదిరించడంతో, చైనా తన సైనిక దళాలను ఉపసంహరించింది. 2023 బ్రిక్స్ సదస్సు సందర్భంగా సరిహద్దు సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఇరుదేశాలు




**జమలాపురపు విఠల్‌రావు**

సీనియర్ జర్నలిస్ట్

అంగీకరించాయి. కానీ వెంటనే చైనా వివాదాస్పద మ్యాప్‌ను విడుదల చేయడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది.

2023లో టఫ్ట్స్ యూనివర్సిటీ ప్రచురించిన ఒక అధ్యయన నివేదికలో బ్రిక్స్ కేవలం చైనా ఆధిపత్యంలో నడిచే అమెరికా వ్యతిరేక గ్రూపని స్పష్టం చేసింది. 2023లో అట్లాంటిక్ కౌన్సిల్‌కు చెందిన థామస్ హిల్ విడుదల చేసిన ఒక పత్రం ప్రకారం, డీ-డాలరైజేషన్ కోసం బ్రిక్స్ చేస్తున్న యత్నాలు అమెరికా ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఫలితంగా లోటు, వడ్డీ రేట్లు తక్కువగా కొనసాగించడం, యు.ఎస్. విధించే ఆంక్షలు మరియు నెఫ్ట్ వంటి వాటి ప్రభావం తగ్గుతుందని స్పష్టం చేశారు. అయితే బీబీసీకి రాసిన వ్యాసంలో మైఖేల్ కుజెల్‌మన్... డాలర్ లేకుండా బ్రిక్స్ సభ్యదేశాల మనుగడ కష్టమని పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బ్రిక్స్‌పై కఠిన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. యు.ఎస్. డాలర్‌కు బదులు బ్రిక్స్ కరెన్సీని వాడే దేశాలపై 100% టారిఫ్ విధిస్తామని బెదిరించారు. విచిత్రమేమంటే, డీ-డాలరైజేషన్ ప్రతిపాదనను ముందుకు తెచ్చి వేగంగా అడుగులు వేస్తున్నది మనదేశం మాత్రమే. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శక్తికాంత్ దాస్ మాట్లాడుతూ "డీ-డాలరైజేషన్" వల్ల కేవలం ఒకే కరెన్సీపై ఆధా రపడాల్సిన అవసరం తగ్గిపోయి, వాణిజ్య కార్య కలాపాలు మరింత సులభతర మవుతాయన్నారు. అయితే భారతీయ దౌత్యవేత్త మీరా శంకర్ ప్రకారం, బ్రిక్స్‌లో చర్చించే ఈ సరికొత్త చెల్లింపుల వ్యవస్థలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నందువల్ల, యు.ఎస్. డాలర్‌కు ఇప్పుడే వచ్చిన ముప్పేమీ లేదని పేర్కొనడం గమనార్హం. మాజీ రాయబారి బాల వెంకటేష్ వర్మ అభిప్రాయం ప్రకారం, బ్రిక్స్‌లో చైనాను ఆకాశానికెత్తేసే రీతిలో అతిప్రచారం జరుగుతోంది.

**గ్లోబల్ సంబంధాలపై ప్రభావం**

ప్రస్తుత బ్రిక్స్ సమావేశ ఫలితాలు రానున్న కాలంలో ప్రపంచ దేశాల మధ్య సంబంధాలపై ప్రభావాన్ని కలిగించే అవకాశాలే ఎక్కువ. సంస్థాగత మార్పులను, సౌత్-సౌత్ సహకారం వంటివి ప్రపంచ పాలనా నిర్మాణ వ్యవస్థలపై ప్రభావం చూపవచ్చు. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న భారతీయ గతిశీలక యువత ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకోవడం చాలా తేలిక కాగలదు. సాంకేతిక సహకారం, సుస్థిరాభివృద్ధి, ప్రత్యామ్నాయ అంతర్జాతీయ ఫ్రేమ్‌వర్క్‌లు ఉద్గమిస్తున్న మార్కెట్లు సృజనశీల రంగాల్లో సంభావ్య అవకాశాలపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది.

అయితే సభ్య దేశాలు విభిన్న ఆసక్తులు కలిగివున్నందువల్ల, కొన్ని అంశాల్లో ఏకాభిప్రాయ సాధన కష్టసాధ్యమయ్యే అవకాశాలే ఎక్కువ. సభ్య దేశాలకు ఎవరికి వారికే ఇతర ప్రపంచ దేశాలతో తమకు అనువైన రీతిలో సంబంధాలు లేదా వైరుధ్యాలు వున్న నేపథ్యంలో ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు కొంత సంక్లిష్టత ఏర్పడక తప్పదు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు ఏర్పాటు చేయడం బ్రిక్స్ సాధించిన గొప్ప విజయం. ఆర్థికరంగంలో ఈ ప్రాజెక్టు సభ్య దేశాలకు ఎంతో ప్రయోజన కారిగా ఉండగలదు. పశ్చిమ దేశాల ఆధిపత్యంలో ఉన్న సంస్థలకు బ్రిక్స్ ఒక ప్రత్యామ్నాయంగా రూపొందడంలో విజయం సాధించిందనే చెప్పాలి. ప్రస్తుతం కొనసాగుతున్న అంతర్జాతీయ ఫ్రేమ్‌వర్క్‌లతో ప్రత్యక్ష సంఘర్షణకు దిగకుండా ప్రత్యామ్నాయంగా తన పని తాను చేసుకొనిపోవడం బ్రిక్స్ ప్రత్యేకత.

**మైలురాయి**

వర్తమాన అంతర్జాతీయ సంబంధాల విషయంలో బ్రిక్స్ సదస్సు-2025 ఒక మైలురాయి వంటిదనే చెప్పాలి. ముఖ్యంగా భారత్ ఇందులో పాల్గొనడం ద్వారా దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వడమే కాకుండా, గ్లోబల్ సౌత్ ఆకాంక్షలను వెల్లడించ డానికి వీలైంది. అంతర్జాతీయ వ్యవస్థల్లో క్రమంగా చోటు చేసుకుంటున్న మార్పులు, ఇటువంటి బహుపాక్షిక వేదికలు మనదేశంలోని ఔత్సాహిక యువతకు కొత్తదారులు చూపుతాయనడంలో సందేహం లేదు. వైవిధ్య పూరితమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు దేశీయ యువతకు వృత్తిపరమైన అభివృద్ధికి దోహదం చేయగలవు. ★



# అందరి దృష్టి

**అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో జరగబోతున్న బిహార్ శాసనసభ ఎన్నికల మీదే ప్రస్తుతం అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. బిహార్ సహా దేశం ఈ ఎన్నికల కోసం ఉత్కంఠతో ఎదురు చూస్తున్నది. అంతర్జాతీయ మీడియా కూడా ఇప్పటికే తమ ప్రతినిధులను ఆ రాష్ట్రానికి పంపించి అక్కడి ప్రజల నాడిని పరిశీలిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.**



హిందీ భాషా ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హరియాణ, మహారాష్ట్రలలో విజయ బావుటా ఎగరేస్తున్న బీజేపీ బిహార్‌లో మాత్రం తనకు తానుగా సంఖ్యా బలం పెంచుకోలేక పోవడం ఆశ్చర్యంతో పాటు ఆసక్తిని కూడా కలిగిస్తోంది. రాజకీయ సమీకరణలు వేగంగా మారిపోతున్న నేపథ్యంలో ఈసారి బీజేపీ నాయకత్వం మీద అందరికి ఆసక్తి కలుగుతోంది.

సుమారు 15 ఏళ్లుగా ఇక్కడ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్‌ను ప్రభుత్వ వ్యతిరేకత కాస్తంత ఎక్కువగానే సవాలు చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలో కేంద్ర పథకాలు అమలు తప్ప రాష్ట్ర పథకాలేవీ పటిష్ఠంగా, చిత్త శుద్ధిగా అమలు కావడం లేదని, నితీశ్‌కు అధికారంపై యావ తప్ప రాష్ట్రాభివృద్ధి పట్టదని ఇప్పటికే ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవంక, రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి, ఆరాటం అనేక విషయాల్లో, అనేక సందర్భాల్లో వ్యక్తమవుతూ వచ్చింది. గత రెండు నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో జనతాదళ్ (యు) నాయకత్వంపై, ముఖ్యంగా నితీశ్‌కుమార్ వ్యవహార శైలిపై ప్రజల నుంచి ఘాటైన వ్యాఖ్యలే వినిపించాయి. నాయకత్వం మారాలన్న డిమాండ్ కూడా ఈ సర్వేలు, అధ్యయనాల్లో వెల్లడైంది. నితీశ్‌కుమార్ తరచూ కూటమి మారడం, బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతుండడం గత కొద్ది కాలం నుంచి

# బిహార్ ఎన్నికల పైనే!

**అయోధ్యలో రామమందిర నిర్మాణం దగ్గర నుంచి ఇటీవలి పాకిస్థాన్ మీద దాడి వరకూ జరిగిన అనేక పరిణామాల ప్రభావం ఆ ఎన్నికలపై ఉంటుందని జాతీయ పత్రికలు, స్థానిక పత్రికలు, ప్రచార, ప్రసార సాధనాలు అంచనాలు వేస్తున్నాయి.**



తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

అడుగడుగునా అనుమానాలు, నితీశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పడిన ఇండీ కూటమి క్రమంగా ఛిన్నాభిన్నమైపోవడం, ఆ కూటమిలో ఆయన అగ్ర నాయకత్వాన్ని చేపట్టడానికి, ప్రధాని కాగల అవకాశాలను మెరుగు పరచుకోవడానికి అవకాశాలు లేకపోవడం వంటి కారణాల వల్ల ఆయన కూటమి నుంచి బయటపడి, బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏతో చేతులు కలిపారు.

అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్ తదితరులు నితీశ్ ఆకాంక్షలకు అడ్డుకట్ట వేయడంతో ఆయన ఈ కూటమి నుంచి ముందుగానే బయటపడ్డారు. అది ఇండీ కూటమికి నష్టం కాగా, ఎన్‌డీఏలో చేరిక బీజేపీకి రాజకీయంగా బాగా అనుకూలంగా మారింది. జీవిక పథకం కింద నితీశ్ ప్రభుత్వం పంచాయతీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల ఆయనకు మహిళా ఓటు బ్యాంకు ఏర్పడింది. ఆయన ఇదివరకు ఓబీసీలను, బీసీలను, అల్పసంఖ్యాక వర్గాలను వీలైనంతగా కూడగట్టుకున్నారు.

దాదాపు మూడు దశాబ్దాల పాటు ఓటింగ్ శాతంలో 50 శాతం కంటే తక్కువగా ఉన్న బిహార్‌లో గత రెండు మూడు ఎన్నికల నుంచి ఓటింగ్ 10 శాతం చొప్పున పెరగడం ప్రారంభించింది. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఆ రాష్ట్రంలో ఓటింగ్ శాతం 68 శాతానికి పైగా ఉంది. ఎన్నికల ముందు కొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలు జరిపే సర్వేల్లో ఇండీ కూటమి కంటే ఎన్‌డీఏకు కొద్దిగా అనుకూలత పెరిగింది కానీ నితీశ్‌కుమార్ పార్టీకి మాత్రం సుమారు 16 శాతం మంది ఓటర్లు దూరమయ్యే అవకాశాలు కనిపించాయి. రాష్ట్రంలో మద్యం వ్యాపారం విజృంభించడం, సారా అక్రమ వ్యాపారం కూడా వెల్లువెత్తడం, అవినీతి పెరగడం, పేదల అభ్యున్నతికి ఉద్దేశించిన పథకాలేవీ సరిగ్గా అమలు జరగకపోవడం వంటివి ఇప్పుడు నితీశ్‌కుమార్ ప్రభుత్వాన్ని చుట్టుముడుతున్నాయి. ఎన్నికల సర్వేల ప్రకారం, కేంద్ర పథకాల అమలు జరుగుతుండడం, అయోధ్య రామమందిర నిర్మాణం, ఉగ్రవాదులపై దాడులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బిహారీలకు ప్రాధాన్యం పెరగడం వంటివి బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయి.

రాష్ట్రంలో ఇండీ కూటమి పెద్దగా వృద్ధి చెందలేదు కానీ, లాలూప్రసాద్ నాయకత్వంలోని రాష్ట్రీయ జనతాదళ్, కమ్యూనిస్టు పార్టీలతో కుదిరిన పొత్తుతో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ గట్టి కృషి చేస్తోంది. వాస్తవానికి ఇక్కడ పొత్తుకు 40 లోక్‌సభ, 243 శాసనసభ స్థానాల్లో పెద్దగా ఫలితాలు లభించలేదు.

కాంగ్రెస్ పరిస్థితి ఆయేటికాయేడు దిగజారి పోతోందే తప్ప పుంజుకుంటున్న పరిస్థితి కనిపించడం లేదు. చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని లోక్ జనశక్తి(ఎల్‌జే) పార్టీకి ఉన్నంత బలం కూడా ఆ పార్టీకి లేదని సర్వేల్లో కూడా తేలింది. ప్రస్తుతం ఎన్‌డీఏ కూటమిలోని ఎల్‌జే ప్రాభవం, ప్రాధాన్యం ఈసారి శాసనసభ ఎన్నికల్లో బాగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఈసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తానే పోటీ చేయాలని చిరాగ్ పాశ్వాన్ ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఆకాంక్ష వ్యక్తం చేశారు. విచిత్రంగా అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వంలోని మజ్లిస్ పార్టీ కూడా బిహార్ శాసనసభ ఎన్నికల్లో అయిదు స్థానాలను గెలుచుకుంది.

మారుతున్న సమీకరణాల మేరకు రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల పొత్తుకు చాలా కాలంగా ఓబీసీలు, బీసీలు, ముస్లిం మద్దతు లభిస్తోంది. అయితే, ఈ పొత్తుకు చాలా ఏళ్లుగా తాము మద్దతునిస్తున్నప్పటికీ తమకు ఒరుగుతున్నదేమీ లేదని ఆ వర్గాల నాయకులు బహిరంగంగానే విమర్శలు, ఆరోపణలు సాగిస్తున్నాయి. ఈ వర్గాల మద్దతును కూడగట్టుకునే ఉద్దేశంతో ఈ మూడు పార్టీలు కలిసి మళ్లీ మండల్ తరహా ఉద్యమాలు చేపట్టాలనే ఉద్దేశంతో ఉన్నాయి.

నితీశ్‌కుమార్ ప్రభుత్వం చేపట్టిన కులగణన వివిధ వర్గాల మధ్య వైరాలు, వైషమ్యాలను సృష్టించడం తప్ప దానివల్ల ఆశించిన ప్రయోజనం కలగలేదు. ఇలా ఉండగా, రాష్ట్రంలో ఓటర్ల జాబితాలను పునఃపరిశీలించాలని ప్రధాన ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవడం సంచలనం సృష్టించింది. తమకు అనుకూలమైన ఓటర్లను జాబితాల్లోంచి తొలగించి, రాజకీయంగా లబ్ధి పొందాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భావిస్తున్నట్టు రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించాయి.

రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న సందర్భంగా ఓటర్ల జాబితాలను పునఃపరిశీలించడం సర్వ సాధారణ విషయమేనని ఎన్నికల కమిషన్ వాదిస్తోంది. ఈ వివాదం సుప్రీంకోర్టు వరకూ వెళ్లడంతో, ఓటర్ల జాబితాలను పునఃపరిశీలించాలన్న ఎన్నికల కమిషన్ నిర్ణయానికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆధార కార్డును, ఓటర్ల గుర్తింపు కార్డును, బర్త్ సర్టిఫికేట్ ను, ఇతర గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితాలను ఖరారు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో కూడా ఎన్‌డీఏ గెలిచే అవకాశం ఉందని, అందులోనూ బీజేపీ బలం పుంజుకునే అవకాశం ఉందని, ఇండియా టుడే సహా వివిధ సంస్థలు జరిపిన సర్వేల్లో తేలిపోవడంతో ఎన్నికల నాటికి ప్రతిపక్ష కూటమి మరిన్ని సమస్యలు, సవాళ్లు, సంక్షోభాలు సృష్టించే అవకాశం లేకపోలేదు. ఇందుకు నాందిగా కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు ఇప్పటికే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల మీద విమర్శలు సాగించడం, అనుమానాలు వ్యక్తం చేయడం మొదలైపోయింది.



**జి.రాజశుక**
**సీనియర్ జర్నలిస్ట్**

# లోకమాన్య తిలక్ హిందూరాష్ట్ర సాక్షాత్కారం



శివాజీ స్థాపించిన స్వరాజ్య పతన శిథిలాలపై బ్రిటిష్ ఆధిపత్యం బలపడింది. 1857 స్వాతంత్ర్య సమరం నిష్ఫలమైంది; విభిన్న విప్లవోద్యమాలు, క్రాంతికారీ ప్రయత్నాలు, పరదేశ ప్రభుత్వపు పునాదులను కదలించలేకపోయినట్లు కనిపించింది. ప్రఖ్యాతులైన ఆలోచనాపరులు కొందరు ఈ విదేశీశక్తితో మైత్రితో మెలగడం, నమ్రతతో విజ్ఞప్తులు పంపుకొని ఎక్కువ అధికారాలను పొందడానికి, విదేశీ పరిపాలనను కొనసాగించడానికి ప్రయత్నించడం – వేరే మాటల్లో ఈ దేశంలో విదేశీ ప్రభుత్వానికి బలం చేకూర్చే ప్రయత్నంలో నిమగ్నులై ఉన్నారు. దేశం అనే దేహంలో బానిసత్వపు విషం బాగా వ్యాపించడం మొదలయింది. ఆత్మ గౌరవం, అభిమానం నశించి, సరళీయమైన ఆలోచనలు, ఆచారాలు, జీవన ప్రణాళిక, రాజ్యవ్యవస్థ, సమాజ సరళిని అమలు చేయడమే కాకుండా వారి క్రీస్తు ఉపాసన పంథాను స్వీకరించడం సైతం సగర్వంగా భావించడం కూడా ప్రారంభించారు. మనదైన ప్రతి దాని విషయంలోను ఒక ఈసడింపు భావన ఎక్కువ కాజొచ్చింది. ఇక – పురాతన పరంపరను అనుసరించుకొని ఉన్నవారిలో అంధ విశ్వాసాలు, పూర్వాచారుల సద్బోధనల నుండి పొందిన కొన్ని వికృత సంస్కారాలు, వేదవేదాంతాది చైతన్య కారకమైన జ్ఞాన సంపత్తి విషయంలో అజ్ఞానం, జ్ఞానానికి సంబంధించి విపరీత ధోరణులు, నిష్క్రియాత్వం, పిరికితనం– మొదలైనవాటి ఫలితంగా, "నా విష్ణుః పృథివీపతిఃవ' అనే శుద్ధమైన, ఆర్యోక్తికి వికృతార్థాలు కల్పించి శరణాగత భావనతో ఆ పరదేశీరాజులే మన పాలిటి అపర విష్ణువులనే గర్వనీయమైన ధోరణి ఎక్కువైంది. క్లుప్తంలో– ప్రతి వారిలోను అస్తిత్వ భావన మటుమాయమైన భీషణ పరిస్థితి దాపురించింది. ఈ భయంకర అంధకారం లోను, తమోమయ జీవనంలో ఆశాకిరణమనేది కనిపించకుండా పోయింది. సర్వనాశనం అనివార్య మనిపించే అట్టి స్థితిలో, భారత పరంపరకు అనుగుణంగా ఒక మహత్తర తేజస్సు మానవ రూపంలో అవతరించింది. ఈ మహత్తర తేజస్స్వరూపమే లోకమాన్య బాలగంగాధర తిలక్.

**కర్తవ్య నిర్వహణ**

మహాగంభీరమైన విషయాలను సైతం సునాయాసంగా యోచించగల మెరుపు వంటి చురుకైన బుద్ధిబలం తిలక్ వారసత్వం. సహజంగా జ్ఞానార్జనాభిలాషి, జ్ఞాన వితరణాభిలాషి అయి, జాతి ప్రధాన సమస్యను గుర్తించి తన సహజ అభిలాషలకు విముఖులై, కఠోరము కష్టనిష్ఠురములతో కూడిన రాష్ట్రోత్థాన వ్రతాన్ని స్వీకరించారు. పారతంత్ర్యంలో పడి ఉల్లాసంతో దొర్లాడుతూ, పరదాస్యంలోనే భోగం ఉందనీ, ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపించుకోవడంలో మన జీవిత సార్థకత, దేశసేవ అంతా ఇమిడి ఉందనీ భావిస్తున్న సమాజాన్ని నిద్రలేపి, విదేశీయులతో పోరాడుతూనే నిజాయితీ, నిర్భయతల కూడిన దేశ నిర్మాణం కోసం సర్వస్వం అర్పించగల సాహస ప్రవృత్తినీ, నెలకొల్పే మహత్తర కార్యాభారాన్నీ లోకమాన్యుడు తమపై వేసుకున్నారు. "స్వరాజ్యము నా జన్మహక్కు"ని ఘన గంభీర గర్జన చేసి, పారతంత్ర్యంలో దొర్లాడుతున్న దేశీయులు స్వరాజ్యసాధన విషయమై తమపై ఉన్న మహత్తర బాధ్యతను గూర్చి తీవ్రంగా ఆలోచించేలా చేశారు.

'సురాజ్యము కన్న స్వరాజ్యమే శ్రేష్ఠమైనది', 'స్వాతంత్ర్యమువల్ల లభించిన గంజియైనను పరతంత్రమువల్ల లభించిన పంచభక్ష్య పరమాన్న ములకన్న శ్రేష్ఠమైనద'ను తేజస్వీ మహామంత్రాన్ని ఉద్బోధించారు.

ప్రజల ముందు స్వరాజ్యాశయాన్ని ప్రతిపాదించినవారు తిలక్‌కు పూర్వం కూడా ఉన్నారు. దాదాభాయ్ నౌరోజీ వంటి వారు ఇదే ఉద్ఘాటించారు. వారి పంథా, తిలక్ సమకాలీనుల పంథా వేరు అయినప్పటికీ ఆశయం మాత్రం ఒకటే. అయితే తిలక్ అతివాద జాతీయ పోరాట మార్గం స్వీకరించడంలోనే ఆయన అసాధారణత, విశిష్టత ఉన్నదా? అనే ప్రశ్న వస్తుంది. సాయుధ విప్లవ పంథాతో పోల్చిచూస్తే ఈయన మార్గం ఎంతో మందమైనదవుతుంది. మరి అలాంటప్పుడు ఆయనకు అసామాన్యుడనడానికి కారణమేమిటి?

**అసామాన్యత వైశిష్ట్యం**

స్వరాజ్యం, స్వరాష్ట్రం మొదలైన విషయాల్లో ఆనాటి పెద్ద, చిన్న నాయకులందరిలోనూ వ్యాపించి ఉన్న 'అపూర్వ', అయోమయ అభిప్రాయాలతో నిండిన వాతావరణంలో తిలక్ సుస్పష్టంగా భారతీయ రాష్ట్ర నిర్దుష్ట స్వరూపాన్ని చూపించడంలో పైప్రశ్నలకు జవాబు ఉన్నది. ''అంతకుపూర్వం మనకు జాతీయజీవనం లేదు; మన దేశ ఏకత్వం మన హృదయాల మీద ముద్రించి ఉండలేదు; అనేక విభేదాలతో నిండి ఛిన్నాభిన్నమై ఉన్న మన సమాజం ఎప్పుడూ ఐక్యంగాను, అఖండంగాను ఉండలేదు; మన సమాజమే కాకుండా ఈ దేశంలో ఇదే బ్రిటిష్ పాలనలో నివసిస్తూ ఉన్న ముస్లిం, క్రైస్తవ, పార్శీ వంటి విభిన్న పంథీయాలతో మనకు సామాన్య అవసరాలున్నాయి. మన ఆకాంక్షలొకటే, కనుక మనమంతా ఒకే కొత్తజాతిగా రూపొందాం; ఆసేతు శీతనగమూ బ్రిటిష్‌వారు తమ పరిపాలనను నెలకొల్పిన తర్వాతనే మొదటిసారిగా మనం ఒక జాతిగా రూపొందాం. వివిధ జాతులతో ఒక ఖండంవలెనున్న ఈ దేశం బ్రిటిష్‌వారి క్రిందకు వచ్చిన తర్వాతనే మొదటిసారిగా మనలో ఐక్యభావన ఉద్భవించింది. విభిన్న భాషలు, విభిన్న పంథాలు, చిన్న చిన్న ప్రాదేశిక రాజ్యాలతో ఉన్నందువల్ల మనది కూడా యూరపు వలెనే బహుళజాతీయ జీవనం. దీని నుండి మొదటిసారిగా 'మనం మన జాతి' అనే భావన కల్గిందంటే అది బ్రిటిష్‌వారంటే మనకున్న వ్యతిరేకత వలన ఉద్భవించిందే".

ఇవి ఆనాడు ప్రబలంగా ఉన్న అభిప్రాయాలు. జాతీయ భావన అనేది ప్రాదేశిక, రాజకీయ, ఆర్థిక విషయాలకు మాత్రమే సంబంధించినదనే పాశ్చాత్య రాజకీయ అభిప్రాయాలవల్ల ఏర్పడిన తప్పుడు భావాలతో వారు (ఆనాటి ప్రజలు) ప్రాదేశిక

జాతీయతను నిర్మించ నిశ్చయించారు. ఈ భావనల దృష్టిలో మనకు రాష్ట్రీయ పరంపర, ధర్మం, సంస్కృతి, తత్వజ్ఞానాదులు లేవుకదా? కొత్తగా ఏర్పడుతున్న జాతిలో మరి సంఘర్షణలను నివారించేందుకు ధర్మరహిత రాష్ట్ర, భాష, సమ్మిళిత సంస్కృతి, ఇత్యాది తప్పుడు భావాలు పాదకొనడం మొదలయింది. మన ప్రాచీన, శాస్త్ర, ధర్మం, తత్వజ్ఞాన యుక్త రాష్ట్ర జీవనాలను కాదని, సహజంగా మనదైన దీనికి విరుద్ధమైన కొత్త జాతీయతను దీనిలో సృష్టించాలనే వెర్రిని అవలంబించడంవల్ల నిజమైన దేశభక్తిని, రాష్ట్రభక్తిని కల్గించడం దాదాపు అసాధ్యమైపోయింది. ఈ పరిస్థితిలో రాష్ట్రోద్ధారణ, అందుకై సర్వస్వార్పణము చేయాలని, అందుకు ఎన్ని కష్టాలైనా పడేందుకు సిద్ధం కావాలనే భావాన్ని వ్యక్తులలో కలుగజేయడం కూడా దాదాపు అసాధ్యమైపోయింది.

హిందూ రాష్ట్ర మహదాశయం

ఈ దురవస్థ నుండి రాష్ట్రాన్ని రక్షించేందుకే లోకమాన్యుడు, ఒకసారి సూటిగాను, మరొకసారి పరోక్షపదాల్లోను విశుద్ధ హిందూ రాష్ట్ర భావాన్ని ప్రబోధించి, అయోమయ స్థితిలో ఉన్న కొత్త విద్యావంతులకు (ఇంగ్లీషు విద్యావంతులకు) సరియైన మార్గాన్ని చూపారు. రాష్ట్ర జ్ఞానానికి సంబంధించి అయోమయ భావాలున్నదీ ఈ వర్గానికే; సమాజంలో ఒక విధమైన ప్రాముఖ్యత ఉన్నదీ ఈ వర్గానికే. వీరు ప్రజలకు నాయకులు కావడానికి ఇంగ్లీషువారి కుటిలనీతి ముఖ్య కారణం; పూర్వాచార పరాయణులు సంకుచితులుగాను, అకర్మణ్యులుగాను, ఉపేక్షా భావనాపరులుగాను ఉండడం కూడా కొంత కారణమే- నాయకత్వాన్ని చేతుల్లో ఉంచుకున్న ఈ ఆంగ్ల విద్యావిభూషితుల అయోమయ భావాలను తొలగించడం అవసరం. అందుకుగాను జన బాహుళ్యంలో గణేశ మహోత్సవాలు, శివాజీ జన్మదినోత్సవాలు ప్రారంభించి మన ప్రాచీన జీవనగంగా ప్రవాహాన్ని ఇటీవల శివాజీ రూపంలో దర్శనమిచ్చిన జీవన గంగతో కలిపి, భారతీయ రాష్ట్ర పునరుద్ధరణ అంటే హైందవ రాజకీయ, సాంఘిక, ఆర్థిక, ధార్మికాది సర్వరంగాల్లోనూ సర్వాంగీణ ఉన్నతిని సాధించడమేననే దృఢమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. కేవలం వివరణ, వ్యాఖ్యానాలతో కొందరు సంతృప్తి చెందకపోవచ్చు; అందువల్ల ఆయన తన ఉపన్యాసాలలోను, రచనలలోనూ అసందిగ్ధంగా హిందూ రాష్ట్ర పదాన్ని ఉపయోగించి, ఎలాంటి అసమానానికి, సందిగ్ధతకు తావు లేకుండా చేశారు.





గురూజీ

**విద్యావంతుల భ్రమలు : వాటి దుష్పరిణామాలు**

కాని ఆయన స్వల్పకాలమే జీవించి ఉన్నందున 'ఒక సంవత్సరములో స్వరాజ్యం' ఇత్యాది మోహాత్మకములు, నిరాధారములైన నినాదాలతో మోసపోలేదు. హిందూ ముస్లిం ఐక్యత లేనిదే స్వరాజ్యం సంపాదించలేదను తప్పుడు భావాజాలను ఏర్పరచుకొనలేదు. హిందూ ముస్లిం ఐక్యత అనే మృగతృష్ణ వెంటబడి ఈ నవ విద్యావంత వర్గం భ్రమా సాగరంలో ఏ విధంగా మునకలు వేస్తోందీ చూచాయగా చూచినవారికి సైతం కనబడుతుంది. ఈ అయోమయ స్థితివల్ల అమలు జరిగిన అవమానకరమైన దేశ విభజన; కాశ్మీర్ విభజన, (ప్రధానమంత్రి పండిత నెహ్రూ ప్రకటనలను బట్టి ప్రస్తుతంలో ఈ విభజన శాశ్వతమే ననిపిస్తుంది); లక్షలాది దేశీయులు నిర్వాసులు కావడం; వారి కష్టాలు; అస్సాం, ఝార్‌ఖండ్, తిరువాన్కూరు, మలబార్, కొచ్చిన్‌లలో తలెత్తుతున్న తిరుగుబాటు ధోరణులు; నిరంతరంగా ఎక్కువవుతున్న "స్వతంత్రస్థాన్" కోర్కెలు; ఇత్యాది అసంఖ్యాకములైన విచారకర సంఘటనలు జరగడం; నే (నా) టి ప్రభుత్వం, వారి కాంగ్రెసు పక్షం ఇంకా అనేకములైన లజ్జాకర శరణాగత ప్రణాళికలను తయారుచేయడం మొదలుగా గల బాధాకరమైన పరిస్థితి రావడం, ఇంకా రానుండడం- ఇదీ ప్రతి నిజమైన దేశ భక్తుడూ చూడగలిగినది.

**లోకమాన్యుని దూరదృష్టి**

ఈ అయోమయత్వపు అనర్థ ఫలితాలను మొగ్గలోనే త్రుంచివేసేందుకు వాటి బీజాలను సైతం నాశనం చేసేందుకు, తిలక్ హిందూ రాష్ట్ర ఇతిహాసానికి సంబంధించిన పునీత సత్య సిద్ధాంతాలను నొక్కి వక్కాణించడంలో ఆయన దూరదృష్టిని గుర్తించవచ్చు. వారి సుదీర్ఘ కారాగారవాసం, ఆ సమయంలో జరిగిన అనేక కుట్రలు, ముస్లింలను స్వతంత్ర శక్తిగా నిర్మించేందుకు బ్రిటిష్‌వారు, వారిచేతి కీలుబొమ్మలు అవలంబించిన కుటిలవైఖరి – ఇత్యాది చేతిలోలేని అనేక కారణాలవల్ల వారి రాష్ట్ర సత్య స్వరూపావిష్కరణ కార్యక్రమం దేశమంతా విస్తరించలేకపోయింది. తదనంతరం కూడా తగినంత ఉత్సాహంతోను తత్వనిష్ఠతోనూ ఎవరూ ముందుకు రాలేకపోయారు. అందువల్ల నేడు మనం ప్రస్తుత దురవస్థను, ఇందులో ఉద్భవించిన సిద్ధాంత సంఘర్షాదులను అనుభవించవలసి వచ్చింది.

**– 27.07.1956 జాగృతి వారపత్రిక నుండి**

**(కొన్ని భాగాలు)**



# కార్గిల్ కదనర
# యుద్ధం నేర్పిన

**కార్గిల్ యుద్ధం.. ఈ పేరు వినగానే ప్రతి భారతీయుని హృదయం విజయగర్వంతో ఉప్పొంగుతుంది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలని పాకిస్తాన్ కన్న కలలను కల్లగానే మిగిల్చిన యుద్ధం అది. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ శత్రుసైన్యాన్ని తరిమికొట్టిన భారత సైన్యం వీర పరాక్రమానికి ప్రతీకగా నిలిచిన పోరాటమది. మంచుకొండల్లో 60 రోజుల పాటు సాగిన ఆ యుద్ధం శత్రుదేశం కుటిల బుద్ధికి గట్టి జవాబు ఇచ్చింది. భారత సైన్యం సత్తాను ప్రపంచానికి చాటింది. జులై 26 కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా శత్రువులతో పోరాడి అమరులైన వీర సైనికులను స్మరించుకుంటూ నివాళులర్పిద్దాం.**

మే 3, 1999న పాకిస్తాన్‌కు చెందిన 6 నార్తర్న్ లైట్ ఇన్ఫాంట్రీ సైనికులు ముజాహిద్దీన్‌ల ముసుగులో భారత సరిహద్దు దాటి 8 కి.మీ.లు లోనికి చొర బడ్డారు. ఆఫ్ఘన్ కిరాయి మూకల సహాయంతో ఈ ఎత్తైన పోస్ట్‌లను ఆక్రమించుకున్నారు. శ్రీనగర్ నుంచి లేహ్‌ను వేరుచేయడం ద్వారా వాస్తవాధీన రేఖ రూపురేఖలను మార్చాలన్నది వారి లక్ష్యం. పాకిస్తాన్ సాధారణంగా సరిహద్దుల వెంట తరచూ కాల్పులు జరుపుతూనే ఉంటుంది, ఇందుకు దీటుగా భారత సైన్యం ఎదురు కాల్పుల ద్వారా సమాధానం ఇస్తుంది. ఈ కాల్పుల చాటునే చొరబాటుదార్లు పెద్ద సంఖ్యలో ప్రవేశించారు. పాక్ కాల్పుల్లో భారత గస్తీ దళానికి చెందిన ఓ జవాను మరణించాడు.

ఆ మర్నాడు లద్దాక్‌లోని గార్కల్ గ్రామానికి చెందిన తాషీనామ్ గ్యాల్ అనే బౌద్ధ పశువుల కాపరికి చెందిన యాక్ (జడల బర్రె) తప్పిపోయింది. దాన్ని వెతుక్కుంటూ సరిహద్దులకు వెళ్లాడు. తాషీనామ్ గ్యాల్ సరిహద్దుకు దూరం నుంచి బైనాక్యులర్ ద్వారా చూస్తే అనుమానిత వ్యక్తులు కనిపించారు. వారు తన యాక్‌ను చంపేసి తిన్నారని గ్రహించాడు. వెంటనే భారత గస్తీ దళాలకు సమాచారాన్ని అందించారు. భారత సైన్యం మొదట సమస్య తీవ్రతను గ్రహించలేకపోయింది. చొరబాటుదార్లు చాలా తక్కువ సంఖ్యలో ఉంటారని తేలికగానే ఖాళీ చేయించవచ్చని భావించింది. ఈ ప్రాంతంలో శీతాకాలం రాగానే వాతావరణం బాగా చల్లగా ఉండటం వల్ల ఇరు దేశాల సైన్యాలు కొన్ని సైనిక స్థావరాలను వదిలి వెనక్కి వెళ్తాయి. వాతావరణం అనుకూలిస్తే తిరిగి వారి వారి స్థానాలకి వెళ్లి గస్తీ నిర్వహిస్తారు. మే 5వ తేదీన మన సైన్యం కెప్టెన్ సౌరభ్ కాలియా నాయకత్వంలో ఐదుగురు సైనికుల గస్తీ దళాన్ని అక్కడికి పంపించింది. పాక్ సైన్యం వీరిని పట్టుకొని చిత్ర హింసలు పెట్టి చంపింది.

అదే సమయంలో పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ముషారఫ్, లెఫ్టినెంట్ జనరల్ అజీజ్‌లు కార్గిల్ ప్రాంతంలోని సైనికుల గురించి మాట్లాడుకున్న ఆడియో టేపులను భారత సైన్యం ఛేదించింది. ద్రాస్, కక్సార్, ముషో సెక్టార్లలో చొరబాట్లు జరిగాయని గ్రహించింది. ఈలోగా మే 9న పాకిస్తాన్ సైన్యం చేసిన శతఘ్ని దాడిలో కార్గిల్ ఆయుధాగారం ధ్వంస మైంది. పరిస్థితి తీవ్రత అర్థమైపోయింది. కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించింది పాకిస్తాన్ సైన్యమేనని స్పష్టమైంది.

**ఆపరేషన్ విజయ్ ప్రారంభం**

మన సైనికులపై పాకిస్తాన్ దాడికి పాల్పడ్డారన్న వార్త దావానలంలా వ్యాపించింది. చిన్న చిన్న ఘర్షణలు సరిహద్దుల్లో సర్వసాధారణమైనా ఈ సంఘటన రెండు దేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. పాకిస్తాన్ మోసం, క్రూరత్వంపట్ల సర్వత్రా నిరసన వ్యక్తమైంది.

పాకిస్తాన్ చొరబాట్లకు దీటైన బుద్ధి చెప్పడమే లక్ష్యంగా భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' పేరుతో పోరాటం మొదలు పెట్టింది. పెద్ద సంఖ్యల్లో సైనికుల్ని కార్గిల్‌కు తరలించింది. కీలకమైన జాతీయ రహదారి-1డి పాక్ శతఘ్ను దాడికి గురయ్యే పరిధిలో ఉండటంతో సైన్యాన్ని, ఆయుధాలను తరలించడం చాలా క్లిష్టమైపోయింది. చాలా ఎత్తైన ప్రదేశం కావడంతో విమానాల ద్వారా సామాగ్రిని చేరవేయడం కూడా కష్టమైపోయింది. శత్రువుల దగ్గర ఆయుధాలు, గ్రనేడ్లు మాత్రమే కాక ఫిరంగులు, శతఘ్నులు, యుద్ధవిమానాలని కూల్చివేసే తుపాకులు ఉన్నాయి. మానవ రహిత విమానాలు, అమెరికా సమకూర్చిన ఫైర్ ఫైండర్ రాడార్‌ల ద్వారా పాకిస్తాన్ పర్యవేక్షణ కొనసాగించింది . చాలా చోట్ల మందు పాతరలు అమర్చారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జూన్ రెండో వారానికి గాని భారత్ పట్టు సాధించలేకపోయింది.

**ఆపరేషన్ సఫేద్ సాగర్**

మే 26న భారత వాయుసేన 'ఆపరేషన్ సఫేద్ సాగర్'పేరుతో దాడులు మొదలు పెట్టింది. మిరాజ్ 2000 ఫైటర్ జెట్‌ల సహాయంతో వైమానికదళం శత్రుసైన్యంపై లేసర్ గైడెడ్ బాంబుల వర్షం కురిపించి కొన్ని స్థావరాలను నేలమట్టం చేసింది.

**టోలోలింగ్ స్వాధీనం**

ద్రాస్ సెక్టార్‌లో ఎన్‌హెచ్ 1డీ చేరువలో ఉన్న పర్వత శిఖరాలను స్వాధీన పర్చుకోవడం మొదటి ప్రాధాన్యతగా భావించింది భారత సైన్యం. జూన్ 6 న భారత సైన్యం





# ...ంగ విజయం..
# ...పాఠాలు..!

పెద్ద ఎత్తున దాడులు మొదలుపెట్టింది. జూన్ 9న బటాలిక్ సెక్టారులో రెండు కీలక స్థావరాలను తిరిగి స్వాధీన పరచుకుంది.

సముద్ర మట్టానికి 16 వేల అడుగుల ఎత్తులో ఉన్న టోలోలింగ్ పర్వత శిఖరాన్ని స్వాధీనం చేసుకోవడానికి భారత సైన్యం 110 డిగ్రీల చలిగాలుల మధ్య పోరాటం సాగించాల్సి వచ్చింది. కర్నల్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో సైన్యాన్ని అర్జున్, భీమ, అభిమన్యు అని మూడు భాగాలుగా చేసి త్రిముఖ వ్యూహం పన్ని జూన్ 14, 1999న టోలోలింగ్‌ను స్వాధీనం చేసుకొని జాతీయ జెండా ఎగుర వేశారు.

**టైగర్ హిల్స్ పోరాటం**

టోలోలింగ్ గెలుపుతో సైన్యంలో ఆత్మ స్థైర్యం పెరిగింది. ఇక్కడి నుంచి లడక్ మార్గం జాతీయ రహదారి 1డిలో దాదాపు 20 కిలోమీటర్ల పరిధి వరకు భారత్ అధీనంలోకి వచ్చింది. ఆ తర్వాత శత్రువులను నియంత్రణ రేఖ అవతలకి తరిమికొట్టడం మీద దృష్టి పెట్టింది. యుద్ధం ముగిసే వరకు శతఘ్నులతో దాడులు కొనసాగాయి. తర్వాత టైగర్ హిల్స్ మీద దృష్టి పెట్టింది. జూన్ 29న భారత సైన్యం టైగర్ హిల్ సమీపంలోని పాయింట్ 5060, పాయింట్ 5100 అనే రెండు కీలక స్థావరాలను స్వాధీన పరచుకుంది. జూలై 2న మన సైన్యం యుద్ధ క్షేత్రంలో త్రిముఖ దాడిని మొదలుపెట్టింది.

టైగర్ హిల్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి భారత సైన్యం చాలా కష్టపడింది. నిట్టనిలువుగా ఉన్న కొండను ఎక్కి సుబేదార్ యోగేంద్ర సింగ్ యాదవ్ ప్రాణాలకు తెగించి శత్రు స్థావరాలపై గ్రెనైడ్ విసిరి ధ్వంసం చేశాడు. శరీరంలో బుల్లెట్లు దిగుతున్నా, రక్తం ఏరులై పారుతున్నా లెక్కచేయక శత్రు సైనికులకు చుక్కలు చూపించాడు.

జూలై 4న దాదాపు11 గంటల పోరు తరువాత భారత సైన్యం టైగర్ హిల్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంది. జూలై 5న ద్రాస్ సెక్టార్ పై పూర్తి నియంత్రణ సాధించింది. జూలై 7న బటాలిక్ సెక్టారులోని జుబర్ హైట్స్‌ను స్వాధీనం చేసుకుంది. సముద్ర మట్టానికి 17 వేల అడుగుల ఎత్తులో ఉన్న పాయింట్ 5140 ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి జరిగిన యుద్ధానికి లెఫ్టినెంట్ కర్నల్ యోగేష్ కుమార్ జోషి నాయకత్వం వహించారు. సైన్యాన్ని రెండు భాగాలుగా చేసి ఒక దానికి లెఫ్టినెంట్ సంజీవ్ సింగ్, మరొక దానికి లెఫ్టినెంట్ విక్రం బాత్ర నాయకత్వం వహించారు. ఇద్దరూ విజయం సాధించి పాయింట్ 5140ని స్వాధీన పరచుకున్నారు. ఆ తర్వాత జూలై 8న కెప్టెన్ విక్రం బత్రా, కెప్టెన్ అనుజ్ నయ్యర్ ఆధ్వర్యంలో సైన్యం పాయింట్ 4875 స్వాధీనానికై బయల్దేరింది. మూడు రోజుల భీకర యుద్ధం అనంతరం జూలై 11న ఆ ప్రాంతం మన వశమైంది. బటాలిక్ లోని కీలక శిఖరాలను భారత సైన్యం స్వాధీన పరచుకోవడంతో పాకిస్తాన్ వెనక్కి వెళ్లడం మొదలైంది.

**కార్గిల్ విజయ్ దివస్**

జూలై 14న ఆపరేషన్ విజయ్ విజయవంత మైందని భారత ప్రధాని వాజపేయి ప్రకటించారు. జూలై 26న కార్గిల్ యుద్ధం అధికారికంగా ముగిసింది. పాకిస్తాన్ చొరబాటుదారులను పూర్తిగా వెళ్లగొట్టామని భారత సైన్యం ప్రకటించింది. దాదాపు రెండు నెలల 20 రోజుల తర్వాత పాక్ సైన్యం పూర్తిగా వెనక్కి తగ్గింది.. ఈ యుద్ధంలో భారత సైన్యం దాదాపు 130 స్థావరాలను తిరిగి స్వాధీనం చేసుకుంది.

ఈ విజయ సాధనలో 527మంది సైనికులు బలిదానం చేశారు. 1,363 మంది గాయపడ్డారు. సైన్యానికి అవసరమైన ఆయుధ, ఆహార సరఫరా అందించిన 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 150మంది గాయపడ్డారు.

పాక్ సైనికులు దాదాపు 12 వందలకు పైగా మరణించి, అంతకు మూడింతల మంది గాయ పడినా, ఈ లెక్కలను అధికారికంగా గుర్తించలేదు.

**కార్గిల్ యుద్ధం నేర్పిన పాఠాలు**

యుద్ధంలో ఆధునిక సాంకేతికత, ముఖ్యంగా వాయుసేన వినియోగం ప్రాముఖ్యతను కార్గిల్ యుద్ధం రుజువు చేసింది. మెరుగైన గూఢచర్య వ్యవస్థలు, అత్యాధునిక ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు అవసరమని కార్గిల్ యుద్ధం నేర్పింది. అణ్వాయు ధాలు కలిగి ఉండటం వలన పూర్తి స్థాయి యుద్ధం జరగకుండా నిరోధించవచ్చని కార్గిల్ యుద్ధం సూచించింది. ప్రపంచ వేదికపై పాకిస్తాన్ ఒంటరిగా మారడానికి యుద్ధం ఒక కారణమైంది.

కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత సైనికులలో 75 శాతానికి పైగా శత్రువు శతఘ్ని కాల్పుల బారిన పడినవారే. శతఘ్నులను గుర్తించే రాడార్లు అవసరమంటూ భారత సైన్యం 1994న కోరింది. పాకిస్తాన్ వద్ద ఆ రాడార్లు 1999 కంటే ఎంతో ముందునుంచే ఉన్నాయి. ఆ రాడార్లు భారత సైన్యం వద్ద కార్గిల్ యుద్ధ సమయంలో ఉండి ఉన్నట్లయితే భారత్ మరణాలను తగ్గించుకోవటమే కాకుండా శత్రువును మరింతగా దెబ్బతీయగలిగి ఉండేది.

భారత సైన్యానికి పాకిస్తాన్ సైన్యానికి సరఫరా చేసిన వాటికంటే మెరుగైన శతఘ్ని గుర్తింపు రాడార్లను సరఫరా చేయటానికి అమెరికా 1997లోనే అంగీక రించినప్పటికీ ఆ సంబంధిత ఫైలు భారత రక్షణ మంత్రిత్వ శాఖలో అధికారుల నిరాసక్తత కారణంగా పెండింగ్ ఫైళ్లలో ఒకటిగా మిగిలిపోయింది.

ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు త్రివిధ



దళాల మధ్య సంపూర్ణ సమన్వయం అవసరమని కార్గిల్ యుద్ధ అనుభవం నొక్కి చెపుతోంది. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ నియామకం అవసరమని కార్గిల్ సమీక్షా సంఘం సిఫార్సు చేసినా మోదీ ప్రభుత్వం వచ్చిన తరువాతగానీ ఆ నియామకం అమలులోకి రాలేదు. భారత సైన్యం సరిహద్దుల వెంబడి పోస్టులను శీతాకాలంలో ఖాళీ చేసి మళ్లీ వేసవికాలం సమీపించ గానే తిరిగి వాటిలోకి ప్రవేశించేది. దీన్ని అవకా శంగా మార్చుకున్న పాకిస్తాన్ సైన్యం వాస్తవాధీన రేఖ దాటి పర్వత శ్రేణులను ఆక్రమించుకొని తిష్టవేసింది. పాకిస్తాన్ చొరబాటును నిలువ రించడంలో, సరిహద్దులను పర్యవేక్షించడంలో మన దేశం మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ యుద్ధం నేర్పింది.



**క్రాంతిదేవ్ మిత్ర**
సీనియర్ జర్నలిస్ట్



చిన్నతనంలోనే... అమ్మ, నాన్న కనుమరుగయ్యారు. పెళ్లయిన కొంతకాలానికే భర్త శాశ్వతంగా దూరమయ్యారు. కానీ – ఆ వనిత నిరాశతో కుంగిపోలేదు. అనామకురాలిగా రోజుల్ని వెళ్లదీయలేదు. తన జీవితాన్ని తాను ప్రేమించింది. ఆశా జ్యోతిని తనకు తానే వెలిగించుకుంది. జీవన సాఫల్యాన్ని సేవామార్గంతో సాధించుకుంది. తనతోపాటు మరెందరిలోనో కాంతిరేఖల ప్రసారాన్ని సుసాధ్యం చేసింది. ఆమే లక్ష్మీబాయి... ఇంటి పేరు సంగం. 'సంఘం లక్ష్మీబాయి' అని పిలవాలి నిజానికి. తన చుట్టూ ఉన్నవారినీ జీవితాశయం మేర దిద్దితీర్చింది. ఇప్పటి తెలంగాణ స్వరాష్ట్రం. ఆ రోజుల్లో ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ సలహామండలి కార్యవర్గంలో కీలక బాధ్యురాలు. చదువుకుంది మాత్రం తమిళనాడు రాజధాని మద్రాసు ప్రాంతంలో. పుట్టింది జులై 27, 1911లో. కాలధర్మం 1979లో. భారత స్వతంత్ర సాధనా ఉద్యమంలో తనదే ముఖ్యపాత్ర. స్వాతంత్ర్యం తర్వాత ప్రత్యేకించి మహిళల, బాలికల సంక్షేమ రంగంలోనూ ఆమెదే విశిష్ట భూమిక.

# విద్వన్మణి...

అవి స్వతంత్ర సాధనోద్యమ రోజులు.

**అతులిత విక్రమక్రమ మహత్తర మూర్తివయై స్వతంత్ర భా**
**రతమునకై మహోద్ధతి స్వరక్తము దీసి ప్రతిజ్ఞ చేసి స**
**మమ్మతి మెయి స్వీయ జీవిత సమర్పణ జేసెడు త్యాగశీలురన్**
**వెతకి– స్వతంత్ర సేన గణనీయము గాక తయారు జేసితే!**

అనేంత రోజులే అవన్నీ.

ఆ కాలంలో లక్ష్మీబాయి పుట్టింది. ఉన్న ఊరు ఘటకేసర్.

ఈ పేరు వినగానే (రంగారెడ్డి, నల్గొండ ప్రాంతాలూ తలపులోనికి వచ్చేస్తాయి. చరిత్రాత్మక ప్రదేశాలే ఇవన్నీ. మేడ్చల్ పరిసర ప్రాంత సముదాయాలతో ఇక్కడంతా విశిష్ట వాతావరణం. మేడ్చల్ మల్కాజ్‌గిరి అంటుంటాం సర్వసహజంగా. కొండాపూర్, ఔషాపూర్, అంకుష్‌పూర్– ఈ పేర్లలోనే చారిత్రక సంపన్నత గోచరిస్తుంది.

కీసర, కేసర పదాలూ వేటికి అవే సాటి.

ఘట, కేసర్, అంకుష్... వంటివన్నీ విశేషణాలు.

సమూహం, శిఖరం, కడవ, ప్రకాశవికాసాలు అని అర్థాలు.

పూలచెట్టులోని సుగంధం, పరాక్రమ క్రమంలో సింహం జూలు తరహా విక్రమత్వం.

అంటే పరిమళ భరిత వ్యవహారసరళి. ప్రత్యేకించి కొర్రెముల గ్రామం ఎంతో పుణ్యం చేసుకుంది. అక్కడే లక్ష్మీబాయి జననం. విధిని ఎదిరించి నిలవడం అప్పటి నుంచే (బాల్యం మొదలు) అలవాటైంది ఆమెకి.

ఉదార హృదయుల కరుణా కిరణాల ప్రసరణలు ఆమెను మద్రాసుకు చేర్చాయి. అంతటి ఉదారతనే తనలోనూ నింపుకొన్నారు లక్ష్మీబాయి. అదే సహృదయతను తన జీవన పర్యంతమూ కనబరచి, అందరి మదిలోనూ స్థానం సంపాదించారు.

మద్రాసులో ఉన్నవల్లా ఆంధ్ర మహిళాసభ, అదేవిధంగా ఆర్ట్సకళాశాల. అక్కడే విద్యాభ్యాసమంతా సాగింది.

శారదానికేతన్‌తో సైతం అనుబంధముంది. అది ఉన్నవ లక్ష్మీబాయమ్మ వ్యవస్థాపనం.

లక్ష్మీబాయమ్మ స్వాతంత్ర్య సమర యోధ. ఆ కోవలోనే దేశ సేవిక. గుంటూరులో శారదా నికేతన వ్యవస్థాపకురాలు. ఆ నికేతనం వనితాభ్యుదయ కేంద్రం.

సరిగ్గా అదే స్ఫూర్తితో సంగం లక్ష్మీబాయి తనూ సేవాసంస్థను నిర్మించి, నిర్వహించి పర్యవేక్షించారు. సంవత్సరాల తరబడి బాధ్యతలు నిర్వర్తించారు.

ఉన్నవ గురు అయితే సంగం శిష్య ప్రశస్తి.

అందుకే ఇరు జీవితాల్లోనూ సాపత్యం కనిపిస్తూ ఉంటుంది.

మద్రాసులో ఉన్నత విద్యాభ్యాసం అయ్యాక, తిరిగి భాగ్యనగరానికి చేరారు లక్ష్మీబాయి.

ఎక్కడ ఏ ఊళ్లో ఉన్నా సంఘసేవ వైపే చూపు.

నగరంలోని మహిళా కళాశాల వసతి గృహ నిర్వహణ కర్తవ్యం వహించారు. ఉదయం నుంచి రాత్రి దాకా ఆ బాధ్యతలలోనే తల మునకలయ్యేవారు. ఒక సందర్భంలో – స్వేచ్ఛాసాధక సమాచారం విని మనసారా స్పందించారు. ఆ క్షణం నుంచే స్వాతంత్ర్య ఉద్యమ రంగాన కాలుమోపాలని నిర్ణయించుకున్నారు. ఆ నిర్ణయమే ప్రబల శక్తిగా రూపుదిద్దుకుని విస్తరించింది వెంట వెంటనే.

**భారత భారతీ ప్రగతి భాగ్యము పండెను! ఘూన్సి శత్రు సం**
**హార మొనర్చసాగె మహిషాసుర మర్దనియై – రణాంగణ**
**స్వైర విహారమున్ సలుపు సాహసమూర్తి యసార శౌర్య సం**
**చార కథల్ పవళ్లును నిశల్ దిశలెల్ల ప్రతిధ్వనించె!**

అన్నట్లు ఆమెలో కదనోత్సాహం వెల్లివిరిసింది. సంగ్రామ భూమిలోకి ప్రవేశించి, నాద నినాదాలతో పరిసరాల్ని ప్రతిధ్వనించేలా చేసింది. ఉద్యమంలో ఉదాత్త పాత్ర పోషించారామె.

తన నిర్వహణలో భాగంగా ఎందరెందరో స్త్రీ మూర్తులను భాగస్వామ్యం చేశారు. వారంతా ఇళ్ల నుంచి ఇవతలకి వచ్చి, ఉద్యమ ప్రక్రియల్లో ముందు వరసన నిలిచేలా చేయగలిగారు.

రాజకీయం, సంఘసేవ... ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ– స్వాతంత్ర్యం వచ్చేదాకా రాజకీయ రంగాన్ని, వచ్చిన తర్వాత సమాజ సేవారంగాన్ని ప్రభావితం చేయడమే తన గొప్పతనం. ఆ ప్రభావితం ఇంతా అంతా కాదు!

చదివేకాలంలో 'సైమన్ కమిషన్'ను ఢీకొట్టారు. అతగాడు జాన్ సైమన్. తోడుగా ఏడుగిరిని వెనక నిలబెట్టి, ఏకంగా కమిషన్‌ను ఏర్పాటుచేసింది అలనాటి ఆంగ్లేయ పాలకవర్గం. కమిషన్ అంటే సేవ. కమీషన్ అనేది సంపాదన! సైమన్ కమిషన్ ఆ వెంటనే కమీషన్‌గా అవతారమెత్తింది! (ఇదంతా జరిగి ఇక మరి రెండేళ్లకు శతాబ్దం అవుతుంది).




# సేవా రమణి

అది రాజ్యాంగ అధికారంతో నియమితమైన విచారణ సంఘం. అంతా బ్రిటనీయులే! అందులో ఒక్క భారతీయ ప్రతినిధికీ చోటివ్వలేదు. అంతా బెదిరింపు వ్యవహారం!

'వాళ్లు వచ్చి ఏం చూస్తారిక్కడ? ఏం చేస్తారిక్కడ?' అంటూ నిరసన భేరి మోగించింది



స్వాతంత్ర్యోదమ సేన. అందులో అసంఖ్యాకంగా భారతీయ నారీమణులు. వారిలో పలువురికి నాయకత్వం వహించారు లక్ష్మీబాయి.

'సైమన్ గోబ్యాక్' అంటూ గర్జించారు. అప్పుడు నేతగా లక్ష్మీబాయి... సంగం కాదు... సింగం అయ్యారు!

తీవ్ర ఆందోళన చేపట్టి కొనసాగించారు. బహిష్కరణ ఉద్యమాన్ని ఉద్ధృతంగా విస్తృతపరిచారు.

పోరాట భేరిని మోగించిన ఆమె మీద కక్షగట్టింది నాటి దమన ప్రభుత్వం. నిర్బంధకాండకు దిగింది. అంతేకాక ఉప్పు సత్యాగ్రహంలో ముందు వరసన నిలిచి నిరసన ప్రకటించిన వైనానికీ కంటగింపు అయింది. ఆమెను కారాగారం పాలు చేసింది అప్పటి ప్రభుత్వం.

రోజులు, నెలలు కాదు – ఏకంగా సంవత్సరంపాటు చెరసాలలో ఉండిపోయారు లక్ష్మీబాయి. అయినా పట్టువీడలేదు. మడమ తిప్పలేదు.

ఆమె లక్ష్మీబాయి. ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా భావించిన దేశ సేవామయి.

కాలం గడిచింది. స్వాతంత్ర్యం లభించింది. తదనంతరకాలంలో జీవన కాలమంతటినీ స్త్రీ, శిశు సంక్షేమానికే కేటాయించారామె. సేవాసదన్‌ను ఏర్పాటుచేసి, అనేకులకు ఆసరా కలిగించారు. తనకున్న ఇంట్లోనే సహాయక మందిరాన్ని ఆరంభించారు. అనాథ శరణాలయం అది. అయినా 'అనాథ' అనే పదాన్ని నిరసించేవారు లక్ష్మీబాయమ్మ. 'ఇంతమంది సేవాతత్పరులు ఉండగా, ఎవరైనా అనాథ ఎలా అవుతారు?' అని ప్రశ్నించేవారు. తన ప్రశ్నకు తానే సమాధానమిస్తున్నట్లు – మహిళా సేవాలయ సంస్థాపకురాలిగా వ్యవహరించి, ప్రజానీకం జేజేలు అందుకున్నారు.

ప్రసూతి గృహం, శిశువిహార్, బాలికలకు ఉన్నత పాఠశాల నిర్మాణ నిర్వహణల్లోనూ ఆమెదే ప్రధాన స్థానం, ప్రముఖ స్థాయి. ఎన్నో విధాలుగా సేవవిస్తృతికి ఆమె ఉదాహరణ.

భూ సంస్కరణల అమలుకు ఉపకరించే పాదయాత్రలకు సారథ్యం వహించారామె. యువతీ మండలి అధ్యక్షురాలిగా కూడా ఎంతోమందికి అండదండ అయ్యారు. మహిళా సభ అనగానే, మనందరిముందూ నిలిచే రూపం లక్ష్మీబాయిదే.

ఆత్మబంధువుగా సంభావిస్తారు ఇప్పటికీ వనితలంతా. సాదాసీదాగా ఉన్న ఆమెను గుర్తు తెచ్చుకుంటూ ఉంటారు. భాషను అభ్యసించిన విద్వన్మణి, సేవను శ్వాసించిన మహిళామణిగా ఆరాధిస్తుంటారు. చిత్రకళలో పేరొందిన లక్ష్మీబాయి వనితల జీవన చిత్రాన్ని రసరమ్యంగా మార్చేందుకు అన్ని రకాలుగానూ పరిశ్రమించారు. 'నా అనుభవాలు' పేరిట ప్రసంగ అంశాలన్నింటినీ పుస్తక రూపానికి తెచ్చారు. ముందుమాటలో ఆమె అన్నట్లు – స్త్రీ ఒక వ్యక్తి కాదు; ఏకైక శక్తి.



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్




# ఓ వ్యాపారి మానసపుత్రిక

తెగిన తలలు, పోయిన ప్రాణాలు అశోకునికి కళింగయుద్ధంలో రక్తపాతం చూశాక ఉపగుప్తుని బోధనలతో చండ అశోకుడే ధర్మ అశోకుడయ్యాడు. ఇలాంటి యుద్ధాలు ఎన్నో చూసింది చరిత్ర. భూగోళం మీద యుద్ధానికి దిగని రాజవంశం అంటూ ఏదీ ఉండకపోవచ్చు. యుద్ధానికి వెళ్లడం వేరు. యుద్ధం చేయవలసి రావడం వేరు. కానీ ఏదైనా యుద్ధమే. భీకరమే. మొదటి నెపోలియన్ కాలం నుంచి యూరప్ అంతటా యుద్ధాలు జరిగాయి. రెండు ప్రపంచ యుద్ధాలు జరిగాయి. కానీ వీటిలో 1859 నాటి సోల్ఫెరినో యుద్ధం యుద్ధచరిత్రను మలుపు తిప్పింది. కారణం ఆ యుద్ధంతోనే యుద్ధంలో క్షతగాత్రులకు సేవలు అందించే రెడ్‌క్రాస్ ఆవిర్భవించింది. ఇందుకు కారకుడు జీన్ హెన్రీ డ్యూనాంట్. ఇతడొక వ్యాపారి. సోల్ఫెరినో యుద్ధంలో ఒకరోజు యుద్ధభూమిలో మిగిలిన క్షతగాత్రులు, మృతులను చూసి అతడి మనసు తీవ్రంగా కలతచెందింది. వందో రెండు వందలో కాదు. 40,000 మంది.. కాళ్లూ చేతులు తెగినవారు, తలలు లేని మొండాలు, నేలంతా రక్తం...

యుద్ధం కంటే, యుద్ధానంతర దృశ్యమే బీభత్సంగా ఉంటుంది. ప్రాణం విడిచిన వారి దైన్యస్థితి, కొనప్రాణంతో రుధిర ధారలలో చివరి క్షణం కోసం ఎదురు చూసేవారు అక్కడ కనిపిస్తారు. క్షతగాత్రులే కాదు, ఏదో ఒక అవయవం కోల్పోయి స్పృహ కోల్పోయినవారు, దాహార్తులు కూడా కోకొల్లలుగా ఉంటారు. ఇలాంటి దుస్థితి నుంచి ఆ క్షతగాత్రులను రక్షించాలన్న ఆశయం ఎప్పుడో పుట్టింది. ఇప్పటికీ ఎవరైనా అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదానికి గురైతే చుట్టూ ఉన్నవాళ్లు స్పందిస్తారు. తమకు తోచిన మేరకు సాయం చేస్తారు. అనాథలు చనిపోయినా సమాజం పూనుకొని వారికి దహన సంస్కారాలు చేస్తారు. అనాథ ప్రేత సంస్కారానికి భారతీయ ధార్మిక జీవనంలో ఎంతో ప్రాధాన్యం ఉంది. కారణం వారు ఈ సంఘం సభ్యులు గనుక దీనికి ఖండం, దేశం, ప్రాంతం, భాష తేడాలుండవు. ఏ సైనికుడైనా తమ దేశం కోసం దాని రక్షణ కోసం యుద్ధాలు చేస్తాడు. దానిలో సైన్యానికి ఏ రకమైన స్వార్థం ఉండదు. ఒకటి నిజం. పాలకులలో రణకండూతి ఆగదని చరిత్ర చెబుతోంది. ఈ రణకండూతి రోజురోజుకీ పెరిగిందే తప్ప తగ్గలేదు. అయినా సైనికులను వాళ్ల చావు వాళ్లు చస్తారులే అని ఏ దేశమూ భావించడం లేదు. దాని ఫలితమే రెడ్‌క్రాస్.

యుద్ధం నేటికి ఎన్నో పాఠాలు నేర్పుతున్నది. ఐరోపా చరిత్రలో సుమారు 166 సంవత్సరాల క్రితం జరిగిన పరిణామమిది. 1861లో ఇటాలియన్ ద్వీపకల్పంలోని వివిధ రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాలను సార్డీనియా రాజ్యంలో విలీనం చేయడంతో ఏకీకరణ ముగిసి, ఇటలీ ఒక స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఈ నేపథ్యంలో వీరు అనేక యుద్ధాలు చేయాల్సి వచ్చింది. వాటిలో 1859లో ఉత్తర ఇటలీలోని సోల్ఫెరినో ప్రాంతంలో ఫ్రాన్స్, ఆస్ట్రియా దేశాల మధ్య జరిగిన యుద్ధం ఒకటి. మూడో నెపోలియన్ నాయకుడుగా ఫ్రాన్స్, ఫ్రాన్సిస్ జోసెఫ్ నాయకుడిగా ఆస్ట్రియా సోల్ఫెరినో ప్రాంతంలో తలపడ్డాయి. మూడో నెపోలియన్ తాను గెలిచిన ప్రాంతాలను ఇటలీలో విలీనం చేశాడు. అయితే సోల్ఫెరినో యుద్ధంలో నెపోలియయన్ సైన్యం సుమారు 3 లక్షలు. అంతకు సమానమైనది కాదు, లక్ష తక్కువగా రెండు లక్షల సైన్యం ఆస్ట్రియాది. ఇరువైపుల కలిసి 40,000 మంది మరణించడమో, అనేకులు క్షతగాత్రులు కావడమో జరిగింది. ఎక్కడ చూసినా శవాలు, తెగిపోయిన చేతులు కాళ్లు... సహాయం కోసం హాహాకారాలు చేస్తున్నారు. ఇంకా పడిపోయిన ఇళ్లు, విరిగిన చెట్లు, జంతు కళేబరాలు, నాశనమైన పంటపొలాలను ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరు.

ఆ సమయంలోనే ఒక పరిణామం యాదృచ్ఛికంగా జరిగింది. జీన్ హెన్రీ డ్యూనాంట్ (8 మే, 1828) స్విట్జర్లాండ్ దేశస్తుడు. వీరిది వ్యాపార కుటుంబం. అల్జీరియాతో వ్యాపారం చేయడంలో వస్తున్న చిక్కులను గురించి చర్చించడానికి ఇతడు ఇటలీలో ఉన్న మూడో నెపోలియన్‌ను కలవడానికి 1859, జూన్ 24న వెళ్లాడు. ఆ సాయంత్రమే యుద్ధ దృశ్యాలు కంటపడ్డాయి. అవి చూసి చలించిపోయాడు. వారెవరు అతని బంధువులు కారు. ఒకే దేశం వారూ కాదు. అయినా క్షణాలలో సహాయక చర్యలు ప్రారంభించాడు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులందరికి చికిత్సలు చేయించాడు. ఇతరత్రా సాయం అందించాడు. జెనీవా వెళ్లిన తరువాత తన జ్ఞాపకాలను 1862లో గ్రంథస్థం చేశాడు. దాని పేరే 'ఎ మెమరీ ఆఫ్ సోల్ఫెరినో' (A Memory of Solferino J. Henry Dunant 1864). సొంత ఖర్చుతో అచ్చువేయించాడు. దీనిని యూరప్‌లోని నాటి ప్రముఖ జనరల్స్‌కు, పాలకులకు పంపించాడు. 1862లో ఫ్రెంచ్ భాషలో వెలువడిన ఈ గ్రంథాన్ని తరువాత ఇంగ్లీషులోనికి తర్జుమా చేశారు. 'ఈ పుస్తకం రాసి కీర్తిప్రతిష్టలు పొందాలన్నది నా ఉద్దేశం కాదు. నేను చూసిన సంఘటనలను, కలిగిన ఉద్వేగానికి అక్షరరూపం ఇచ్చాను, అంతే. ఎక్కడా అభూత కల్పన చేయలేదు' అని ఉపోద్ఘాతంలో చెప్పారు.

నిజానికి ఈ యుద్ధం సోల్ఫెరినో దగ్గర కాస్టిగ్లోన్ అనే పట్టణ సమీపంలో జరిగింది. యుద్ధంలో బ్రతికి


హెన్రీ డ్యూనాంట్



బట్టకట్టిన జనరల్ ట్రౌంచ్ ఈ పుస్తకం గురించి రాస్తూ ఆ యుద్ధంలో జరిగిన వాస్తవాన్ని కొంత తగ్గించే (రచయిత)చెప్పాడు. "M. Dunant has said less than the truth" అన్నాడు.

ఓ భయంకరమైన యుద్ధం ప్రారంభం కాబోతుందని జూన్ 24 (1859) శుక్రవారం ఆస్ట్రియా సైన్యాలు ఇటు ఫ్రెంచ్, సార్డీనియా సైన్యాలకు తెలుసు. మూడో నెపోలియన్ తానే స్వయంగా యుద్ధభూమికి వచ్చాడు. ఆస్ట్రియా-ఫ్రాన్స్‌లు ఒకరిపై ఒకరు కాల్పులు ప్రారంభించాయి. ఇంతలో ఆస్ట్రియా రాజు ఫ్రాన్సిస్ జోసెఫ్ తన బలగంతో కేంద్ర కార్యాలయం నుండి వాల్టాకు చేరుకున్నాడు. మూడు

# రెడ్ క్రాస్



లక్షల నెపోలియన్ సైన్యం కాగా రెండున్నర లక్షలు జోసెఫ్ సైన్యం, ఒకరినొకరు ఎదురుపడ్డారు. ఒకరి నొకరు చంపుకోవడం, బుల్లెట్లు తగలడం, అరుపులు చావు కేకలు ఆహాకారాలు. Bodies lie in heaps, It is a sheer butchery ( పే-10) శవాలు గుట్టలుగా పడిఉన్నాయి. నరమేధం జరుగుతున్నది. (Every where men fell by thousands with gaping wounds ... beast like roars and hideous cries (పే-12). వేల సంఖ్యలో క్షత గాత్రులు, బాధతో హీన స్వరంతో ఘోరమైన అరుపులు హెర్బర్ట్ అనే కమాండర్ చనిపోతూ బోయ్స్! ధైర్యంగా ఉండండి అంటూ (Courage Boys) చనిపోయారు (పే14).

కాంటీన్‌లో పని చేసే ఒక మహిళ దెబ్బలు తగలిన వాళ్లకు మంచి నీళ్లు పట్టించబోతూ ఉండగా ఆమెను కాల్చారు శత్రువులు. జూన్ 9, 1862 న కొందరు మహిళలను 10 మంది ఫ్రెంచ్ సైనికులను సజీవ దహనం చేశారు. దానికి కారణం వారు ఫ్రెంచ్ శిబిరానికి ఆహారం, ఆయుధాలు సరఫరా చేస్తున్నారనే నెపం(పే-16).

నల్లజెండా ఎగురుతుందంటే అక్కడ ప్రథమ చికిత్స కేంద్రమని అర్థం. అటువైపు కాల్పులు జరపరాదు. కాని కొన్నిసార్లు వాళ్లు కూడా (వైద్య సేవలు చేస్తూ ఆ శిబిరాలలో ఉన్నవారు) గాయపడుతూ వుంటారు. (పే 20).

నీళ్లు లేక చనిపోయిన వాళ్లు కోకొల్లలు (పే 21). అక్కడ ప్రధానంగా కనిపించేవి ఆకలి, దప్పిక, అలసట, రక్తస్రావం. మానవ సహాయం, వైద్యం అందక చనిపోయిన వాళ్లే ఎక్కువ. నీటి కొరత వలన తీవ్ర ఇబ్బంది వచ్చింది. The lack of water was more and more cruelley felt (పే 24). మూడో నెపోలియన్ మంత్రి అబ్బీలేన్ హాస్పటల్స్‌లో రోగులను పరామర్శిస్తున్నాడు. కాలి కింద నేల కంపించినట్లయింది. ఎందరో సమర్థులైన కమాండర్లు అమరులైనట్లు తెలిసింది. (పే-16) ఆస్ట్రియా సైనికుల శవాలు కొండపై గుట్టలుగా పేరుకు పోయాయి. (Austrain Bodies lay in thousand on hills)- (పే-25) యుద్ధఖైదీల విషయానికొస్తే పెద్ద దెబ్బలు తిన్న సైనికులను చంపేస్తున్నారు. కాని డాక్టర్లు మాత్రం తమ శాయశక్తులా పనిచేసి వారికి స్వస్థత చేకూరేటట్లు చేస్తున్నారు.

బ్రెస్కియాలో వైద్యం విభాగం ఉంది. ఆ పట్టణ జనాభా 40 వేలు. కాని యుద్ధంలో దెబ్బలు తిన్నవాళ్లు 30 వేల మంది చేరారు. దానితో ఈ పట్టణ జనాభా రెట్టింపయింది. ఇక్కడ 140 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. కాస్టిగ్లాన్‌లో తన సహాయం పొందిన అనేకమంది ఇక్కడ హాస్పటల్‌లో చేరారు. వారు ఈయన్ని గుర్తు పట్టారు. (పే-43) గాయాలకు డ్రెస్సింగ్ కోసం 150 మంది డాక్టర్ కోసం కాచుకొని యున్నారు. వైద్యులు శరీరంలో (కుళ్లిన) పాడైన భాగాలను తొలగిస్తున్నారు. సైనికులు బాధతో ఆహాకారాలు చేస్తున్నారు. "ధైర్యంగా ఉండు... సోల్జర్స్ బాధతో ఆహాకారాలు "ధైర్యంగా వుండు.. రెండు నిమిషాలు ఓర్చుకో సరైపోతుంది" (44) అంటున్నాడు డాక్టర్.

హాస్పటల్స్‌లో చనిపోతున్న వారిని ఆ రాత్రికే ఖననం చేస్తున్నారు. అయితే వారి పేరు వివరాలు, నంబరు కచ్చితంగా నమోదు చేసుకుంటున్నారు, కొందరు సాయం కోసం పిలిచి పిలిచి విసిగి వేసారి మరణిస్తున్నారు. అందరి పేర్లు రికార్డు చేయలేక కొందరి పేర్లు - వివరాలు "మిస్సింగ్" గా చూపుతున్నారు (51).

ఈ పరిస్థితులు చూసిన డ్యూనాంట్ హెన్రీ సంక్షోభ సమయాల్లో దేశాలు, జాతులకు అతీతంగా బాధితులకు సహాయపడే ఓ సంస్థ అవసరమని ప్రతిపాదించాడు. తాను రాసిన పుస్తకం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మానవతా వాదులను ఆలోచింపజేసింది. వ్యక్తిగత జీవితాన్ని, వ్యాపారాన్ని ప్రక్కన బెట్టి భావ సారూప్యత కలిగిన మనుషులతో కలిసి వివిధ దేశాధినేతలను కలిసి తన ప్రణాళికను వివరించాడు. వారి సమ్మతితో ఐదుగురు సభ్యులతో మే, 8, 1863న (హెన్రీ పుట్టినరోజు) అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీని ఏర్పాటు చేశాడు. ఆగస్టు, 22, 1864 స్విస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాయబార సదస్సులో హెన్రీ పాల్గొన్నాడు. మొట్టమొదటి జెనీవా కన్వెన్షన్‌పై సంతకం పెట్టింది. ఈ సదస్సులోనే యుద్ధాల్లో గాయపడిన ఇరుదేశాల ప్రజలకు సాయం అవసరం అనే విషయాన్ని వివరిస్తూ హెన్రీ పలు దేశాధి నేతలను కలిశాడు.

తద్వారా 151 దేశాల్లో నేడు దాని కార్యక్రమాలను విస్తరించింది. యుద్ధ సమయాల్లోనే గాక విపత్తులు ప్రమాదాలు జరిగినప్పుడు రక్తదానం, ఆరోగ్యం, ప్రథమ చికిత్స మొదలైన ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ ఇది. ప్రపంచంలోని ఆర్తుల సహాయార్థం "ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ కమిటీలు" అనే సంస్థను స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా సేవలందించాడు. అతడి సేవలకు గుర్తుగా 1901లో మొదటి శాంతి నోబెల్ బహుమతి ఆయన్నే వరించింది.



**డా. కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు

**సుంకాల యుద్ధాలు, కరెన్సీల మధ్య గట్టి పోటీ నుంచి నిర్బంధ మార్కెట్ వరకు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రపంచీకరణను పునర్ నిర్వచిస్తున్నాయి. నిరాకారమైన విస్తరణకు భౌతికవాదంతో కూడుకున్న క్రీడ మాత్రమే ఏకైక మార్గంగా కనిపిస్తోంది.**



# పరిమిత ప్రపంచీకరణ,

డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిని మరోసారి చేపట్టిన కొద్ది నెలలకే వాణిజ్యం, పెట్టుబడులు, ప్రపంచ ఆర్థిక క్రమాన్ని దెబ్బ తీస్తున్న వ్యక్తిగా అపఖ్యాతిని మూటగట్టుకున్నారు. ఈ అంతరాయం వాణిజ్యం, పెట్టుబడులకు మాత్రమే పరిమితం కాకపోవచ్చు. కరెన్సీ మార్కెట్లకు కూడా ఈ వేడి తగలవచ్చు. రుణ, ఈక్విటీ మార్కెట్లకు ఈ గందరోగళం విస్తరించవచ్చు.

వచ్చే ఆగస్టు 1న అధ్యక్షుడు ట్రంప్ విధించే సుంకాలపరంగా తమకు ఏమి జరుగుతుందో అని దాదాపు డజను దేశాలు ఎదురుచూస్తున్నాయి. అధ్యక్షుడి శ్వేతసౌధం చేస్తున్న ప్రకటనలను బట్టి చూస్తుంటే దాని ప్రభావం అంతటా కనిపిస్తోంది. భారత్ దృక్కోణం నుంచి, పాశ్చాత్య దృక్కోణం నుంచి ఇప్పటివరకు మనం అర్థం చేసుకున్న ప్రపంచీకరణను పునర్ నిర్వచించుకోవలసి ఉంటుంది. డోనాల్డ్ ట్రంప్ వ్యక్తిగత ఉత్పత్తులపై సుంకాల నుంచి దేశ–నిర్దిష్ట సుంకాల వరకు భౌగోళిక ప్రాంతాల్లో వాణిజ్యం నిర్వహించే విధానాన్ని తిరగ రాయడానికి సిద్ధంగా ఉన్నారు.

అమెరికా అధ్యక్షుడు వ్యూహాత్మక భాగస్వాములకు, ఇతరులకు వేర్వేరు సుంకాల విధానాలను ప్రకటించారు. ఆగస్టు 1నుంచి అమలయ్యేలా ఎలాంటి మినహాయింపు లేకుండా జపాన్, దక్షిణ కొరియాపై 25 శాతం సుంకాలు విధించారు. దక్షిణాఫ్రికా నుంచి ఎగుమతి అయ్యే విలువైన రాళ్లు, వజ్రాలు నుంచి లోహాల వరకు సుంకాలు ఎక్కువ మోతాదులో 30 శాతంగా ఉన్నాయి.

కొద్ది రోజుల క్రితం 14 దేశాలకు బట్వాడా చేసిన లేఖల ప్రకారం థాయ్‌ల్యాండ్, మయన్మార్, లావోస్, కంబోడియా, సెర్బియా, ఇండోనేషియా, మలేషియా, బోస్నియా, హెర్జిగోవినా దేశాల నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సరుకులు, సేవలపై సుంకాలను భారీ ఎత్తున 25 శాతం నుంచి 40శాతం మధ్య పెంచారు. ఇది సరిపోదన్నట్టుగా సొంత కరెన్సీలో లేదా అమెరికా డాలర్ ప్రమేయం లేకుండా వ్యాపారం చేయడానికి కట్టుబడి ఉన్న బ్రిక్స్ సభ్య దేశాలపై 10 శాతం చొప్పున సుంకాలు విధించారు. ట్రంప్ బ్రిక్స్ సభ్య దేశాల ఈ వైఖరిని అమెరికా ఆధిపత్యానికి ఓ పెద్ద ముప్పుగా చూస్తున్నారు.

అమెరికాతో వ్యాపారం లేదా వాణిజ్య ఒప్పందాలు చేసుకునే దేశాలన్నీ మూడు నుంచి నాలుగు ఐచ్ఛికాల మీద కసరత్తు చేస్తున్నాయి. అనేక దేశాలు వేచి చూసే ధోరణిని అవలంబించాలని నిర్ణయించుకున్నాయి. అధ్యక్షుడు ట్రంప్ తన దేశీయ పరిశ్రమలను, సేవా ప్రదాతలను రక్షించడానికి ఏర్పాటు చేసిన ఈ సుంకాల గోడలను తొలగిస్తారని అవి ఆశిస్తున్నాయి. భారత్, దక్షిణ కొరియా, జపాన్ సహా కొన్ని దేశాలు ఆగస్టు 1 గడువుకు ముందే పనులు కార్యరూపం దాల్చడానికని సుంకాలపై మంతనాలు జరపడానికి నిశ్చయించుకున్నాయి.

ఉదాహరణకు, అమెరికా రిపబ్లికన్ ప్రభుత్వం భారత్ నుంచి ఉక్కు, ఇనుము, అల్యూమినియం, రాగి ఎగుమతులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. ఔషధ ఉత్పత్తులపై 200 శాతం సుంకాన్ని విధిస్తామని అమెరికా బెదిరించింది. ట్రంప్ ప్రభుత్వం అతిపెద్ద భారత వ్యవసాయ, పాల మార్కెట్‌లో ఒకవైపు జన్యుపరంగా మార్పు చేసిన ఉత్పత్తులను జోరుగా విక్రయిస్తూనే మరోవైపు అదే మార్కెట్‌లోకి మరింతగా చొచ్చుకుపోవడానికి పావులు కదుపుతోంది. అలాగని జరుగుతున్నదాన్ని కేవలం కళ్లప్పగించి చూడటంతో ఊరుకోవడంలేదు. ఈ విషయంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ నేతృత్వంలోని బృందం కఠినమైన బేరసారాల కోసమని చేస్తున్న ప్రయత్నాలు చాలావరకు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.

ట్రంప్ సుంకాలపై చేసిన తప్పిదాల గురించి ఇప్పటికే చాలా కథనాలు వచ్చాయి. అలాగని ఐరోపా యూనియన్–ఈయూ పవిత్రమైనది అని చెప్పడానికి లేదు. ఎందుకంటే ఈయూ తన దేశీయ పరిశ్రమను రక్షించుకోవడానికని విధించనున్న సరిహద్దు కార్బన్ పన్ను మరోసారి ప్రపంచ వాణిజ్యానికి పెద్ద విఘాతం కలిగిస్తుంది. కార్బన్ సరిహద్దు సర్దుబాటు విధానం–సీబీఏఎం 2026 నుంచి అమల్లోకి వస్తుంది. ఈయూ సభ్యదేశాలు దిగుమతి చేసుకునే ఉక్కు, సిమెంట్,



**కె.ఎ.బదరీనాథ్**
**డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్, సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ అండ్ హోలిస్టిక్ స్టడీస్, న్యూఢిల్లీ.**



# ఓ వాస్తవం

ఎరువులు, ఎలక్ట్రానిక్ వస్తువులపై కార్బన్ పడుతుంది. అయితే భారత్ సహా బ్రిక్స్ సభ్య దేశాలు పర్యావరణ ఆందోళనలు ముసుగులో ఏకపక్ష, నియంత్రణాత్మక, కృత్రిమ వాణిజ్య అవరోధం అని పేర్కొంటూ ఈ కార్బన్ పన్నును తిరస్కరించాయి. ముఖ్యంగా చైనా, భారత్‌లపై ఈ పన్ను ప్రభావం పెద్ద ఎత్తున పడుతుంది.

గత పావు దశాబ్దం లేదా అంతకంటే ఎక్కువ కాలంగా పాశ్చాత్య శక్తులు బోధించిన ప్రపంచీ కరణను తలక్రిందులు చేస్తున్నది సుంకాలు మాత్రమే కాదు. ఒకప్పుడు స్వేచ్ఛ, ప్రపంచీకరణ ప్రపంచానికి తార్కాణంగా నిలిచిన స్వేచ్ఛా మార్కెట్లు, అపరిమిత వాణిజ్యం, సేవలు, ప్రజల వలసలు కొత్త నిర్వచనకు నోచుకుంటున్నాయి. దీనికి పాశ్చాత్య శక్తుల రక్షణాత్మక, నిర్బంధ విధానాలకే కారణం. ప్రపంచీకరణ ప్రపంచపు ప్రాథమిక పాశ్చాత్య భావనను సుంకాల యుద్ధాలు మాత్రమే తుంగలో తొక్కలేకపోవచ్చు. ఈ యుద్ధాలు సభ్యత్వంలో, వాణిజ్య వ్యవహారశైలిలో, పెట్టుబడిలో, ఆర్థికపరమైన చర్చల్లో ప్రాంతీయ, బహుపాక్షికంగా పరిగణించే వాణిజ్య బ్లాక్‌లు, గ్రూప్‌లకు అతీతంగా విస్తరిస్తున్నాయి. ఉదాహరణకు, 13 సభ్యదేశాలతో కూడిన బ్రిక్స్ తన సొంత కరెన్సీతో లేదా అమెరికా డాలర్‌తో ముడిపెట్టుకోకుండా సంబంధిత కరెన్సీలతో వ్యాపారం చేయడానికి రంగం సిద్ధం చేసుకున్న పక్షంలో కరెన్సీ మార్కెట్లు భారీ ఒడుదొడుకులను ఎదుర్కొంటాయి. ఇది అమెరికా అధ్యక్షుడిని కలతపరిచింది. బ్రిక్స్ దేశాల ఈ వైఖరి అమెరికాకు అత్యంత వ్యతిరేకమైనదిగా ఆయన భావించారు. దీంతో బ్రిక్స్, దాని మిత్ర దేశాలపై అదనంగా 10 శాతం సుంకాలను విధిస్తానని బెదిరించారు. నేటికీ 90 శాతానికిపైగా వాణిజ్య ఒప్పందాలు అమెరికా డాలర్లలోనే జరుగుతున్నాయి. ప్రత్యామ్నాయ రిజర్వ్ కరెన్సీని అన్వేషించే క్రమంలో 'డీ–డాలరైజేషన్' (డాలర్ వాడకాన్ని తగ్గించే ప్రక్రియ) మరింత ఊపందుకుంది. ఉమ్మడి కరెన్సీపై బ్రిక్స్ దేశాల మధ్య విభేదాల కారణంగా ఈ ప్రక్రియ పూర్తికావడంలో జాప్యం తలెత్తుతోంది. అయినప్పటికీ నిర్దేశిత దేశ కరెన్సీ ఒప్పందాలు జోరందుకున్నాయి. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని త్వరలో చేపడుతున్న ప్పటికీ బంగారం వెన్నుదన్నుగా నిలిచే కరెన్సీని కనిపెట్టే పనిలో బ్రిక్స్ ఉంది. ఈయూ, యూఎస్‌తో పోల్చినప్పుడు బ్రిక్స్ అధ్యక్షత స్థానానికి చేరుకునే భారత్ తన సొంత ప్రయోజనాలకు, బ్రిక్స్ ప్రయోజనాలకు సమతూకం పాటించడంలో ఓ పెద్ద పాత్ర పోషిస్తుందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. చైనా, రష్యా దేశాల మధ్య అతిపెద్ద ఇంధన ఒప్పందాలు, రూబెల్స్, యువాన్ కరెన్సీల్లో జరుగుతున్నాయి. భారత్ రూపాయి, యువాన్, దిర్హామ్ కరెన్సీల్లో చెల్లింపులు జరపడం ద్వారా రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. కనుక స్థానిక కరెన్సీలు అమెరికా డాలర్‌ను తోసిరాజని ప్రాబల్యం పొంద లేవని చెప్పడానికి సరైన కారణం కనిపించడంలేదు.

నవ–ప్రపంచీకరణ సరళీకరణ ప్రపంచంలో తిరిగి నిర్వచనకు నోచుకునేది సుంకాలు, కరెన్సీల మార్కెట్ మాత్రమే కాదు. రెండవ ప్రపంచ యుద్ధకాలం నాటి బ్రెట్టన్ వుడ్స్ ఇన్‌స్టిట్యూషన్స్



ట్రంప్

పాత్రను కూడా తిరిగి నిర్వచించవలసి ఉంటుంది. ఇది నైపుణ్యంతో కూడిన పనివారల వలసల వరకు విస్తరించే నిర్బంధ వాణిజ్యం, పెట్టుబడులు, వైవిధ్యభరితమైన కరెన్సీల కొత్త వాస్తవికతను పరిగణన లోకి తీసుకుంటుంది. ఇదే కొత్త వాస్తవికతను పరిగణనలోకి తీసుకొని ఐక్యరాజ్యసమితి సహా ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి–ఐఎంఎఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ–డబ్ల్యు హెచ్‌వో లాంటి బహుముఖ సంస్థ తమకు తాము సరికొత్త నిర్వచనంతో కూడుకున్న పాత్రను చూసుకోవాలి. క్వాడ్, బ్రిక్స్ లాంటి గ్రూప్‌లు ఆవిర్భ=విస్తున్న సామాజిక–ఆర్థిక వాస్తవికతలతో వ్యవహరించడానికి తగిన మార్గాలను కనుక్కోవాలి. పాశ్చాత్య దృక్పథం, అజెండా నుంచి పుట్టుకొచ్చిన ప్రపంచీకరణ ఒక వర్తులము పూర్తి చేసుకుంది. దాన్ని కొత్తగా రూపొందించాల్సిన అవసరం ఉంది. అందుకు సవాళ్లకు గురవుతున్న సుస్థిరమైన ఆర్థిక నమూనాలను దాటుకొని మరీ పోవాలి. ప్రపంచ వ్యవహారాలకు పనికొచ్చే సరికొత్త లయను, పదాన్ని కనుక్కోవాలి. దీనికి మార్కెట్లు, డాలర్లకు అతీతమైన ఆధ్యాత్మిక ప్రపంచీకరణ ఏకైక ఐచ్ఛికం కావొచ్చు. ★



# ఉనికి కోసమే

రాజకీయాల్లో అధికారం, స్వలాభం కోసం సిద్ధాంతాలను కట్టుబాట్లను గట్టున పెట్టడం దేశంలో నిత్యం చూస్తూనే ఉన్నాం. దేశ ప్రయోజనాల కంటే స్వలాభాలకే పెద్దపీట వేయడంలో మన రాజకీయ పార్టీలకు ఎవరూ సాటిరారు. దేశ ఐక్యత, జాతీయత, సంస్కృతి పరిరక్షణ కంటే అధికారానికే అగ్రతాంబూలం ఇస్తారు. పీఠమెక్కడానికి ప్రజల్లో సెంటిమెంట్‌ను రగిలిస్తారు. ఇందుకోసం ప్రాంతం, భాష, మతం, కులం భావోద్వేగాలను రెచ్చగొడతారు. దక్షిణాది రాష్ట్రాల్లో కనిపించే ఈ జాడ్యం మహారాష్ట్రలోని ప్రాంతీయ పార్టీలు అందిపుచ్చుకుంటున్నాయి.

జాతీయ భాష హిందీని ఒక సాకుగా తీసుకొని రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించాలనే మహారాష్ట్రలో ఠాక్రేసోదరులు కుట్రలకు తెరలేపారు. దేశ ఐక్యత, హిందూ ధర్మ పరిరక్షణ, జాతీయత కోసం గర్జిస్తూ శివసేన పార్టీని స్థాపించిన బాల్ ఠాక్రే వారసులు, హిందీ బోధనను వ్యతిరేకిస్తూ వీధు లెక్కడం దురదృష్టకరం. బాల్ ఠాక్రే బతికున్నప్పుడే పార్టీ పగ్గాల కోసం సిగపట్లు పట్టి వేరుపడిన ఆయన వారసులు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే ఇప్పుడు ఒక్కట య్యారు. ఈ సోదరులు హిందీ భాషపై వ్యతిరేకతతో ఒక్కటైనా వీరి ప్రధాన లక్ష్యం, తాపత్రయం మాత్రం



బాల్ ఠాక్రే

రాష్ట్రంలో కోల్పోయిన ఉనికిని తిరిగి కాపాడు కోవడమే.

దేశ సంస్కృతి, చరిత్రలో మహారాష్ట్రకు స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం కూడా ప్రత్యేక స్థానం ఉంది. దేశ ఆర్థిక రంగానికి గుండెకాయ లాంటి ముంబాయి మహానగరం మహారాష్ట్రకు రాజధానిగా ఉండడం ఆ రాష్ట్ర ప్రజల అదృష్టం. ఆ నగరంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే వ్యాపార లావాదేవీలు, పరిశ్రమలు, కంపెనీలు పెద్ద ఎత్తున వెలిసాయి. దీంతో దేశం నలుమూలల నుంచే కాకుండా యావత్ ప్రపంచం నుండి పలువురు బడా, చిన్న వ్యాపారవేత్తలు, ఉద్యోగస్తులు, కార్మికులు అక్కడ స్థిరపడ్డారు. మరోవైపు హిందీ చిత్ర పరిశ్రమకు ముంబాయే ఆయువు పట్టు. దీంతో పలు రాష్ట్రాల నుండి మహారాష్ట్రకు, ముంబాయికి తరలివెళ్లిన కుటుంబాలు తరతరాలుగా అక్కడ ఉంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి విభిన్న భాషల వారికి హిందీ మాధ్యమంగా ఉండడం అందరికీ సౌలభ్యమే. స్థానిక భాష మరాఠీతో పాటు జాతీయ భాష హిందీ కూడా తెలిసుండడం అదనపు ప్రయోజనమే. అయినా స్వార్థ ప్రయోజనాల కోసం హిందీని లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేయడం హాస్యాస్పదమే కాకుండా దేశానికి కూడా ప్రమాదకరమైన పరిణామాలే.

రెండు దశాబ్దాల అనంతరం ఠాక్రే సోదరులు ఒకటవడంతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించవచ్చనే ప్రచారం జోరందుకుంది. శివసేన పార్టీ వ్యవస్థాపకులు బాల సాహెబ్ ఠాక్రే వృద్ధాప్యంలో రాజకీయాలకు దూరంగా ఉన్నప్పుడు పార్టీ పగ్గాల కోసం తలపడి విడిపోయిన అన్న దమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే ఇప్పుడు వారి రాజకీయ అవసరాల కోసం చేతులు కలిపారు. బాల్ ఠాక్రే బతికున్నప్పుడు కూడా తాము కలవలేక పోయామని, ఇప్పుడు బీజేపీ ముఖ్యమంత్రి ఫడ్నవీస్ పుణ్యమా ఒక్కటయ్యామని రాజ్ ఠాక్రే చేసిన వ్యాఖ్యలు పైకి వ్యంగ్యంగా కనిపిస్తున్నా ఈ మాటలను నిగూఢంగా పరిశీలిస్తే వీటి వెనుక రాష్ట్ర రాజకీయ పరిణామాలు దాగి ఉన్నాయి.

మహారాష్ట్రీయుల ఆత్మగౌరవంతో పాటు, హిందూ మత పరిరక్షణ, జాతీయత లక్ష్యంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ స్ఫూర్తితో బాల్ ఠాక్రే 1966లో 'శివసేన'ను స్థాపించారు. ఓట్ల కోసం లౌకికవాదం పేరుతో కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను తీవ్రస్థాయిలో ఎండగట్టిన ఆయన మాజీ ప్రధాన మంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విధానాలను వ్యతిరేకించారు. మైనార్టీ ఓట్ల కోసం దేశంలో విభజించు పాలించు అనే కాంగ్రెస్ వ్యూహాలను ఆయన ప్రతిఘటించిన తీరు మహారాష్ట్రలోనే



రాజ్ ఠాక్రే

కాకుండా దేశ వ్యాప్తంగా సంచలనాలయ్యాయి. 90వ దశకంలో అత్యంత కీలకాంశమైన అయోధ్య రామాలయం ఘట్టంలో 'శివసేన' పాత్రకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. వివాదాస్పద బాబ్రీ కట్టడాన్ని శివసైనికులే కూల్చారని బాల్ ఠాక్రే ఎంతో గర్వంగా ప్రకటించు కున్నారు.

హిందువులు, మరాఠీల కోసం అత్యున్నతమైన ఆశయంతో స్థాపితమైన శివసేన, కుటుంబ కలహాలతో బలహీనపడింది. ఉద్ధవ్, రాజ్ ఠాక్రేల మధ్య ఆధిపత్య పోరులో పార్టీ బలహీన పడింది. బాల్ ఠాక్రే పార్టీలో క్రియాశీలకంగా ఉన్నంత కాలం బీజేపీతో పొత్తు పెట్టుకోవడంతో మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి గడ్డుకాలమే సాగింది. ఆయన వృద్ధాప్య రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటి నుంచి పార్టీలో అంతర్గత విభేదాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించాయి. ఈ సోదరుల మధ్య 2003లో నుంచి విభేదాలు తీవ్రం కావడంతో 2005లో బాల్ ఠాక్రే పార్టీ పగ్గాలను ఉద్ధవ్ ఠాక్రేకు అప్పగించారు. ఫలితంగా రాజ్ ఠాక్రే పార్టీని వీడి 2006లో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎమ్ఎన్ఎస్) పార్టీని స్థాపించారు.

బాల్ ఠాక్రేతో గల సాన్నిహిత్యంతో బీజేపీ శివసేనతోనే జతకట్టడంతో ఉద్ధవ్ ఠాక్రేది పైచేయి అయ్యింది. 2009, 2014, 2019 అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో శివసేన మంచి ఫలితాలే సాధించింది. పార్టీ స్థాపించిన కొత్తలో రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎమ్ఎన్ఎస్‌కు 2009 అసెంబ్లీ ఎన్నికల్లో 13 స్థానాలొచ్చినా అనంతరం పూర్తిగా



ఉద్ధవ్ ఠాక్రే

# ఠాక్రేల పోరు

బలహీనపడింది. ఆ పార్టీకి ప్రస్తుత అసెంబ్లీలో, పార్లమెంట్‌లో ఒక్క స్థానం కూడా లేదు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మద్దతిచ్చిన రాజ్ ఠాక్రే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం విడిగా పోటీ చేశారు. శివసేన పార్టీ పగ్గాలు ఉద్ధవ్‌కు దక్కినా, రాజ్ రాజకీయాలే దూకుడుగా ఉండేవి. ఆయన ప్రసంగాలు ఉర్రూతలూగించేవి. ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్యలో రామాలయం నిర్మాణం వంటి కీలక అంశాలపై ఉద్ధవ్ ఠాక్రే ఊగిసలాట ధోరణి ప్రదర్శించగా, రాజ్ ఠాక్రే నరేంద్ర మోదీ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. కాగా, అనేక కారణాలతో తమ పార్టీ ఎమ్ఎన్ఎస్ పూర్తిగా బలహీనపడడంతో ఉనికి కోసం రాజ్ ఠాక్రే హిందీ భాషపై యుద్ధం సాకుతో ఇప్పుడు ఉద్ధవ్ ఠాక్రేతో చేతులు కలుపుతున్నారు.

శివసేన స్థాపనలో బాల్‌ఠాక్రే ఆశయాలకు ఉద్ధవ్ తిలోదకాలిచ్చారు. దీర్ఘకాలం బీజేపీతో కలిసి సాగిన ఆయన 2019 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పీఠంపై ఆశతో పార్టీ సిద్ధాంతాలకి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారు. తండ్రి శత్రువుగా భావించిన కాంగ్రెస్‌తో జత కట్టారు. ఆ ఎన్నికల్లో బీజేపీతో పొత్తుతో పోటీ చేసిన ఉద్ధవ్ పొత్తు ధర్మానికి విరుద్ధంగా ముఖ్యమంత్రి పీఠం కోసం కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిశారు. మహా వికాస్ అఘాడీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ముస్లిం బుజ్జగింపు రాజకీయాలకు బాల్ ఠాక్రే పూర్తి వ్యతిరేకమైతే అధికారం కోసం ఉద్ధవ్ ఠాక్రే ఫక్తు లౌకికవాదిగా మారిపోవడం విశేషం. అయోధ్య రామాలయం ఉద్యమంలో తమదే కీలకపాత్ర అని బాలాసాహెబ్ ఠాక్రే గర్వంగా ప్రకటించుకుంటే, ఉద్ధవ్ ఠాక్రే అయోధ్యలో భవ్యమైన రామ మందిర నిర్మాణంపై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఒక్క రామాలయంపైనే కాదు బాల్ ఠాక్రే ఆశయాలకు విరుద్ధంగా పలు అంశాలపై కాంగ్రెస్‌ను మించి సెక్యులర్‌వాదిగా నిరూపించుకున్న ఘనత రాజ్ ఠాక్రేకి దక్కింది.

శివసేన లక్ష్యాలకు ఉద్ధవ్ ఠాక్రే తిలోదకాలు ఇస్తుండడంతో విసిగిపోయిన ‘శివ’ సైనికులు తిరుగుబాటు చేశారు. రెండున్నర సంవత్సరాల అనంతరం శివసేన పార్టీలో చీలికి ఏర్పడి మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం కుప్పకూలింది. 2022 జూన్‌లో బీజేపీ మద్దతివ్వడంతో ఏకనాథ్ శిండే నేతృత్వంలో మహాయుతి కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఇదే సమయంలో మహారాష్ట్ర రాజకీయ కురువృద్ధుడు శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో కూడా చీలిక ఏర్పడింది. అజిత్ పవార్ నేతృత్వంలోని చీలిక వర్గం మహాయుతి కూటమికి మద్దతిచ్చింది. శివసేన, ఎన్సీపీలలో చీలికలొచ్చి పార్టీ పగ్గాల కోసం రెండు వర్గాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. రెండు పార్టీల్లోనూ మెజార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు కూడా చీలక వర్గమైన ఏకనాథ్ శిండే, అజిత్ పవార్ వైపే ఉండడంతో న్యాయస్థానం పార్టీపై హక్కులను వీరికే కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఏక్‌నాథ్ శిండే వర్గానికి శివసేనపై, అజిత్ పవార్ వర్గానికి ఎన్సీపీపై పూర్తి హక్కులు లభించాయి. బాల్ ఠాక్రే స్థాపించిన శివసేన పగ్గాలు కింద స్థాయి కార్యకర్త నుండి ఎదిగిన ఏకనాథ్ శిండేకు దక్కడంతో పాటు ఆయన ముఖ్యమంత్రిగా కూడా బాధ్యతలు చేపట్టడంతో వారసత్వ రాజకీయాలు చేయాలనుకున్న ఉద్ధవ్ ఠాక్రే భంగపడ్డారు.

మహాయుతి కూటమిలో బీజేపీ పెద్దన్న పాత్ర పోషించడంతో ఏకనాథ్ శిండే, అజిత్ పవార్ వర్గాలకు భారీ ప్రయోజనం కలిగింది. మహాయుతి కూటమి మహారాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. 288 అసెంబ్లీ స్థానాలకుగాను మహాయతి కూటమి 49 శాతం ఓట్లతో 235 స్థానాల్లో విజయం సాధించగా, మహా వికాస్ అఘాడీ 35 శాతం ఓట్లతో 50 సీట్లకే పరిమితమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 132 స్థానాల్లో గెలవడంతో ఆ పార్టీ నేత ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అయ్యారు.

ప్రాంతీయ పార్టీలు తమ పట్టు కోసం దేశ ప్రయోజనాల కంటే సెంటిమెంట్‌కు, భావోద్వేగాలకే అధిక ప్రాధాన్యతివ్వడం కొత్తేమీ కాదు. దశాబ్దం కిందటే రాష్ట్రంలో పట్టు కోల్పోయిన రాజ్ ఠాక్రే, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉనికి కోల్పోయిన ఉద్ధవ్ ఠాక్రేలకు హిందీ భాష ఒక అస్త్రంగా దొరికింది. జాతీయ భాష హిందీ దేశ ప్రజలందరికీ మాధ్యమంగా ఉండాలనే సంకల్పాన్ని వీరు అడ్డుకుంటున్నారు. భాష అనేది మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక. రాష్ట్రాలకు సంబంధించి ఇదే సూత్రం దేశ వ్యాప్తంగా కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలో మాతృభాషకు మొదటి ప్రాధాన్యతిస్తూనే, హిందీకి ద్వితీయ లేదా తృతీయ భాషగా గుర్తింపు ఇస్తే దేశ ఐక్యత, జాతీయత పెరుగుతుందే కానీ తగ్గదు. రాష్ట్రాభిమానంతో పాటు దేశాభిమానం కూడా చూపించుకోవచ్చు. రష్యా, చైనా, జపాన్. ఇజ్రాయిల్, కొరియా వంటి దేశాల్లో ప్రతి అంశం, ప్రభుత్వ కార్యకలాపాలు వారి జాతీయ భాష మాధ్యమంగానే సాగుతాయి.

మనం జాతీయ భాష మీద ఆ అభిమానం చూపించలేమా..? రాష్ట్రంతో పాటు దేశ గౌరవం కూడా కాపాడాల్సిన బాధ్యత దేశ పౌరులమైన మన మీదా లేదా..? ప్రపంచంలోని, దేశంలోని ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుండి పెట్టుబడులు, పరిశ్రమలు, కంపెనీలు, ఉద్యోగాలు రాష్ట్రానికి రావాలి అయితే అందరికీ మధ్యేమార్గంగా ఉండే జాతీయ భాష హిందీ మాత్రం పనికి రాదా..? మహారాష్ట్రలో గుజరాత్, తమిళనాడు, పంజాబ్, బెంగాల్, కేరళ, కర్ణాటక, తెలుగు రాష్ట్రాల వారు కూడా ఉంటారు. వాళ్లందరూ హిందీలో కాకుండా మరాఠీలోనే మాట్లాడాలనడం ఎంత వరకు న్యాయం..? హిందీ సినిమాల నుండి వచ్చే ఆర్థిక ప్రయోజనాలు కావాలి కానీ, హిందీ భాష పనికి రాదా..? సదరు మహారాష్ట్రీయుల్లో మెదులుతున్న ఇలాంటి న్యాయమైన ప్రశ్నలకు జవాబు లివ్వలేని ఠాక్రే సోదరులు వారి స్వప్రయోజనాల కోసం మహారాష్ట్రలో కృత్రిమ ఉద్యమాన్ని సృష్టించి ప్రజలను రెచ్చగొడుతున్నారు.

త్రిభాష సూత్రంలో భాగంగా హిందీని తృతీయ భాషగా నేర్చుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం జీవో తెస్తే దాన్ని మరాఠీ ఆత్మగౌరవంతో ముడిపెట్టారు. ముంబాయిలో ఒక వ్యాపారి పనివారితో మరాఠీలో మాట్లాడలేదని దాడి చేశారు. ఇదేమిటని అక్కడి వ్యాపారస్తులు ప్రశ్నిస్తే ఉద్యమాలు, బందులతో గలాట చేశారు. ఠాక్రే సోదరుల సైన్యం రాష్ట్రంలో ఉద్రిక్తతలు సృష్టిస్తున్న సందర్భంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను రద్దు చేసుకున్నా, దాన్ని కూడా విజయోత్సవ సభ అంటూ భయాందోళనలు కలిగించారు. ఈ పరిణామాలు, రాష్ట్రంలోని రాజకీయ నేపథ్యాన్ని గమనిస్తే ఠాక్రే సోదరులు తమ ఉనికి, భవిష్యత్ కోసమే ప్రజల్లో గందరగోళం కలిగిస్తున్నారని సుస్పష్టం.

– శ్రీపాద

# పెద్దల సభకు మీనాక్షి జైన్



మధ్యయుగ వలసకాలం నాటి భారత చరిత్ర నిపుణురాలు మీనాక్షి జైన్‌కు తగిన గౌరవం లభించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమెను రాజ్యసభ సభ్యురాలిగా నియమించారు. ఆమె ఢిల్లీలోని గార్గి కాలేజీ, విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. నెహ్రూ మెమోరియాల్ మ్యూజియం అండ్ లైబ్రరీ వ్యవస్థకు కూడా ఆమె సేవలు అందించారు. ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చ్ సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. మధ్య, ఆధునిక భారతదేశ చరిత్రలో మత పరిణామాలు అనే అంశం మీద ఆమె ఆ సంస్థలో పరిశోధన చేస్తున్నారు. మీనాక్షి రచన 'ది బ్యాటిల్ ఆఫ్ రామా: కేస్ ఆఫ్ ది టెంపుల్ ఎట్ అయోధ్య' (2017), 'రామ అండ్ అయోధ్య' (2013) ఎంతో కీలకమైనవి. 'పేరలల్ పాత్‌వేస్: ఎస్సేస్ ఆన్ హిందూ ముస్లిం రిలేషన్స్' (1707–1857) వంటి మరికొన్ని రచనలు కూడా ఎంతో పేరు తెచ్చుకున్నాయి. 2020లోనే ఆమెను కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. సెక్యులరిజం పేరుతో కుహనా మేధావులు, జేఎన్‌యూ ముఠా అయోధ్య విషయంలో ముస్లింలను మోసగించిన తీరును మీనాక్షి జైన్ దేశం ముందు పెట్టారు. ఇదే తరహాలో కుహనా సెక్యులరిస్టు చరిత్రకారుల భరతం పట్టిన మరొక చరిత్రకారుడు కేకే మహమ్మద్. చారిత్రక వాస్తవాలను మరుగు పెట్టడం, వక్రీకరించడం భారత్‌లో ఒక వర్గం చరిత్రకారులకు పనిగా మారింది. అయోధ్య విషయంలో అందుకే వారు సుప్రీంకోర్టుతో చీవాట్లు తినవలసి వచ్చింది.

జైన్‌తో పాటు మరొక ముగ్గురిని కూడా రాష్ట్రపతి రాజ్యసభకు ఎంపిక చేశారు. విదేశ వ్యవహారాల మాజీ కార్యదర్శి హర్షవర్ధన్ ష్రింగ్లా, 26/11 ముంబై పేలుళ్ల కేసును విచారించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్జ్వల్ నికమ్, కేరళ బీజేపీ నేత సి. సదానందన్ మాస్టర్‌లను రాష్ట్రపతి ఎంపిక చేశారు. దేశంలో పలువురు మేధావులు, రచయితలు, సంఘ సేవకులకు ఇలాంటి అవకాశం కల్పిస్తారు. 1994 నుంచి బీజేపీలో పని చేస్తున్న సదానందన్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త. ఆయన రెండు కాళ్లను సీపీఎం గూండాలు నరికేశారు. ఆయనకు మంచి సంఘ సేవకునిగా పేరుంది.

శశి థరూర్ మీద కాంగ్రెస్‌కు పీకల దాకా ఆగ్రహం ఉంది. నాలుగోసారి కాంగ్రెస్ పార్టీ నుంచి లోక్‌సభకు ఎంపీగా ఎన్నికైన థరూర్ తాజాగా 1975 నాటి అత్యవసర పరిస్థితిలో జరిగిన అకృత్యాల గురించి వెల్లడించి, ఆ మంటను ఇంకాస్త పెంచారు. కేరళలోని తిరువనంతపురం నియోజక వర్గంలో ఆయనకు ఇప్పటికీ గట్టి పట్టు ఉంది. ఇది కాకపోయినా ఇప్పుడు కాంగ్రెస్‌కు ఉన్న పరిస్థితిని బట్టి ఆయన మీద క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశమేమీ కనిపించడం లేదనే ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తీక్షణమైన పదజాలంతో ఆయన 1975 నాటి ఆ అత్యాచారాలను ఖండించారు. వీటన్నిటికీ మూలకారణం అత్యవసర పరిస్థితి. దానిని విధించినవారు ఇందిరాగాంధీ.

కాంగ్రెస్ పద్ధతిని, కార్యకలాపాలను తూర్పార పట్టడం శశిథరూర్‌కు కొత్తేమీ కాదు. గతంలోను పలుసార్లు ఆయన సొంత పార్టీ మీద దుమ్మెత్తి పోశారు. ఆఖరికి కాంగ్రెస్‌కు చీడలా తయారైన వంశ పారంపర్య పాలనను కూడా ఆయన వదలి పెట్టలేదు. 2022లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో మల్లికార్జున ఖర్గే మీద పోటీ చేశారు థరూర్. ఇది నిజానికి పెద్ద సవాలు. ఆయనను గాంధీ–నెహ్రూ కుటుంబం ప్రతిష్ఠించింది. ఆయన మీద పోటీ చేయడం నిజంగా ఆ వంశ పాలనను సవాలు చేయడమే. ఇటీవల అయితే ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన సన్నిహితమవుతున్నారని బాహాటంగానే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ నిర్వహించ

# బెంగళూరు, కుక్కలు, ప్రజాధనం




ఈ మధ్య వీధి కుక్కలు మరీ తిక్క రేగినట్టు ప్రవర్తిస్తున్నాయి. వీధి కుక్కలేం ఖర్మ, పెంపుడు జాగిలాలు సైతం యజమానుల మాట వినడం బహు అరుదే. చిన్నారుల మీద పడి వీధి కుక్కల గుంపులు కరచి చంపుతున్నట్టు వార్తలు కూడా వస్తున్నాయి. దీనిని నివారించి తీరాలి. కుక్కల స్వైర విహారానికి సంబంధించిన వార్తలు చదువుతుంటేనే కన్నీళ్లు వస్తాయి. ఇందుకు బృహత్ బెంగళూరు మహానగర పాలిక సంస్థ కుక్కలు సైతం ఉలిక్కిపడే పథకం రూపొందించింది. అందుకయ్యే ఖర్చు అక్షరాలా రూ. 2.9 కోట్లు. పది లక్షలు తక్కువగా మూడు కోట్లు. కుక్కలు రెచ్చిపోకుండా వాటికి నిత్యం ఆహారం సరఫరా చేస్తారు. ఆ విధంగా కుక్కలని మచ్చిక చేసుకుని, వాటిని శాంతింప చేస్తారట. ఇక ప్రజలకు దానంతట అదే భద్రత ఏర్పడుతుందట. ఇంతకీ కుక్కలకి నిత్యం అందించే ఆ ఆహారం ఏమిటి? చికెన్ రైస్. కోడికూరతో విందు అనుకోవచ్చు. ఇంకా ఇతర వంటకాలు కూడా ఉన్నాయి. ఇలా చేస్తే కుక్కలు మనుషులతో స్నేహంగా ఉండడమే కాకుండా, చెప్పిన మాట విని, బుద్ధిగా మొరగడం కూడా మానేస్తాయని ఎవరు సలహా ఇచ్చారో మరి! ఏ పశువైద్య నిపుణుడి నివేదిక మేరకు జరుగుతున్నదో!

ఈ పథకం దశలవారీగా అమలు చేస్తారట. మొదట 5000 కుక్కలకి ఈ పథకం అందిస్తారు. బెంగళూరు నగరంలో మొత్తం 2.8 లక్షల కుక్కలు ఉన్నాయని అంచనా. మొత్తం ఎనిమిది జోన్‌లలో ఆ ఐదువేల శునకాలకి తొలి దశలో భోజనం ఏర్పాటు ఉంటుంది. నిత్యం వీటికి 367 గ్రాముల ఆహారం అందిస్తారు. 15 కిలోలు ఉండే కుక్కకి ఇది చక్కని పౌష్టికాహారం. ఒక్కొక్క భోజనం రూ. 22.42. ఇందులో 150 గ్రాముల కోడి మాంసం (ఇది ప్రోటీను లోపాన్ని నివారిస్తుంది), 100 గ్రాముల అన్నం (కార్బోహైడ్రేట్స్ కోసం), 100 గ్రాముల కూరగాయలు (మినరల్స్), 10 గ్రాముల తైలం (కొవ్వు) ఆ భోజనంలో ఉంటాయి. ఈ పథకం ప్రయోగాత్మ

# కాంగ్రెస్‌లో శశి తెచ్చిక ఎమర్జెన్సీ కాక



వలసిన అవసరం గురించి, ఇస్లామిక్ ఉగ్రవాదులను పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న తీరును ప్రపంచ దేశాలకు తెలియచేయడానికి పంపించిన ఎంపీల బృందాలలో ఆయన కీలకపాత్ర కూడా పోషించారు. నిజానికి ఆ అవకాశం కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. అందుకు కారణాలు లేకపోలేదు. ఆయన రాజకీయాలలోకి రాకముందు ఐక్యరాజ్యసమితిలో చిరకాలం భారత దౌత్య వ్యవహారాలు చూశారు.

స్వరాష్ట్రం కేరళలో కాంగ్రెస్ శాఖ కూడా థరూర్ పట్ల గుర్రుగానే ఉంది. కానీ ఆయనకు ప్రజానీకంలో ఉన్న ఆదరణ ఆయనను కాపాడుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడాయన. అత్యున్నత విధాన రూపకర్తలలో ఒకరు. ఇక్కడే కాదు, విదేశాలలోను ఆయనకు అభిమానులు ఉన్నారు. రచయితగాను ఆయన స్థానం పెద్దదే. ఆయన గతంలో ఎమర్జెన్సీ చర్యలకు ఆగ్రహించి ఇందిర, సంజయ్‌లకు వ్యతిరేకంగా ఒక వేదికను కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆయన ఐక్యరాజ్యసమితి నుంచి వచ్చేసిన తరువాత కాంగ్రెస్ పార్టీలోనే చేరారు. ఇప్పుడు ఆ చీకటియుగం 50 ఏళ్ల సందర్భంలో ఆయన భారత్‌కీ, ప్రపంచానికీ అత్యవసర పరిస్థితి పాఠాలు పేరుతో ఈ వ్యాసం మలయాళంలో రాశారు. ఎమర్జెన్సీ విధించే నాటికి తాను భారత్‌లోనే ఉన్నానని, కానీ త్వరలోనే చదువు కోసం అమెరికా వెళ్లానని, కానీ మిగిలిన అత్యవసర పరిస్థితిని అక్కడి నుంచే గమనించానని ఆయన వ్యాసంలో పేర్కొన్నారు. ఎమర్జెన్సీ తొలగించిన తరువాత దేశంలో చెలరేగిన హాహాకారాలు తనను బాధించాయని కూడా పేర్కొన్నారాయన. రాజన్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి పోలీసు కస్టడీలో మరణించినది కూడా అప్పుడే. అది కేరళలోనే జరిగింది. మలయా ళంలో రాసిన ఆ వ్యాసం ఇప్పుడు బాగా వ్యాప్తిలోకి వచ్చింది. రాజ్యాంగ ఉల్లంఘనలతో మానవ హక్కులు ఎంత దారుణంగా భంగపడినాయని ఆయన విశ్లేషిం చారు. ఇందులో సంజయ్‌గాంధీ పాత్రను కూడా గుర్తు చేశారు. క్రమశిక్షణ, వ్యవస్థను సరిచేయడమంటూ అతిని ప్రదర్శించి ఎవరినీ మాట్లాడకుండా చేశారనీ, ఆ మౌనంలో తీవ్ర క్రూరత్వం ఉందని ఆయన ఆరోపిం చారు. అందుకు ఉదాహరణగా బలవంతపు శస్త్ర చికిత్సల శిబిరాలని గుర్తు చేశారు థరూర్. ఈ విమర్శ లన్నీ బీజేపీ చేస్తున్నవే. అత్యవసర పరిస్థితి కాలాన్ని చీకటియుగమని బీజేపీ అభివర్ణి స్తున్నది. అసలు ఎమర్జెన్సీని ప్రకటించిన జూన్ 25వ తేదీని మోదీ వచ్చిన తరువాత సంవిధాన్ హత్యా దివస్‌గా ప్రకటించారు. అంటే రాజ్యాంగాన్ని హత్య చేసిన రోజు అని. మరొకపక్క త్వరలో కేరళ అసెంబ్లీకి జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ తరపు ముఖ్యమంత్రి అభ్యర్థిగా శశిథరూర్ పేరును ఎక్కువ మంది స్వాగతిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అడుగు వేస్తుందో చూడాలి. పెద్ద ఇరకాటమే.

కంగా ఇప్పటికే అమలులో ఉంది. ప్రతి జోన్‌లోను 500 మంది పశు శ్రేయోభిలాషులు నగరంలోని అన్ని ప్రాంతాలలోను 25,000 కుక్కలకి ఆహారం అందిస్తున్నారు. ప్రతి జోన్‌లోను 400 నుంచి 500 కుక్కలను ఎంపిక చేస్తారు. 100 నుంచి 125 కేంద్రాల ద్వారా వాటికి ఆహారం అందిస్తారు. ఈ కేంద్రాల దగ్గర కుక్కలు చేసే గలీజంతా శుభ్రం చేసే పని కూడా నిర్వాహకులదే. ఇది ప్యాకేజీలో భాగమని పశు సంవర్ధక శాఖ కమిషనర్ వికాస్ కిశోర్ తెలియచేశారు. ఇలాంటి పథకం ఈ దేశం లోనే ప్రప్రథం, అసాధారణం, అద్భుతం అన్నాడు మరొక కార్పొరేషన్ ఉద్యోగి. కానీ కొందరికి ఇదంతా చూసి కడుపు మండిపోతోంది. వాటికి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేసి, వాటి సంఖ్య తగ్గించకుండా ఇలా ప్రజాధనంతో వాటిని మేపడం ఏమిటి అంటున్నారు. కానీ శునక ప్రేమికులు మాత్రం ఆహా ఏమి కనికరం అంటున్నారు.

తాజావార్త: గోవా ప్రభుత్వం యానిమల్ బ్రీడింగ్ అండ్ డొమిస్టికేషన్ బిల్లు (2025)ను ఆమోదించ బోతున్నది. దీని ప్రకారం క్రూరంగా ఉండే విదేశీ జాతి కుక్కలను దిగుమతి చేసుకోవడం, పెంచడం నిషేధం. అవి ఎవరినైనా కరిస్తే యజమానికి మూడు మాసాలు జైలు, రూ. 50,000 జరిమానా ఉంటాయి.

# పాకిస్తాన్‌ను సమర్థిస్తేనే నేరం కాబోదు: అలహాబాద్ హైకోర్టు



**భా**రత్ పేరును ప్రస్తావించకుండా, మరే ఇతర ఉదంతాన్ని పేర్కొనకుండా కేవలం పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చినంత మాత్రాన దానిని నేరం కింద చూడడానికి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్టు కాదని అలహాబాద్ హైకోర్టు రూలింగ్ ఇచ్చింది. భారతీయ న్యాయ సంహిత దీనిని పీనల్ అఫెన్స్‌గా పరిగణించిందని జస్టిస్ అరుణ్ కుమార్ సింగ్ దేష్వల్ ధర్మాసనం ఈ రూలింగ్ ఇచ్చింది. 18 ఏళ్ల రియాజ్ అనే వ్యక్తికి సంబంధించిన బెయిల్ పిటిషన్ మీద జరిగిన వాదోపవాదాల సందర్భంగా ధర్మాసనం ఈ అభిప్రాయం వ్యక్తం చేసింది. రియాజ్‌ను సంహిత 152 (సార్వభౌమాధికారానికి, దేశ ఐక్యతకు, సమైక్యతకు ప్రమాదకరంగా తయారు కావడం వంటి చర్యలు)సెక్షన్ కింద అరెస్టు చేశారు. "ఏది ఏమైనా మేం సమర్థించేది కేవలం పాకిస్తాన్‌ను" అంటూ ఇతడు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టాడు. ఇందులో భారత్‌ను అవమానించే ఎలాంటి ప్రస్తావన లేదని కోర్టు అభిప్రాయపడింది. కేవలం పాకిస్తాన్‌కు మద్దతు మాత్రమే కనిపిస్తుంది. భారత్ పేరును ప్రస్తావించలేదు. ఏ ఉదంతం గురించి పేర్కొనలేదు. కాబట్టి ఈ రాతలు బీఎన్ఎస్ 152 సెక్షన్ కింద కేసు నమోదు చేసేందుకు ప్రాథమిక సాక్ష్యాధారాలు కాలేవని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. వేర్పాటువాదానికో, మనోభావాలను రెచ్చగొట్టడమో, సాయుధ తిరుగుబాటుకు ప్రోత్సహించడమో ఉంటేనే ఆ సెక్షన్ వర్తిస్తుందని కోర్టు చెప్పింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఇమ్రాన్ ప్రతాప్‌గఢి కేసును ధర్మాసనం ఉదహరించింది.



# కేరళ విద్యా మంత్రి కొత్త సిలబస్

"ఇలా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్నో, లేకపోతే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాన్నో అడగగలరా?" అన్నారు ఆయన. ఎందుకన్నారు? ఆయన ఎవరు? ఆయన కేరళ విద్యాశాఖ మంత్రి వి. శివన్‌కుట్టి. ఇక పూర్వాపరాల లోకి వెళ్లక తప్పదు. పాఠశాల విద్యలో మేం ఏవో మార్పులు చేస్తే నిలదీస్తున్న ఈ ముస్లిం సంస్థలు ఆ రెండు బీజేపీ పాలిత రాష్ట్రాలను నిలదీయ గలవా? అంటున్నారాయన. కేరళలో ఉన్నది వామపక్ష కూటమి ప్రభుత్వం కాబట్టే అడుగుతున్నారు కదా! అని కూడా వాపోయారు. చివరికి ఆయన తేల్చినదేమిటీ అంటే, ఒక వర్గం కోసం బడి వేళలు మార్చడం అసాధ్యం అనే. ప్రభుత్వం మిగిలిన వర్గాల నుంచి వచ్చిన లక్షలాది విద్యార్థులను కూడా దృష్టిలో ఉంచుకుంటుంది కాబట్టి వారి శ్రేయస్సును కూడా చూడాలి కాబట్టి ఇలాంటి నిర్ణయం తీసుకుంది అని వివరించారు. రాష్ట్రంలో బడి వేళల్లో మరొక 30 నిమిషాలు పెంచడం కేవలం హైకోర్టు నిర్ణయం మేరకే జరిగిందని చెప్పారు. కాబట్టి ఇందులో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే న్యాయపరంగానే తేల్చుకోవాలని చెప్పేశారు. 30 నిమిషాల సమయం పెంచిన నేపథ్యంలో బడి వేళలు మారాయి. దీనితో వెంటనే ముస్లిం వర్గాల నుంచి అభ్యంతరాలు వచ్చేశాయి. కేరళలోనే బలమైన సంస్థా కేరళ జెమ్ ఇయాతుల్ ఉలేమా కూడా వ్యతిరేకించింది. కేరళలో అత్యధిక సున్నీ ముస్లింల మద్దతు ఉన్న పెద్ద సంస్థ ఇది. అయినా ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల మీదే కోర్టు ఆదేశాలు అమలు చేస్తున్నది కానీ, మదర్సాల జోలికి పోలేదు, అయినా వారికి అభ్యంతరాలు రావడం సరికాదని కూడా తేల్చారు. కాబట్టి వీరి కోసం (ముస్లింల కోసం) బడి వేళలు మార్చడం సాధ్యం కాదని కుండ బద్దలుకొట్టారు. అయినా ప్రభుత్వ నిర్ణయంలో మత సంస్థలు అనవసరంగా జోక్యం చేసుకుంటున్నాయని కూడా సన్నాయి నొక్కులు నొక్కారు. ఇయాతుల్ ఉలేమా ప్రభుత్వ నిర్ణయం మీద రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని ప్రయత్నిస్తున్న సందర్భంలో మంత్రి ఈ ప్రకటన చేశారు. పెంచిన 30 నిమిషాలలో 15 నిమిషాలు ఉదయం మిగిలిన 15 నిమిషాలు సాయంత్రం పెంచారు. అన్నట్టు శుక్రవారాన్ని మినహాయించారు కూడా. విద్యా సంవత్సరంలో 220 రోజులు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏమైనా బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లింలు ప్రధాన స్రవంతిలో కలిశారని కమ్యూనిస్టు మంత్రి ఇలా పరోక్షంగా తెలియచేయడం శుభ పరిణామమే.



ఆ ప్రత్యేక రైలు పేరు 'స్వర్ణిమ్ భారతయాత్ర' పర్యాటక రైలు. భారత్ గౌరవ్ పథకం కింద ఆరంభిస్తున్నారు. ఆగస్ట్ 14, 2025 నుంచి ప్రారంభం కానున్న ఈ పర్యాటక రైలుకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. భారతదేశంలోని పలు ఆధ్యాత్మిక, చారిత్రక ప్రదేశాలతో పాటు, స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలకు వేదికలైన ఇతర ప్రదేశాలను కూడా దీని ద్వారా సందర్శించవచ్చు. ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ రైలుకు పచ్చ జెండా ఊపనున్నారు. దీని తొలి మజిలీ సబర్మతి (అహమ్మదా బాద్). ఇది గాంధీజీ ఉద్యమ కేంద్రమని తెలిసిందే. ఆ రాష్ట్రంలోనే ఉన్న అదాల్జీ మెట్ల బావిని కూడా తరువాత చూసే అవకాశం ఇస్తారు. ఇది 15వ శతాబ్దానికి చెందిన అద్భుత కట్టడం. ఆపై పురాతన సూర్యాలయం ఉన్న మోధెరాకు వెళు తుంది. పతాన్ అనే చోట ఉన్న రాణికి వవ్ తరువాత చూస్తారు. దీనిని సాంస్కృతిక వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది. తరువాత యాత్రాస్థలి కెవాడియా. దేశంలోనే ఎంతో ఖ్యాతి గాంచిన స్టాట్యూ ఆఫ్ యూనిటీ (పటేల్ ప్రతిమ) ఇక్కడే ఉంది. తరువాత సర్దార్ సరోవర్ డ్యామ్ యాత్ర. పుణేలో ఆగాఖాన్ భవనం (క్విట్ ఇండియా ఉద్యమంలో అరెస్టయిన గాంధీ తదితరులను ఇక్కడే ఉంచారు), భీమాశంకరంలోని జ్యోతిర్లింగ దర్శనం, ఛత్రపతి శంభాజీనగర్ (పాత ఔరంగాబాద్),



# దొరికిపోతున్న దొంగబాబాలు

ఉదర నిమిత్తం బహుకృత వేషం అన్నారు శంకర భగవత్పాదులు. పైగా కాషాయం ధరించి ప్రజలను మోసగించేవారి గురించే. ఆయన మహానుభావుడు. అది నిత్యం సత్యం. ఉత్తరాఖండ్ ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కాలనేమి' కింద 82 మంది దొంగబాబాలు, సాధువులు దొరికిపోయారు. జూలై 13న ఆ రాష్ట్ర పోలీసులు ఈ లెక్కల గురించి చెప్పారు. జూలై 11వ తేదీన ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఆదేశాల మేరకు పోలీసులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో బాంగ్లాదేశ్ నుంచి వ్చిన రుక్న్ రకామ్ అనే షా ఆలం కూడా ఒకరు. ఇతడిని సాహస్‌పూర్ ప్రాంతంలో అరెస్టు చేశారు. కాలనేమి అనే రాక్షసుడు దేవగణంలోని వాడినని చెప్పుకుని మోసం చేయడానికి ప్రయత్నించినట్టు పురాణాలు చెబుతాయి. అందుకే దొంగబాబాలు, ఆధ్యాత్మికవేత్తల పీడ వదిలించడానికి చేపట్టిన పథకానికి ఈ పేరు పెట్టారు. వీరంతా ప్రజలను మత విశ్వాసాల పేరుతో దోచుకుంటూ, సనాతన ధర్మానికి చెడ్డపేరు తెస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు. ఉత్తరాఖండ్ చేపట్టిన ఈ పథకాన్ని పలు హిందూ సంఘాలు స్వాగతించాయి.



## ఆధ్యాత్మిక, చారిత్రక స్థలాలకు ఉమ్మడి యాత్ర

అజంతా, ఎల్లోరా గుహలను కూడా యాత్రికులు చూస్తారు. ఆపై ఘుశ్నేశ్వర్‌లోని జ్యోతిర్లింగ దర్శనం ఉంటుంది. ఆపై ఝాన్సీ కోట, ఓర్చాలోని పురాతన రామాలయం దర్శనాలతో యాత్ర ముగుస్తుంది. అత్యంత ఆధునిక సౌకర్యాలతో ఫస్ట్‌ఏసీ, సెకెండ్ ఏసీ, థర్డ్ ఏసీలలో ప్రయాణం ఉంటుంది. 150 మంది యాత్రికులకు మాత్రమే అనుమతి ఉంటుంది. తొమ్మిది రాత్రులు, పది రోజుల యాత్ర ఇది. థర్డ్ ఏసీ ధర రూ. 71,585, సెకెండ్ ఏసీ రూ. 81,675, ఏసీ క్యాబిన్ రూ. 94,845, ఏసీ కూపే రూ 1,01, 430. త్రీస్టార్ హోటల్ వసతి, శాకాహార భోజనం, ఆయా స్థలాలకు ఏసీలో వాహనాలలో తీసుకువెళ్లే వ్యయం ఇదంతా ఇందులోనే.

# మతమార్పిడులలో ఎడారి మతాల కొత్త కుట్ర



హిందువులను మతం మార్చడానికి ఎడారి మతాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో జలాలుద్దీన్, చాహన్‌గూర్ బాబా, నవీన్ బావే ఇవన్నీ ఒకడి పేర్లే. పేరుకు ఆధ్యాత్మికవేత్త అయిన ఇతడు బలవంతంగా, లేదా ప్రలోభాలతో 1500 హిందూ మహిళలను ఇస్లాంలోకి మతం మార్చాడు. వీరు కాక వేలాదిగా ఇతర హిందువేతరులను కూడా మతం మార్చాడు. ఇతడిని ఉత్తరప్రదేశ్ యాంటి టెర్రరిజమ్ స్క్వాడ్ అరెస్టు చేసింది. పుట్టలో పాము పిల్లలు బయటకి వస్తున్నట్టు మత మార్పిడులకు తోడు బాబా లీలలు ఒకటొకటిగా బయటపడ్డాయి. ఇతడు అటు ఐఎస్ఐతోను, ఇటు క్రిస్టియన్ మిషనరీలతోను సమన్వయం చేసుకుంటూ తన దేశ విద్రోహ కార్యకలాపాలను సాగిస్తున్నాడు. నలభయ్ బ్యాంక్ ఖాతాలు ఉన్నట్టు తేలింది. దాని ద్వారా రూ.106 కోట్లు ముట్టాయని కూడా తేలింది. పేద మహిళలను, వితంతువులను, నిరాశ్రయులను లక్ష్యం చేసుకుని మతాంతరీకరణ చేయడమే ఇతడి పని. ఇతడు తన పనిని ఉత్తరప్రదేశ్‌కే కాదు, భారతదేశంలోని కొన్ని ప్రాంతాలకు కూడా విస్తరించాడు. ఇతడి మతమార్పిడి కార్యక్రమాల ఆచూకీ తెలిసిన తరువాత స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నిఘా వేసి పట్టుకుంది. ఇతడో బాబాగా చలామణి అవుతున్నాడు. దర్గాల దగ్గర దుకాణాలు పెట్టి ఉంగరాలు ఇవ్వడమే ఇతడు, ఇతని మనుషులు చేసేవారు. ఇది ముంబైలో విరివిగా సాగించాడు. అలా ఇతడి ఖ్యాతి అంతర్జాతీయ స్థాయికి చేరింది. ఇలాంటి పనులు చేసే సిండికేట్‌లో సభ్యుడిని చేసింది. గల్ఫ్ దేశాలలోని కొన్ని సంస్థలు ఇతడికి బాగా సాయం చేసేవి. ఇతడు సంవత్సరానికి ఒకసారి చాంద్ ఔలియా దర్గా దగ్గర ఈ బాబా పెద్ద ఎత్తున అతిథులను పిలిచి కార్యక్రమం నిర్వహిస్తాడు. ఇందులో విదేశీయులు కూడా ఉంటారు. ఆ సమయంలోనే మరిన్ని మతాంతరీకరణలకు పథకాలు వేస్తాడు. ప్రజలను ప్రలోభ పెడుతూ ఉంటాడు. ఇతడి స్వస్థలం బలరాంపూర్. అక్కడ జనాభా సమీకరణలను మార్చడానికి ఇస్లామిక్ దవాలను, మదర్సాలను ఏర్పాటు చేశాడు. ఇప్పుడు అక్కడ బాబా అక్రమంగా ప్రభుత్వ స్థలాలలో నిర్మించిన అన్ని కట్టడాలను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇతడి పలుకుబడి పేదలు, నిరాశ్రయులకే పరిమితం కాదు. పోలీసు వ్యవస్థలో కూడా ఉంది. తన విమర్శకుల నోళ్లు నొక్కడానికి బాబా పోలీసులకు, స్థానిక అధికారులకు పెద్ద ఎత్తున లంచాలు ఇచ్చేవాడని ప్రత్యేక దర్యాప్తు బృందం తనిఖీలలో తేలింది.

ఇస్లాం మతోన్మాదంలోని దూకుడు, క్రైస్తవంలోని చాప కింద నీరు శైలులు ఇతడి పనిలో కనిపిస్తాయి. తన ప్రయోగాలన్నీ భారత్–నేపాల్ సరిహద్దులలోని పేద కుటుంబాల మీద చేశాడు జలాలుద్దీన్. అక్కడి బలరామ్‌పూర్, శ్రావస్తి, బహ్రాయిచ్, సిద్ధార్థనగర్, మహరాజ్‌గంజ్‌లలో ఇతడు రాజ్యమేలుతున్నాడు. క్రైస్తవ మిషనరీలు విద్య, వైద్యం పేరుతో ఆయా జిల్లాలలోని హిందూ కుటుంబాల స్థితిగతులు, ఆర్థిక పరిస్థితుల గురించి జలాలుద్దీన్‌కు సమాచారం ఇచ్చేవి. పనిలో పనిగా వాళ్లు రాజకీయంగా ఎటు వైపు ఉన్నారో కూడా తెలియచేసేవారు. దానికి తగ్గట్టు ఇతడు ప్రణాళికలు వేసేవాడు. జలాలుద్దీన్ మతమార్పిడి లక్ష్యం ఈ విధంగా తయారు చేసుకునే వాడని నిఘా వర్గాలు చెప్పాయి. జలాలుద్దీన్ మనుషులు కొన్ని 'విజయగాథలు' కూడా వినిపించేవారు. అంతకు ముందు పేద హిందూ దంపతులు మతం మారి బావే, నస్రీన్ అయ్యారని ఇప్పుడు పెద్ద భవంతిలో దాని ముందు ఒక పెద్ద కారుతో తులతూగిపోతున్నారని చెప్పేవారు. అవన్నీ అల్లా సమకూర్చాడని కూడా నమ్మబలికే వారు. దర్యాప్తులో తేలిందేమిటీ అంటే, అది ఏ దేవుడూ ఇచ్చింది కాదు, విదేశాల నుంచి వచ్చిన అక్రమ నిధులతోనే సమకూరాయని అధికారులు తేల్చారు. ఆ సరిహద్దు జిల్లాలలో జలాలుద్దీన్ మనుషులు తరుచు నిత్యావసరాల సంచులను పేదల ఇళ్లకు తీసుకుపోయి అందించడం కనిపించేది. కానీ వీళ్లు సామదాన భేద దండోపాయాలన్నీ ప్రయోగించేవారని తేలింది. జలాలుద్దీన్ ముఠా యాభయ్ మంది యువకులు. జలాలుద్దీన్ ఆధ్యాత్మిక గురువు. వీళ్లంతా ఆధ్యాత్మిక సేవకులూనట. నిజంగా వీళ్ల పని జనాన్ని బెదిరించడం, లొంగదీసుకోవడమే. మాట వినకపోతే హింస తప్పదని కూడా హెచ్చరించేవారని తేలింది. ఒళ్లు దాచుకోకుండా సేవలు చేస్తున్న శిష్యగణానికి జలాలుద్దీన్ సకల సదుపాయాలు కల్పించాడు. అందుకు బలరామ్‌పూర్‌లో విలాసవంతమైన భవంతి నిర్మించాడు. దీనినే ఇప్పుడు టాస్క్‌ఫోర్స్ కూల్చేసింది. ఇందులో ప్రతి 'ఆధ్యాత్మిక సేవకు'డికి ఒక్కొక్క గది. వీళ్ల మీద మతమార్పిడి, బెదిరింపులు, దాడి చేయడం వంటి ఆరోపణలతో కేసులు నమోదయ్యాయి. కానీ పోలీసులు లంచాలు మరిగి వాళ్ల జోలికి వెళ్లలేదు.

ఇప్పుడు జలాలుద్దీన్‌తో పాటు అతడి సన్నిహితుడు నస్రీన్‌ను కూడా అరెస్టు చేసి ఏడు రోజుల కస్టడీకి పంపించారు. క్రైస్తవ మిషనరీల సాయంతో దేశాన్ని ఇస్లామీకరించే ఈ ప్రయత్నం కొత్త కుట్రగానే భావించవచ్చు. హిందూ సమాజం మీద జరుగుతున్న దాడులలో ఇదొక కొత్త కోణం కూడా. ఈ బాబావన్నీ భారత వ్యతిరేక, సమాజ వ్యతిరేక కార్యకలాపాలేనని సాక్షాత్తు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించవలసి వచ్చింది.

కథ

# వేదాశీర్వచనం

-పొంద్రంకి సుబ్రమణి

ఆ రోజు గరుడ పౌర్ణమి. ఊరు నలువైపులా గుడిగంటలు వివిధ మంగళకర అంకితార్చనలకు గుర్తుగా వినసొంపుగా మోగుతూనే ఉన్నాయి. మాధవి త్వరత్వరగా వంటగదిని శుభ్రం చేసుకుని ఎక్కడివక్కడ పడి ఉన్న సామానంతటినీ సర్ది కూతుర్నీ కొడుకునీ ఇక టీవీ చూడటం చాలించమని పురమాయించి ఇద్దర్నీ పడుకోబెట్టి, నిలువుటద్దం ముందు నిల్చుని పొడవాటి పూలజడను తృప్తిగా సరిచూసుకుంది. తన జీవన సహచరుడికి తన ఒత్తయిన కేశ సంపదంటే వల్లమాలిన ఇష్టం. పెళ్లినాడు తన వాల్జడ చూసి యేదో హృద్యంగా అన్నాడు. 'అరాళ కుంతల' అని అర్థం, పాములా మెలికలు తిరిగిపోయే సిరుల కురుల సంపదన్న మాట. మనసున నవ్వుకుంటూ గుండ్రటి బొట్టుని మరింత గుండ్రంగా దిద్దుకుని తన కోసం ఎదురు చూస్తూన్న రఘునందన్ గదిలోకి అడుగులు వేసింది. అందంతో అల రారుతూ గంధర్వస్త్రీ వరూధినిలా హోయలు పోతూ ఎట్టెదుట నిల్చున్న భార్యను చూసి నవ్వాడు రఘునందన్ మోహనకరంగా- "నిన్నిప్పుడు ఎవరు చూసినా ఎక్కడ చూసినా ఇద్దరు బిడ్డల తల్లివనుకోరోయ్" అన్నాడు. దానికామె వెంటనే స్పందించకుండా దగ్గరకు వచ్చి మరింత మోహనకరంగా నవ్వింది-"మరెలా అనుకుంటారు?"మళ్లీ నవ్వి అన్నాడతను-"ఎంత దూరం నుంచి చూసినా ఏ కోణం నుంచి ఫోకస్ చేసి చూసినా జక్కన చెక్కిన శిల్పంలాగే ఉంటావు. ఈ అందం ఈ సొగసు రేపు పెరిగి పెద్దయిన తరవాత నా బంగారు కూతురుకి వస్తాయో లేదో మరి! అన్నట్టు నాకిప్పుడు చటుక్కున చెళ్లపిళ్ల వారి ముత్తాత నర్సన్నకవిగారి శృంగార భరిత పద్యం మనసున మల్లెల వాసనలా గుప్పుమంటుందోయ్! చెప్పకపోతే గుండె తరిగిపోతుందోయ్" అన్నాడు.

మాధవి మరింత మురిపెంగా నవ్వుతూ- "అలాగా! మరి ఆగడం దేనికి? తెలుగులో మీది ఎమ్.ఏ కదూ! మరిక పడక గదిని తెలుగుపదాల సౌరభాలతో గుబాళింప చేయండి".

అతడీసారి మత్తయిన కళ్లతో కైపుగా చూసాడు-"ఊహుం! నా వంతు నాకు పడేస్తేగాని నాకు మూడ్ రాదు"

"ఇదేవిటండీ సర్కారువారి ఆఫీసుల్లో చేతులు చాచినట్టు పెళ్లాం వద్దకూడానా!" అంటూ రఘునందన్ నుదుట మృదువుగా ముద్దుపెట్టుకుంది మాధవి. ఇప్పుడామె అంచెలంచెలుగా ఓ యోచన ప్రకారం భర్తకు చేరువవుతూంది. విషయం ఉచ్చ ఘట్టానికి రానంత వరకూ ఆమె అలాగే భర్త చెప్పినట్టు గిరిగీసుకున్నట్లు అనుసరిస్తూ కోర్కెల చెదుగుదు



ఆట ఆడాలన్న తీర్మానంతోనే వచ్చింది.

"అబ్బ!ఎంత హాయిగా ఉందనుకున్నావు!" అప్పుడామె కళ్లింతలు చేసుకుని చూసింది-"నేను మురిపెంగా ఒక్క సారేగా తాకాను! అంతలో ఇంతటి మోహమేమిటి? తెలుగు ఎమ్.ఏ వారు మరీ అతిశయంగా మాట్లాడరు కదా!"

"వాస్తవం! నీ నిండు రూపం, నీ మేని సౌరభం-రెండూను నన్ను మైమరపించాయి. ఇక నర్సన్న కవిగారి కవితాత్మక ఝలక్ గురించి ఇప్పుడెందుకు గాని. ఇక మన కవితా వసంత మండపంలోకి చెట్టపట్టాలేసుకుని వద్దామా! "ఊఁ అందామె. అలా సానుకూలంగా స్పందిస్తూ రఘునందన్‌ని గుండెలకు హత్తుకుంది. అతడు భార్య చెంతన ఆనందానుభూతి చెందుతూ అడిగాడు "అదేమిటి, ఈ రోజు నా సతీమణికి అనంత ప్రేమానురాగాలు పుట్టుకొస్తున్నట్టున్నాయి ఈ దీనుడిపైన... కారణమేదైనా ఉందా?'

"ఉంది అందామె"

"అలాగా! మరి తమ కారణాన్ని పద్య రూపంలోనా లేక గానం రూపంలోనా చెప్తావు?" అడిగాడతను. "పద్యం గురించి కాదు-గానం గురించి కాదు. జీవిత సత్యం గురించి"

అదేమిటన్నట్టు చురుగ్గా చూసాడతను. మాధవి విషయానికి రాసాగింది. "ఒకసారి కాదు. రెండుసార్లు కాదు చాలా సార్లే చెప్పాను. మీకు మగపిల్లాడితో బాటు ఒక ఆడపిల్లకూడా ఉందనుకోండి. కొడుకుతో బాటు దానిని కూడా చదివించి పెద్దచేయాలని. కాబట్టి గట్టితనం, ప్లస్ చతురత సముపాళ్లలో అలవర్చుకోమని-"

రఘునందన్ వింతగా చూసాడు. "అదేమిటోయ్ నాగురించి ఏమీ తెలియనట్టు అలాగంటావు! నేను రెగ్యులర్‌గా జిమ్ కి వెళ్తున్నానని నీకు తెలవదూ! ఆరోగ్యం విషయంలో సమతుల్యత పాటిస్తున్నానన్నది తెలియదూ!"



మాధవి అతడి మాటల్ని కట్ చేసింది. "ఇంతటితో ఈ సరసమూ పరిహాసమూ ఆపుచేస్తారా! ఇది మన కుటుంబ భవిష్యత్తు గురించిన విషయం-కొంచెం సీరియస్ గానే మాట్లాడుకుందాం"

"నువ్వు సీరియస్‌గా ఉన్నావు కాబట్టి నేను కూడా సీరియస్‌గానే ఉంటాను. ఇక కానివ్వు "చూడండి, మంచితనం-అందునా మరీ మంచితనం - ఈరోజుల్లో పనికిరాదంటే పనికిరాదు. మంచితనాన్ని మెతకతనం

**భండారు సదాశివరావు**
**స్మారక దీపావళి కథల**
**పోటీకి ఎంపికైనది**



అనుకుంటారు. ఒకరిని వెనక్కి నెట్టేయకూడదే గాని, స్వప్రకాశం గల వ్యక్తిత్వంతో ముందుకు సాగడంలో తప్పులేదు. అంతేకాక మీ ఆదర్శాలు ఆశయాలూ మీవద్దే ఉంచుకోవాలి, ఎదుటివారిపై రుద్దకూడదు.. వచ్చీపోయినప్పుడల్లా మా ఇద్దరు చెల్లెళ్లు ఏదో ఒకటి చంకన పెట్టుకుని చక్కా వెళ్లిపోతుంటారు. మీరేమో వార్షిక సంబడంలా సంవత్సరానికి ఒక్కసారే నన్ను మా పుట్టింటికి తీసుకు వెళ్తారు. అదీ... నేను అడగ్గా అడగ్గా. అలా ఎప్పుడో ఒకప్పుడు వెళ్తున్నామనుకోండి– వాళ్లిచ్చింది చప్పుడు లేకుండా అందుకుంటున్నామా. అదీలేదు. మీరడగరు– నన్నడగనీయరు. ఇంతకూ ఎందుకు వచ్చిన బెట్టండీ ఇదంతా నా కోసమా అవన్నీ అడగమంటున్నాను? మన బిడ్డలకోసమే కదండీ! మరొకటి దీనికి బదులివ్వాలి. నా పుట్టింట్లో నాకంటూ యేదీ చెందదా? అంతా నా బుజ్జి చెల్లెళ్లకే చెందుతుందా? నోరున్నవాడిదే రాజ్యమన్నట్టు? ఇంతకూ మా మరదుళ్లిద్దరూ లేని వారా? బెల్ట్ షాపులూ., షాపులూ–మెడికల్ షాపులూ ఎన్నెన్ని ఉన్నాయని? వాళ్లకున్న తేడా చెప్పి మిమ్మల్ని కించపర్చాలన్నది కాదు గాని మీకున్నది ఒక బైకు మాత్రం. కాని మా ఇద్దరు చెల్లెళ్లకూ బైకుతో బాటు కారులు కూడా ఉన్నాయి "అంతా విన్న రఘునందన్ ఏమీ అనలేదు. గుండ్రటి భార్య ముఖంలోకి తదేకంగా చూస్తూండిపోయి మెల్లగా పెదవి విప్పాడు– "నువ్వు చెప్పింది నేను పూర్తిగా విన్నాను, కాబట్టి నువ్వు కూడా అడ్డు చెప్పకుండా నేను చెప్పేది వినాలి.. వినమంటున్నాను. అంతే. సరేనా!"

తలూపుతూ భర్త ప్రక్కన వచ్చి కూర్చుంది మాధవి. రఘునందన్ చెప్పసాగాడు "ప్రతి మనిషి అభిప్రాయాలు ఆలోచనలూ చాలావరకు ఆ వ్యక్తి జీవిత నేపథ్యంపైన ఆధారపడి ఉంటాయి బంగారం! ఒక విధంగా చూస్తే ఆ మనిషి వ్యక్తిత్వం కూడా అలానే రూపాంతరం చెందుతూ ఉంటుంది. నాకు ఇద్దరు అక్కయ్యలు. అమ్మానాన్నా మమ్మల్ని బాగా పెంచి పెద్దచేసారు. కాని మా అక్కయ్యలిద్దరి పెండ్లిళ్ల వ్యవహారానికి వచ్చేటప్పటికి తాము తీసిన గోతుల్లో తామే పడ్డారు. మంచి సంబంధాల కోసం వెతుకులాట ఆరంభించారు. కూతుళ్లిద్దరూ సుఖపడతారన్న యావతో పెద్దింటి వాళ్లతో వియ్యమందారు. లాంఛనాల ఒత్తిడి ఎదుర్కొన్నారు. అప్పులపాలయ్యారు. ఎంతగా అంటే అరకు లోయలోని ఊబంతు తీసుకున్న అప్పులు వడ్డీతో సహా కట్టలేక చివరకు ఇంట్లో వంట కూరల్ని తగ్గించారు. సన్నబియ్యం పోయి దొడ్డు బియ్యం వచ్చాయి. అలా క్రమక్రమంగా మా ఇంటి ఆర్థిక పరిస్థితి ఎంతటి అధ్వాన్న దశకు చేరుకుందంటే ఒకరోజు నా హైస్కూలు ఫీజు కట్టడానికి డబ్బులు చాలక అమ్మ అన్నిటినీ తాకట్టుపెట్టింది. మెడలోన ఆ ఒక్క సూత్ర గొలుసు తప్ప సర్వమూ బోసిగా తయారవాల్సి వచ్చింది. ఇదంతా నా చదువు

కుంటుపడకుండా ఉండటానికి అమ్మే నాన్నకు తెలియకుండా చేసింది.. ఇప్పుడు చెప్పు ఇటువంటి దుస్థితి మా ఇంటికి ఎందుకు దాపురించిందని? ఎడతెగని మా బావలిద్దరి కోరికల చిట్టాల వల్లనే కదా! అదంతా కళ్లారా చూసిన తరవాత మనిషన్నవాడు అటువంటి అత్యాశలకు కాదు అటువంటి దుశ్చర్యలకు పాల్పడతాడా? ఇద్దరే ఇద్దరు కూతుళ్ల పెళ్లి చేసేటప్పటికే మా అమ్మా నాన్నా చింకి చాపలా చితికిపోయి నడిరోడ్డున కూర్చుండిపోతే మరి ఏకంగా ముగ్గురు అమ్మాయిల్ని వరుసగా కన్న మీ అమ్మా నాన్న ఎన్ని అవస్థలు పడి ఉంటారని? మీ ముగ్గురినీ ఓ దరికి చేర్చడానికి ఎన్ని ఇక్కట్లు పడి ఉంటారో. నిజం చెప్పాలంటే మగపిల్లల్లు లేని కుటుంబం మీది. మనమే వాళ్లకు ఆసరాగా ఉండాలి. అందరిలాగే అది కావాలి, ఇది కావాలి అని ఆబగా కినుక బెడుతూ వాళ్లను అవస్థల పాలు చేయాకూడదు"

అప్పుడు మాధవి చటుక్కున భర్త నోటికి చేతిని అడ్డం పెట్టింది ఇక చాలన్నట్టు సైగ చేస్తూ అంది "కోపగించుకున్నారా ఆదర్శవీరా!"

"నిజంగా నేను కోపగించుకోవడం లేదు మాధవీ! ఫీలవుతున్నాను. ఈ ఫీలింగుతో చెప్తున్నాను. ఇక నీకెదురవుతూన్న సమస్యల్లా సైకలాజికల్. అన్నీ ఉన్నా ఏదో లేదన్నట్టు ఒక విధమైన శూన్యంలో కొట్టు మిట్టాడుతున్నావు. చివరి వ్యాక్యంగా చెప్తున్నాను. నీకెప్పుడెప్పుడు మీ పుట్టింటికి వెళ్లాలనిపిస్తుందో అప్పుడు నువ్వెళ్లిరా నేను ఆపను. ఎన్నిరోజులంటే అన్ని రోజులుండిరా నేను కాదనను. కాని అక్కణ్ణించి మాత్రం దేనినీ పట్రాకు. పట్టుకు వచ్చి నాలో అలజడి రేకెత్త నీయకు. ప్లీజ్ బి రీజనబుల్"

"మరి వచ్చే దసరాకి మనల్నీ పిల్లలిద్దరినీ

"నిజంగా నేను కోపగించుకోవడం లేదు మాధవీ! ఫీలవుతున్నాను. ఈ ఫీలింగుతో చెప్తున్నాను. ఇక నీకెదురవుతూన్న సమస్యల్లా సైకలాజికల్. అన్నీ ఉన్నా ఏదో లేదన్నట్టు ఒక విధమైన శూన్యంలో కొట్టు మిట్టాడుతున్నావు.



తీసుకుని ఊరికి రమ్మన్నారు ఎన్నిరోజులు లీవు వేస్తారు?" చూసి చెప్తానన్నాడు.

నిజానికి భార్యతో ఆ సంభాషణ జరిగిన తరవాత రఘునందన్‌కి లీవు వేసే అవసరం కలగలేదు. వారం రోజుల్లోపల అతడు ముఖ్యమైన అడ్మినిస్ట్రేటివ్ ట్రెయినింగు కోసం తెలుగుగడ్డ విడిచి ఈశాన్యం వైపు వెళ్లాల్సి వచ్చింది. దట్టమైన అడవుల ప్రాంతం, ఎత్తైన కొండల ప్రదేశం కావడాన టవర్స్ సిగ్నల్స్ సరిగ్గా అందక మాధవితో పిల్లలిద్దరితో మాట్లాడే అవకాశం అనుకున్నప్పుడల్లా దొరికేది కాదతనికి. ఎట్టకేలకు రంఘునందన్ నెలరోజుల ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తి చేసుకుని ఇల్లు చేరాడు. ఇల్లు చేరానన్న ఆనందం పూర్తిగా అనుభవించకముందే అతడు షాక్‌కి గురయాడు భార్య ఇచ్చిన భోగట్టాతో.

పురోహితుల్ని, పంచాంగ నిపుణుల్ని సంప్రదించి హోమ కర్మాదులు కూడా చేసి మాధవి అమ్మానాన్నలి వారణాశి వెళ్లిపోయారు నిరంతరం అక్కడే ఉండిపోవడానికి. విశ్వనాథుడి పాదాల చెంత జపతపాలు చేసుకుంటూ గడపడానికి. కొన్ని క్షణాల వరకూ రఘునందన్ షాక్ నుండి తేరుకోలేకపోయాడు. "ఏమైంది? అంత అకస్మాత్తుగా అంతటి వైరాగ్యం పెంచుకుని వెళ్లిపోయారు కారణం ఏమై ఉంటుంది మాధవీ?"

"మీరనుకుంటున్నట్టు ఏమీ అకస్మాత్తుగా జరగలేదండి. మా నాన్న వారణాశిలో ఉన్న మన తెలుగువాళ్ల సత్రపు ట్రస్టులో చాలా కాలం నుంచే జీవితకాల సభ్యుడు. గంగానది ఆ సత్రపు అటకను ఒరుసుకునే ప్రవహిస్తుంటుంది. జీవనయాత్రలో మిగిలిన రోజులు జపతపాలు చేస్తూ పవిత్ర గంగానది చెంతన ఉండిపోవాలని తీర్మానించారు.

మనల్ని కావాలంటే రావచ్చన్నారు గానివాళ్లు మాత్రం ఇక్కడకు మళ్లీ రానన్నారు మీకు మాత్రం ఈ ఉత్తరం ఇవ్వమన్నారు" అంటూ వాళ్ల నాన్నగారు రాసిన ఉత్తరాన్ని భర్తకు అందిచ్చింది మాధవి. దానిని అందుకుని చదివిన రఘునందన్ బరువుగా నిట్టూర్చాడు. "నాన్నగారేమన్నారండీ?" ఆతృతగా అడిగిందామె.

"నా వంటి కొడుకు తమకు లేకపోయాడు కదానని ఆర్ధ్రతతో కూడిన బాధ వ్యక్తం చేసాడు మీనాన్న"

"ఆ తరువాత ఏమన్నారు?"

"ఇప్పుడువాళ్లుంటూన్న ఇంటినీ–ఊళ్లోని ఐదెకరాల పంటపొలాన్నీ నా పేర రాశారట. పత్రాలు మీ ఫ్యామిలి లాయర్ వద్ద ఉన్నాయట– వెళ్లి తెచ్చుకోమన్నారు. కాదనకుండా ఇక బాడుగింట్లో ఉండకుండా మనల్ని ఆ ఇంటికే వచ్చి ఉండమన్నారు. వాళ్ల ఆశీర్వాదం నాకెప్పుడూ ఉంటుందని దీవించారు.

మాధవి కళ్లు పెద్దవి చేసుకుని చూస్తుండి పోయింది. అంటే.. అమ్మానాన్నలిద్దరూ తనసుకుంటున్నట్టు ఉదాసీనంగా ఉపేక్షగా కాలం గడపలేదన్నమాట. ఇంటికి వస్తూపోతూన్న వాళ్లందరి పోకడనూ గమనిస్తూనే ఉన్నారన్నమాట! చేతనున్న అన్నపు కుండను కుదురులో పెట్టడానికి తగు తరుణం కోసం కాచుక్కూర్చున్నారన్నమాట! అల్లుడికి వారందించినది ఆశీర్వచనం కాదు– వేదాశీర్వచనం!






వచ్చేవారం కథ..

**రాజ్యాధికారం**

– మూరిశెట్టి గోవింద్

మరాఠా మెరుపుతీగ స్మృతి మందన పలు అరుదైన రికార్డులతో భారత మహిళా క్రికెట్‌కే గర్వకారణంగా నిలుస్తోంది. క్రికెట్ మూడు ఫార్మాట్లలోనూ శతకాలు సాధించిన భారత తొలి ఏకైక ఓపెనర్‌గా చరిత్ర సృష్టించింది.



# రికార్డుల ఖజనా.. స్మృతి మందన ...!




భారత మహిళా క్రికెట్ తొలి సూపర్ స్టార్ స్మృతి మందన ఫార్మాట్‌లతో నిమిత్తం లేకుండా అన్న తేడా లేకుండా సెంచరీలు బాదుడుతో ఆకాశమే హద్దుగా రికార్డుల మోత మోగిస్తోంది. ఓపెనర్‌గా, వైస్ కెప్టెన్‌గా భారత విజయాలలో కీలక పాత్ర పోషిస్తోంది.

**మూడు ఫార్మాట్ల 'మహారాణి'...**

భారత మహిళా క్రికెట్లో గత కొద్ది సంవత్సరాలుగా క్రికెట్ మూడు (టెస్టు, వన్డే, టీ-20) ఫార్మాట్లలోనూ నిలకడగా రాణిస్తున్న ఏకైక ఓపెనర్ స్మృతి మందన మాత్రమే. నాలుగు రోజులపాటు సాగే మహిళా టెస్టు క్రికెట్ లేదా 50 ఓవర్ల వన్డే క్రికెట్..20 ఓవర్ల ధూమ్ ధామ్ టీ-20 విభాగాలలో భారత బ్యాటింగ్‌కు వెన్నెముకగా నిలిచిన స్మృతి ఇంగ్లండ్‌తో జరుగుతున్న 2025 సిరీస్‌లోనూ దూకుడు కొనసాగిం చింది. ఇంగ్లండ్ గడ్డపై ఆ దేశ జట్టును ద్వైపాక్షిక సిరీస్ లో 3-2తో ఓడించడంతో పాటు.. తొలిసారిగా సిరీస్ గెలుచుకోడం లోనూ స్మృతి కీలకపాత్ర పోషించింది.

ఇంగ్లండ్‌పై ఓ అంతర్జాతీయ టీ-20 మ్యాచ్‌లో శతకం సాధించిన భారత తొలి మహిళగా సరికొత్త రికార్డు నెలకొల్పింది. టెస్టు, వన్డే ఫార్మాట్లలో గతంలోనే సెంచరీలు సాధించి, టీ-20లోనూ మూడంకెల స్కోరు సాధించడం ద్వారా తనకుతానే సాటిగా నిలిచింది.

**వన్డే క్రికెట్లోనూ అరుదైన రికార్డు..**

50 ఓవర్ల వన్డే సిరీస్‌లో వరుసగా రెండు శతకాలు సాధించిన భారత తొలి మహిళా క్రికెటర్ రికార్డు స్మృతి పేరుతోనే ఉంది.

గతేడాది దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్ ప్రారంభమ్యాచ్ లో 127 బంతుల్లో 117 పరుగులు సాధించి, సిరీస్‌లోని రెండో వన్డేలో సైతం మరో శతకం నమోదు చేసింది.

వన్డే క్రికెట్ చరిత్రలో ఓ మహిళ వరుసగా రెండు సెంచరీలు సాధించడం ఇది 11వ సారి. అంతర్జాతీయ వన్డే మహిళా క్రికెట్ చరిత్రలో గతంలో ఇదే ఘనత సాధించిన వారిలో యామీ సాత్టర్ వెయిట్, జిల్ కినారే, డెబోరా హాకీ, రోల్టాన్, మెగ్ లానింగ్, టామీ బ్యూమోంట్, అలీసా హేలీ, నాట్ స్కైవర్, లారా వూల్వార్ట్ మాత్రమే ఉన్నారు. ఈ హేమాహేమీల సరసన స్మృతి సైతం నిలువ గలిగింది.

**పింక్ బాల్ టెస్టులో రికార్డు...**

సొగసైన ఆటతీరు, కుదురైన బ్యాటింగ్‌కు నిలకడగా రాణించడాన్ని జోడించడం ద్వారా భారత మహిళా క్రికెట్లో స్మృతి తన స్థానాన్ని పదిల పరచుకోవడమే కాదు... పలు అరుదైన రికార్డులకు మెట్లుగా చేసుకొంది. 2014 సీజన్లో ఇంగ్లండ్ ప్రత్యర్థిగా తన తొలి టెస్టుమ్యాచ్ సైతం ఆడిన స్మృతి మహిళలకు సైతం ఐసీసీ ప్రవేశపెట్టిన డే-నైట్ (పింక్ బాల్) టెస్టు క్రికెట్లో సెంచరీ సాధించిన భారత తొలి మహిళా క్రికెటర్‌గా స్మృతి అరుదైన ఘనత సాధించింది.

ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగిన మొట్టమొదటి మహిళా డే-నైట్ ( పింక్ బాల్ ) టెస్ట్ మ్యాచ్‌లో 127 పరుగులతో సెంచరీ సాధించడం ద్వారా అత్యుత్తమ ప్లేయర్ అవార్డు సంపాదించింది.

**మహిళా ఐపీఎల్ లోనూ అదేజోరు....**

ఐపీఎల్ మహిళా టీ-20 క్రికెట్లో అత్యధిక (3 కోట్లకు పైగా) వేలం ధర పలికిన క్రీడాకారిణిగా స్మృతి రికార్డుల్లో చేరింది. బెంగళూరు రాయల్ చాలెంజర్స్‌కు సారథిగా విజేత ట్రోఫీని అందించింది. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నిర్వహించే బిగ్ బాష్ టీ-20 లీగ్‌లో సైతం ప్రత్యర్థి బౌలర్లకు తన బ్యాటింగ్ పవర్ రుచి చూపించింది.

మెల్బోర్న్ రెనిగేడ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో సిడ్నీ థండర్స్ జట్టు ఓపెనర్ గా బ్యాటింగ్‌కు దిగిన స్మృతి 64 బంతుల్లో 14ఫోర్లు, 3 సిక్సర్లు సహా 114 పరుగుల నాటౌట్ స్కోరు సాధించడం ద్వారా... ఈ ఘనత సాధించిన భారత తొలి మహిళగా రికార్డుల్లో చేరింది.

భారత మహిళా క్రికెట్ చరిత్రలో మిథాలీ, హర్మన్ ప్రీత్ కౌర్ లాంటి దిగ్గజ క్రికెటర్లు సాధించలేని పలు అరుదైన రికార్డులను తనపేరుతో లిఖించుకొన్న స్మృతికి ఐసీసీ అవార్డులు సైతం దాసోహమనక తప్పలేదు.

ఏడాది కాలం నిలకడగా రాణించిన స్మృతికి 2018 సీజన్లో ఐసీసీ అత్యుత్తమ మహిళా వన్డే క్రికెటర్, అత్యుత్తమ మహిళా క్రికెటర్ అవార్డులు దక్కాయి. రెండు విభాగాలలో అత్యుత్తమ భారత మహిళా క్రికెటర్‌గా నిలిచిన ఘనతను స్మృతి సొంతం చేసుకొంది.

అంతర్జాతీయ క్రికెట్ మండలి ఏటా ప్రకటించే అత్యుత్తమ మహిళా క్రికెటర్ అవార్డును రెండోసారి గెలుచుకోడం ద్వారా చరిత్ర సృష్టించింది. మహిళా క్రికెట్ నంబర్ వన్ ర్యాంక్ కూడా ఆమె సొంతమయ్యింది.

2006లో ఐసీసీ తొలిసారిగా ప్రవేశపెట్టిన ఈ అవార్డును రెండుసార్లు అందుకొన్న రెండో మహిళగా, భారత తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డుల్లో చేరింది. మహిళా వన్డే లేదా టీ-20 ప్రపంచకప్ పోటీలలో భారత్‌ను విశ్వవిజేతగా నిలుపగలిగితే అరుదైన రికార్డుల స్మృతి మందన క్రికెట్ జీవితం పరిపూర్ణమవుతుంది.



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# పురాణ నామకోశాధికారి

అజరామరమని జాతి గౌరవించుకుంటున్న మహాకావ్యం- శ్రీమద్రామాయణం. వందల ఏళ్ల క్రితం ఏ క్షణాలలో వాల్మీకి మహర్షి ఘంటం ఆ మహత్తర గాథను లిఖించిందో గాని, మనతరం జీవిస్తున్న ఈ క్షణంలోను ఆ కావ్యం ప్రభావం ప్రస్ఫుటం. అందుకు రుజువు త్రోవగుంట వేంకట సుబ్రహ్మణ్యం వ్యాసపూర్ణిమ సందర్భంగా భాగ్య నగరంలో ఆవిష్కరించిన 'రామాయణ నామకోశము'. 86 ఏళ్ల వయసులో 1000 పేజీల ఈ ఉద్గ్రంథాన్ని వెలువరించిన త్రోవగుంట దీక్షాదక్షతల గురించి కొన్నిమాటలు మాత్రం, తరువాత.

హిమసానువులలోని పర్వతం మీద ఆంజనేయ స్వామి గోటితో రామాయణ గాథను లిఖించాడనీ, అదే మొదటి రామకథ అనీ చెబుతారు. నారదుడి మాట మీద వాల్మీకి శ్రీమద్రామాయణ రచన ఆరంభించాడని తెలిసిన తరువాత తన రచనను మారుతి చెరిపివేశాడని కథనం. అదే హనుమ న్నాకటకం లేదా హనుమద్రామాయణం. ఆ గాథను అంతకంటే ముందు పరమేశ్వరుడు పార్వతికి వినిపించాడంటారు. ఇది శ్రీమహావిష్ణువు ఏడవ అవతారమైన శ్రీరాముని గాథ. 24,000 శ్లోకాల నిధి. రాముడు ఏడవ అవతారం, రామాయణంలో కాండలూ ఏడే. ఏమిటీ రహస్యం! పెద్దలు వివరించాలి. అయితే వాల్మీకం తరువాత వెలువడిన రామాయణాలన్నీ అధ్యాయాలు పెంచుకున్నాయి. దానితో అన్నీ విస్తరించాయి.

వాల్మీకి శ్రీమద్రామాయణం ఆదికావ్యం. అదే ఇతివృత్తంతో భారత భూమిలోను, ఆసియాతో పాటు ఇతర ఖండాంతరాలలోను వెలువడిన 300 వరకు రామాయణాలకూ అదే మూలం. అవి మూడు వందలు కాదు, ఇంకా రెండువేలు అంటున్నారు, అయోధ్యలో స్థాపించిన రామాయణ అధ్యయన కేంద్రం పండితులు, పరిశోధకులు. బౌద్ధ, జైన వాఙ్మయం లోను రామాయణం వారి విశ్వాసాలతో మేళవించి కనిపిస్తుంది. సంస్కృతంలోనే వాసిష్ఠ రామాయణం, ఆధ్యాత్మ రామాయణం, అద్భుత రామాయణం, ఆనంద రామాయణం, లఘు వాసిష్ఠం ఉన్నాయి. 16వ శతాబ్దంలో అవధీ భాషలో వచ్చిన రామచరిత మానస్ ఉత్తరాదిన ఎక్కువ ప్రాచుర్యంలో ఉంటుంది. తెలుగులో తిక్కనామాత్యుడి నిర్వచనోత్తర రామాయణం, రంగనాథ రామాయణం, మొల్ల రామా యణం కనిపిస్తాయి. తమిళంలో కంబ రామాయణం చాలా ప్రసిద్ధి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రామాయణ గాథ వినిపిస్తుంది. బెంగాలీ, గుజరాతీ, గోవా, కన్నడ, అస్సామీ, మరాఠీ, మలయాళీ, ఒరియా వంటి ప్రముఖ భారతీయ భాషలన్నింటిలోను రామాయణాలు ఉన్నాయి. తూర్పు ఆసియాలోని చైనా, టిబెట్, జపాన్; ఆగ్నేయ ఆసియాలో కంబోడియా, ఇండోనేసియా, లావోస్, మలేసియా, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్, దక్షిణా సియాలో నేపాల్, శ్రీలంకలలో రామాయణం స్థానిక సాహిత్య శైలులతో ఉన్నాయి. తరువాత రష్యాలోను, చాలా పాశ్చాత్య దేశాలలోను రామాయణం ఆవిర్భవించింది. విశ్వనాథ సత్యనారాయణ, కేవీ పుట్టప్ప, జీడీ మద్గుల్కర్, సి. రాజగోపాలాచారి, ఆర్‌కె నారాయణ్‌తో పాటు ఇటీవలి కాలంలో వచ్చిన రామాయణాలూ విశేషంగా ఆదరణ పొందాయి.

రామాయణం ఇంత ప్రాచుర్యానికి కారణం ఆ గాథకు కథానాయకుడు శ్రీరాముడు. ఆయన మూర్తీభవించిన ధర్మం. ధర్మవర్తనుడు, ఆదర్శ వంతుడైన కుమారుడు, పాలకుడు, భర్త, అగ్రజుడు, మిత్రుడు. రామాయణంలోని ప్రతి పాత్ర శ్రీరాముడి మహత్త్వాన్ని నిలబెట్టడానికే ఉంటుంది. ఆఖరికి రావణుడి పాత్ర కూడా అంతే. కథానాయకుడు రాముడి ఔన్నత్యాన్ని నిలబెట్టడమే ధ్యేయంగా ఇతివృత్తాన్ని మలచడం అసహజం కాదు. కానీ ప్రతినాయకుడు రావణ పాత్ర చిత్రణ కూడా అంతిమంగా రాముడి ఔన్నత్యాన్ని మరింత శోభించేటట్టు చేసేదే. రామో విగ్రహవాన్ ధర్మః అని ఈ కావ్యంలో కీర్తించేది మారీచుడు. అతడు ప్రతినాయక శిబిరంలోని వాడు. కౌసల్య, కైక, సీత, మండోదరి, త్రిజట, అహల్య, తార వంటి పాత్రలను రామాయణం అందించింది. ఇందులో కొన్ని గొప్ప రాజనీతిని వివరిస్తాయి. ఆంజనేయుడు, వాలి, సుగ్రీవుడు, అంగదుడు, నీలుడు కనిపిస్తారు. ప్రముఖ విమర్శకులు, కవి పొన్నపల్లి శ్రీరామారావు 'రామాయణంలో పక్షులు' అనే పరిశోధక వ్యాసాన్నే అందించారు. అవన్నీ పాత్రలు. ఇక్కడ ప్రస్తావించిన పేర్లు కొన్ని మాత్రమే. వందలాది పాత్రలు. అవన్నీ రామాయణ కావ్య లక్ష్యాన్ని ఉన్మీలనం చేస్తాయి. రాముడి ఔన్నత్యాన్ని ఆవిష్కరించడమే ధ్యేయంగా ఆ పాత్రల చిత్రణ జరిగింది. అలాంటి పాత్రలన్నిం టినీ పరిచయం చేసే పుస్తకమే 'రామాయణ నామకోశము'.




**నామకోశము (కవిత్రయ శ్రీమదాంధ్ర మహాభారతము)**
**పే: 1367, వెల రూ.(రెండు రూ. 1398/-(రెండు భాగాలు కలిపి)**
**భాగవత నామకోశము పే796, వెల రూ 999/- రామాయణ నామకోశము, పే 1047, వెల రూ 1600/-**
**ప్రతులకు: త్రోవగుంట వేంకట సుబ్రహ్మణ్యము, 040-24534210, నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్**

# ‘అవి కాలాతీతమైన పాత్రలు!’

రామాయణం, భారతం, భాగవతం భారతీయతకు ఎత్తిన పతాకలు. కాలాతీతమైనవని పలుసార్లు రుజువైంది. ఆ మహాకావ్యాల ఇతివృత్తం అందుకు కారణం. ఆ ఇతివృత్తాన్ని ఉన్మీలనం చేసిన పాత్రల గొప్పతనం కూడా వేరే చెప్పనవసరం లేదు. ఆ మూడు పురాణాలలోని దాదాపు ఎనిమిది వేల నామాలను పరిచయం చేశారు త్రోవగుంట వేంకట సుబ్రహ్మణ్యం. ఇదొక తపస్సు. మన పురాణాలలో, ఇతిహాసాలలోని కేవలం ప్రధాన పాత్రల పరిచయం మాత్రమే ఎక్కువగా కనిపిస్తుంది. కానీ త్రోవగుంట కృషి వేరు. ఆయన సంపుటాల విస్తృతి వేరు. అందరినీ విస్తుపోయేటట్టు చేస్తుంది. అందుకు ఆయనను అభినందించాలి. ఈ గురుపూర్ణిమ సందర్భంగా వారు రామాయణ నామకోశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ‘జాగృతి’ జరిపిన మాటామంతిలోని కొన్ని అంశాలు:

**మీ నామకోశాల పరిధి చాలా పెద్దది. భారతం, భాగవతం, తాజాగా రామాయణాల మీద నామకోశాలు వెలువరించారు. వాటిలో పాత్రలు, ప్రాంతాలు, నదులు, జంతుజాలం మొదలైనవి ఎన్ని ఉన్నాయి?**

దాదాపు 8,000. పాత్రలను బట్టి పరిచయం ఉంటుంది. రామచంద్రుడు, సీత వంటి పాత్రల పరిచయం 30 పుటల వరకు కనిపిస్తుంది. యుద్ధాలు, వ్యూహాలు, శ్లోకాల ఛందస్సులను కూడా పరిచయం చేశాను. కానీ ప్రధానంగా నా కృషి పాత్రల మీదే పెట్టాను.

**ఇంతటి మహత్తర ప్రయత్నానికి ప్రేరణ ఏమిటి?**

ఒక విధంగా తిరుమల తిరుపతి దేవస్థానాల వారి మహాభారతం. 2002 నుంచి నేను భారతం చదువుతున్నాను. కొంత కొంత విరామంతో 15 సంపుటాలు వెలువడ్డాయి. 2010లో అన్నీ కలిపి రూ. 1,000తో ఇస్తామన్నారు. ఈ పద్ధతిలో భక్తజనానికి కొంత అసౌకర్యం ఉందనిపించింది. మన పురాణాలలోని ప్రతి అంశాన్ని పరిచయం చేయడంతో పాటు, అదంతా ఒకే గ్రంథంగా ఉండాలని భావించాను. అక్కడే ఈ ప్రయత్నం ఆరంభమైంది.

**ఇదివరకు కూడా కొందరు ఈ ప్రయత్నం చేశారు. ఏమిటి తేడా?**

బూదరాజు రాధాకృష్ణ నామకోశం సంకలనం చేశారు. ఇందులో ఒక పాత్రను తీసుకుంటే, అష్టాదశ పురాణాల వరకు ఆ పరిచయం ఉంటుంది. ఉపనిషత్తులు, ఆరణ్యకాలు, వేదాల వరకు ఆ పేరు జాడను ఆయన వివరించే ప్రయత్నం చేశారు. చిన్న చిక్కు...అలా చేయడం వల్ల కవిత్రయ భారత పాత్రలతో అవి సరిపోలవు. అందుకే నేను మాత్రం కవిత్రయ భారతం ద్వారా ప్రసిద్ధమైన పాత్ర లోతుపాతులు, పరిచయం దానికే పరిమితం చేయడం సరైనదని అనిపించింది. యనమండ్ర వెంకటరామయ్య, సాధు సుబ్రహ్మణ్యం వంటి వారు కూడా పురాణ పాత్రల పరిచయాలు చేశారు. నేను ఒక కావ్యంలోని పాత్రలను జననం నుంచి మరణం వరకు, ఆ కావ్య పరిధిలోనే పరిచయం చేశాను.

**ఈ కొన్నేళ్లలోనే దాదాపు నాలుగున్నర వేల పాత్రలను విరామం లేకుండా పరిశోధించి పరిచయం చేశారు. వీటిలో అద్భుతం అనిపించిన పాత్ర ఏది?**

విశ్వామిత్రుడు. రాముడి అవతారం ఎందుకో లోకానికి చెప్పే పాత్ర అదే. అదే రాక్షస సంహారం. విశ్వామిత్రుని కారణంగానే రాక్షస గణ సంహారం మారీచ సుబాహులతో ఆరంభమైంది.

**మన పురాణాలలో స్త్రీ పాత్రలు ఒక అద్భుతం. వాటి గురించి చెబుతారా?**

పంచకన్యలు అంటారు– ద్రౌపది, సీత, అహల్య, మండోదరి, తార. ఈ పాత్రలే మహాద్భుతం, మహోన్నతం.

**మన పురాణాలు లేదా ఇతిహాసాలు ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా ఆదరణకు నోచుకుంటున్నాయి. అన్ని పాత్రలను ఒకేసారి సమయంలో తదేక దీక్షతో అధ్యయనం చేశారు. అక్కడ అనుభూతి ఏమిటి?**

అన్ని పాత్రలూ సార్వకాలికమైనవి. అన్ని కాలాలకు సందేశం ఇవ్వగల పాత్రలు. అన్నింటి వెనుక శాస్త్రీయ దృక్పథం ఉంది. కానీ ఆ విషయం మనం గ్రహించడం లేదంతే!. ★



‘శ్రీమద్రామాయణం, భారతం, భాగవతాలు ఉద్గ్రంథాలు. సనాతన ధర్మానికి అనల్పమైన వ్యాప్తిని’ గావించినాయి అంటారు త్రోవగుంట (భాగవత నామకోశం). ఆ ఇతిహాసాలు, వాటిలోని పాత్రలు కాలాతీతమైనవన్నదే అంతా అంగీకరించే మాట. మహా కావ్యాలలో పాత్రలు అసంఖ్యాకంగా ఉంటాయి. అందుకే ప్రధాన పాత్రల పరిచయాలకే చాలా మంది పరిమితం అవుతూ ఉంటారు. కానీ త్రోవగుంట ద్వారా మన పురాణాలకు జరిగిన సేవ సమున్నతమైనది. వేయి పేజీల రామాయణ నామకోశం కోసం ఆయన నలభయ్ రామాయణాలను నాలుగేళ్లు అధ్యయనం చేశారు. రామాయణంతో సమాన గౌరవమే పంచుకుంటున్నా భారతం వేరు. లక్ష శ్లోకాల గ్రంథం. ఎన్నో పాత్రలు. ఆ మహా కావ్యంలోని పాత్రలతోను త్రోవగుంట, ‘నామకోశము: కవిత్రయ శ్రీమదాంధ్ర మహాభారతం’ వెలువరించారు. ఇది రెండు భాగాలు, 1300 పేజీలు. మహాభారతంగా విస్తరించిన ‘జయ’ ఇతిహాసానికి సంబంధించిన నామకోశాలు వెలువడడం 1879లో మొదలయిందంటారు త్రోవగుంట. వాటిని చూసిన వారికి ఇంతకు మించిన వివరణలు అవసరమనే అనిపిస్తుంది. ఆ లోటును తీర్చే బాధ్యతను త్రోవగుంట స్వీకరించారు. అలాగే భాగవత నామకోశము (బమ్మెర పోతన) కూడా. 800 పేజీల భాగవత నామకోశాన్ని శ్రీరాముడికి అంకితం చేశారు. దీనిని ‘నామ రత్నాకరం’ అని శ్లాఘించారు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి. భారత నామకోశము 2017, భాగవత నామకోశము 2021, రామాయణ పదకోశము 2025 సంవత్సరాలలో వెలువరించారు. వీటికి త్రోవగుంట రాసిన పీఠికలు ఎంతో విలువైనవి. అనుబంధాలుగా చేర్చిన అంశాలు కీలకమైనవి. కానీ ఆయన ఏదో విశ్వవిద్యాలయంలో తెలుగు, లేదా సంస్కృత శాఖలలో ఆచార్యుడు కాదు. కేవలం పురాణాల పట్ల సమున్నత గౌరవం కలిగినవారు. మన జాతీయ జీవనానికీ, ఈ నేల సంస్కృతికీ, ఆ వాఙ్మయానికీ ఉన్న బంధం తెలిసినవారు కావడం మరొకటి. వాటిని మనందరితో పంచుకోవడం ఒక్కటే ఆయన కోరిక.



త్రోవగుంట

# బాల జాగృతి

## భక్తాగ్రేసరులు

# నారాయణ తీర్థులు



శ్రీకృష్ణ భక్తుడు నారాయణతీర్థులు అసలు పేరు తల్లావఝుల గోవిందశాస్త్రి. ఆశ్రమ దీక్ష స్వీకరణతో 'నారాయణ తీర్థులు'గా ప్రసిద్ధులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు సమీపంలోని కాజలో జన్మించారు. సంస్కృతంలో అనేక గ్రంథాలు రాసినా, 'శ్రీకృష్ణ లీలా తరంగిణి' శాశ్వత కీర్తిని తెచ్చిపెట్టింది. భాగవతంలోని దశమ స్కంధం ఆధారంగా సంస్కృతంలో పన్నెండు అంకాలతో నాటకం రాసి, ప్రతి అంకానికి 'తరంగం' అని పేరుపెట్టారు. కృష్ణకు ఆవలి ఒడ్డున గల అత్తవారిల్లు, నరసింహక్షేత్రం వేదాద్రి వెళ్లేందుకు నది ఈదే ప్రయత్నంలో వరదనీటిలో మునిగిపోతూ ప్రాణాలపై ఆశ వదులుకుంటూ మానసికంగా సన్యసించాడు(ఆపత్సన్యాసం). నదిలో దొరికిన దుంగ సహాయంతో తీరం చేరుకొని, జరిగినదంతా భార్యకు తెలిపి సన్యసించేందుకు అనుమతి కోరాడు. గురువు శివ పరమానంద తీర్థుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా సన్యసించి 'నారాయణతీర్థులు' అయ్యారు. కూచిపూడి నృత్యానికి మూలపురుషుడు సిద్ధేంద్రయోగి (సిద్ధయ్య) నారాయణతీర్థుల శిష్యుడు.

## కథ | కోడి - నిద్ర



అనగనగా ఒక ఊళ్లో ఒక జమీందారు ఉండేవాడు. ఆయన దగ్గర వెంకయ్య, నర్సయ్య అనే ఇద్దరు పనివాళ్లుండేవారు.

జమీందారు బాగా క్రమశిక్షణ కలిగిన మనిషి. తెల్లవారుజామున కోడి కూయగానే నిద్ర లేచేవాడు.

తనతో పాటే వెంకయ్యనూ, నర్సయ్యనూ కూడా లేపి దగ్గరుండి పనులు చేయించేవాడు.

బద్ధకస్తులైన వెంకయ్య, నర్సయ్యలకు మాత్రం ఈ విషయం అస్సలు నచ్చేది కాదు.

లంకంత ఇంట్లో పందిరి మంచం మీద హాయిగా పడుకున్నా ఆయనకి అంత పొద్దున్నే మెలకువ ఎలా వస్తోందా అని అనుకునేవాళ్లు ఇద్దరూ.

కొద్ది రోజులు గమనించాక, ఆయన దగ్గర ఉన్న ఒక కోడిపుంజు పొద్దున్నే కూయడం వల్లే ఇలా జరుగుతోందని అనుకున్నారు.

అందుకే ఆ కోడిని ఎవరూ చూడకుండా తీసుకెళ్లి చంపేశారు.

తర్వాత రోజు కోడి కూయకపోవడంతో జమీందారు ఆలస్యంగా నిద్ర లేచాడు.

ఆ రోజు వెంకయ్య, నర్సయ్యలు పొద్దెక్కిం దాకా గుర్రుపెట్టి నిద్రపోయారు.

తానిలా నిద్రలేవడం వల్ల పనులన్నీ ఆలస్య

## పద్యం

**దక్షుడు లేని యింటికిఁబదార్థము వేఱొక చోట నుండి వే**
**లక్షలు వచ్చుచుండినఁబలాయనమై చనుఁగల్ల గాదు ప్ర**
**త్యక్షము వాగులున్ వరద లన్నియు వచ్చిన నీరు నిల్చునే**
**యక్షయమైన గండి తెగనట్టి తటాకములోన భాస్కరా!**

**భావం :** ధనం అనేక రూపాల్లో ఇంటికి వచ్చినప్పటికీ, గృహస్థు సమర్థత దానిని కాపాడుకోలేకపోతే అది నిలవదు. అలాగే, గండిపడిన చెరువులోకి వాగులు, వంకల నుంచి చేరినా నీరు నిలవదు.

## శ్లోకం

**యస్మాన్నోద్విజతేలోకో లోకాన్నోద్విజతే చ యః**
**హర్షామర్ష భయోద్వేగైః ముక్తోయ స్స చమేప్రియః**

**భావం :** 'లోకాన్ని (జనులను)భయపెట్టనివాడు, లోకానికి భయపడనివాడు సంతోషం, క్రోధం, భయం, మనోవ్యాకులత వంటివి లేనివాడు నాకు ఇష్టుడు' అని భగవానుడు పేర్కొన్నాడు.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| బ్రహ్మ సమాజ్ | దయానంద సరస్వతి |
| ఆర్యసమాజ్ | డాక్టర్ హెడ్గేవార్ |
| రామకృష్ణ మిషన్ | దేవేంద్రనాథ్ టాగూర్ |
| ఆర్.ఎస్.ఎస్. | స్వామి వివేకానంద |
| తత్వబోధిని సభ | రాజారామ్ మోహన్ రాయ్ |

**సమాధానాలు :** బ్రహ్మ సమాజ్–రాజారామ్ మోహన్ రాయ్; ఆర్యసమాజ్–దయానంద సరస్వతి; రామకృష్ణ మిషన్–స్వామి వివేకానంద; ఆర్.ఎస్.ఎస్.–డాక్టర్ హెడ్గేవార్; తత్వబోధిని సభ–దేవేంద్రనాథ్ టాగూర్.

## శాస్త్రవేత్తలు

### వెంకటరమణన్ రామకృష్ణన్



ప్రఖ్యాత నోబెల్ పురస్కారం పొందిన జీవరసాయన శాస్త్రజ్ఞుడు. తమిళనాడులోని చిదంబరంలో 1952లో జన్మించారు. అమెరికా వెళ్లి భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ చేసి అక్కడే స్థిరపడ్డారు. రైబోసోమ్ సబ్‌యూనిట్ పరమాణు నిర్మాణాన్ని రూపొందించారు. రసాయనశాస్త్రంలో ఈయన చేసిన పరిశోధనలకు 2009లో నోబెల్ బహుమతి పొందారు. భారత ప్రభుత్వం 2010లో పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించింది. ఈయన 2015 నుంచి 2020 వరకు లండన్‌లోని రాయల్ సొసైటీకి అధ్యక్షుడిగా పనిచేశారు.

## జనరల్ నాలెడ్జ్

1. 'ఉక్కు మనిషి' బిరుదు కలిగిన నేత ఎవరు?
2. సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యూలర్ బయోలజీ (సీసీఎంబీ) ఎక్కడుంది?
3. భారత జాతీయ క్రీడ ఏది?

జవాబులు : 1. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్; 2. హైదరాబాద్; 3. హాకీ.



మవుతున్నాయనీ, పొలానికీ ఇబ్బందవుతుందనీ కంగారు పడ్డ జమీందారు మర్నాటి నుంచీ ఎలాగైనా వేకువనే లేవాలని నిర్ణయించుకున్నాడు.

త్వరగా లేవాలన్న ఆతృతతో మర్నాడు అర్ధరాత్రే లేచాడు. తెల్లవారిపోతోందనుకుని పనివాళ్లనీ నిద్రలేపి పొలానికి పంపాడు.

తర్వాతి నుంచీ ఆయనకి ఎప్పుడు మెలకువ వస్తే అప్పుడే ఇద్దర్నీ నిద్రలేపి పనిలోకి పంపడం మొదలుపెట్టాడు.

యజమానిని ఏమీ అనలేని వెంకయ్య, నర్సయ్య కోడి ఉంటే కనీసం రోజూ ఒకే సమయానికి నిద్రలేచేవాళ్లమనీ, ఇప్పుడు మొదటికే మోసం వచ్చిందనీ అనుకుంటూ, తమ బద్ధకానికి తగిన శాస్తి జరిగిందని బాధపడ్డారు. ★

## మెదడుకు మేత

ఆ ఇంటికి ఈ ఇంటికి మధ్య ఒకటే దూలం?

జవాబు : జ. ముక్కు

## మంచిమాట

విజయాన్ని ఇచ్చేది సామర్థ్యం, దాన్ని నిలపగలిగేది నడవడిక



# వారఫలాలు

**21-27 జూలై 2025**



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొన్ని సంఘటనలు ఆశ్చర్యపరుస్తాయి. వాహనాలు విషయంలో నిర్లక్ష్యం వద్దు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపార లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగులకు శ్రమ మరింత పెరుగుతుంది. రాజకీయవర్గాలకు గందరగోళంగా ఉంటుంది. కళాకారులు, రచయితలకు కొంత నిరుత్సాహం. 24,25 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ప్రతిభావంతులుగా గుర్తింపు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. చర్చలు సఫలమవుతాయి. సోదరులతో వివాదాలు సర్దుబాటు కాగలవు. రియల్టర్లకు అనుకూల సమయం. వ్యాపారాలు విస్తరిస్తారు. పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత స్థితి దక్కుతుంది. పారిశ్రామిక, రాజకీయవర్గాలు, కళాకారులకు మరింత అనుకూల వాతావరణం. 26,27 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ధనవ్యయం. శివపంచాక్షరి పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

వాహనాలు, ఇంటికొనుగోలు యత్నాలు సానుకూలం. దేవాలయాలు సందర్శిస్తారు. ఇంటా బయటా మీదే పైచేయిగా ఉంటుంది. ఆత్మీయుల నుంచి కీలక సమాచారం. వ్యాపారస్తులు కోరుకున్న లాభాలు పొందుతారు. ఉద్యోగులకు హోదాలు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు కృషి ఫలిస్తుంది. 21,22 తేదీల్లో అనుకోని ఖర్చులు. దూర ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. జీవితాశయం నెరవేరుతుంది. విద్యార్థులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారుల విస్తరణ యత్నాలు సఫలం. ఉద్యోగులు ఆశించిన ప్రమోషన్లు దక్కించుకుంటారు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఊహించని అభివృద్ధి ఉంటుంది. 23,24 తేదీల్లో దూరప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. నృసింహస్తోత్రాలు పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

పరిస్థితులు అనుకూలించగలవు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ఆస్తుల వ్యవహారాలలో చికాకులు తొలగుతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలు సాధిస్తారు. వ్యాపారులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు ఉన్నతస్థితి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలు మరింత ఉత్సాహంగా అడుగులు వేస్తారు. 26,27 తేదీల్లో వృథా ఖర్చులు. ఆరోగ్యసమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

సన్నిహితుల నుంచి కీలక సమాచారం. నిరుద్యోగుల కష్టం ఫలిస్తుంది. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలం. కొత్త విషయాలు తెలుస్తాయి. చిరకాల కోరిక నెరవేరే సమయం. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపారులు పెట్టుబడులు సమకూర్చుకుంటారు. రాజకీయవేత్తలు, పరిశోధకులు, రచయితలకు ఆహ్వానాలు. 22,23 తేదీల్లో దుబారా ఖర్చులు. దూరప్రయాణాలు.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కష్టానికి ఫలితం దక్కించుకుంటారు. వాహనాలు, భూములు కొంటారు. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపారులు లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు ఊహించని హోదాలు. రాజకీయ వేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు పురస్కారాలు. 21,22 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థికపరిస్థితి మెరుగు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. విచిత్రమైన సంఘటనలు ఎదురవుతాయి. జీవిత భాగస్వామి తరఫున ఆస్తిలాభం ఉంటుంది. వ్యాపారాలలో లాభాలు తథ్యం. ఉద్యోగులకు ఉన్నతస్థితి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు నూతనోత్సాహం. 24,25 తేదీల్లో వృథా ఖర్చులు. కాల భైరవాష్టకం పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులు, మిత్రులతో వివాదాలు సర్దుబాటు కాగలవు. వివాహయత్నాలు కలిసివస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు రావచ్చు. రాజకీయవేత్తలు, రచయితలు, పరిశోధకులకు విదేశీ పర్యటనలు. 26,27 తేదీల్లో బంధువిరోధాలు. స్వల్ప అస్వస్థత. దుర్గాస్తోత్రాలు పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ముఖ్య కార్యక్రమాలలో పురోగతి కనిపిస్తుంది. అనుకున్నది సాధించాలన్న తపనతో ముందడుగు వేస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు పోటీపరీక్షలలో విజయం. వ్యాపారాలలో ఆశించిన లాభాలు అందుతాయి. ఉద్యోగులకు హోదాలు, ఇంక్రిమెంట్లు లభిస్తాయి. రచయితలు, కళాకారులకు సన్మానాలు, అవార్డులు రాగలవు. 22,23తేదీల్లో వివాదాలు. ఆరోగ్యసమస్యలు. శివాష్టకం పఠించండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

చిన్ననాటి సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. ఆలోచనలు అమలు చేస్తారు. ఆత్మీయులతో వివాదాలు తీరతాయి. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు. ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ఆరోగ్యం కుదుటపడి ఉపశమనం పొందుతారు. 22,23 తేదీల్లో కుటుంబంలో ఒత్తిడులు. వృథా ఖర్చులు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయం ఆశా జనకంగా ఉంటుంది. కొన్ని సమస్యలు తీరి ఊరట చెందుతారు. వివాహాది శుభకార్యాలు నిర్వహిస్తారు. కార్యజయంతో ఉత్సాహంగా సాగుతారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు రాగలవు. రాజకీయ, పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు పట్టిందల్లా బంగారమే. 25,26 తేదీల్లో వృథా ఖర్చులు, అనుకోని ప్రయాణాలు. దేవీఖడ్గమాల పఠించండి.

# పదరసం-523

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | ■ | 2 | | 3 | ■ | 4 | | 5 |
| | ■ | 6 | | ■ | 7 | | | ■ | |
| | ■ | | ■ | 8 | ■ | ■ | 9 | 10 | ■ |
| 11 | | ■ | 12 | | ■ | ■ | 13 | | ■ |
| | ■ | 14 | ■ | 15 | 16 | | ■ | 17 | |
| ■ | 18 | | 19 | ■ | | ■ | 20 | | ■ |
| 21 | ■ | 22 | | ■ | 23 | | | ■ | 24 |
| 25 | | ■ | ■ | 26 | | ■ | 27 | 28 | |
| | ■ | 29 | 30 | ■ | 31 | 32 | ■ | | ■ |
| 33 | | ■ | 34 | | ■ | | ■ | 35 | |

## ఆధారాలు

**అడ్డం**

1. కొండ, పర్వతం (2)
2. ఒకే ఒక  (3)
4. మాలపల్లి నవల రచయిత ఇంటి పేరు (3)
6. ప్రాయం, వయసు (2)
7 తరువాత (3)
9. కావున, అడవి (2)
11. ధర్మం, క్షీరం (2)
12. జంట, చెలిమి (2)
13. వర్ణం (2)
15. శివయ్య వాహనం.. బహువచనం (3)
17. అక్క భర్త (2)
18. పంక్తి, శ్రేణి (3)
20. ఆ వైపు (2)
22. ధనం (2)
23. జనులు, ప్రజలు (3)
25. లోకం దీనికి దాసోహమట (2)
26. గడ్డిపరక (2)
27. పవిత్రం (3)
29. స్నేహం, చుట్టరికం (2)
31. ఆభరణం (2)
33. మన్మథ సతి (2)
34. చేసేవాడు (2)
35. నాసిక (2)

**నిలువు**

1. పిడుగుపాటు (5)
2. ఆరున్నొక్కటి (2)
3. వానరం (2)
4. అపకారికీ చేయాలట (4)
5. అసలు కంటే ఇది ముద్దట (2)
6. అసూయ, ఓర్వలేనితనం (2)
8. జెండా, పతాకం (3)
10. అవమానం (4)
14. ఒక నక్షత్రం పేరిట కవి (3)
16. దుష్టతలంపు (5)
19. సక్రమం (2)
20. అలసట (3)
21. తూర్పునకు వ్యతిరేక దిశ (4)
24. పట్టుదల, ప్రతిజ్ఞ (2)
28. జలం (3)
30. అడ్డం 29కి వ్యతిరేకం..కింద నుంచి (2)
32. సింహాసనం, పీఠం (2)

## పదరసం - 522 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 పె | రు | 2 గు | ■ | 3 మా | 4 ని | 5 క | ■ | 6 పి | ల్లి |
| ద | ■ | 7 డి | గ్రీ | ■ | 8 దా | సి | ■ | సి | ■ |
| వి | ■ | పా | ■ | 9 దా | నం | ■ | 10 ఆ | నా | డు |
| ■ | 11 త | టి | ■ | దా | ■ | ■ | 12 క | రి | ■ |
| 13 చే | ప | ■ | 14 కా | పు | ■ | 15 చె | లి | ■ | 16 తా |
| 17 ను | తి | ■ | కి | ■ | 18 రా | వి | ■ | 19 వా | త |
| ■ | ■ | 20 మ | ■ | 21 మం | త్రి | ■ | 22 గ | డి | ■ |
| 23 వి | భూ | ది | ■ | డ | ■ | 24 కా | మ | ■ | 25 గ |
| న | ■ | ■ | 26 ఆ | లం | 27 బం | ■ | ని | ■ | రి |
| త | ■ | 28 పూ | జ్యం | ■ | టు | ■ | 29 క | ని | ష్ఠం |




తెలుగు సినిమా గత కొన్ని నెలలుగా మంచి విజయం కోసం చకోర పక్షిలా ఎదురుచూస్తూ ఉంది. ఈ యేడాది చూస్తుండగానే ఆరు మాసాలు గడిచిపోయాయి. ద్వితీయార్థంలోకి అడుగుపెట్టేశాం. త్వరలో వచ్చే పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు'తో అయినా థియేటర్లు మళ్లీ కళకళలాడతాయేమోనన్న ఆశతో సినీజనాలు ఉన్నారు.

# ప్రథమార్థం నిరాశాజనకం




ఈ యేడాది ప్రథమార్థంలో డబ్బింగ్‌తో కలిపి 155 సినిమాలు వచ్చాయి. అందులో 108 స్ట్రయిట్ చిత్రాలు కాగా మిగిలిన 47 డబ్బింగ్ సినిమాలు. జనవరిలో సంక్రాంతి కానుకగా వచ్చిన సినిమాలు మురిపించినంతగా ఆ తర్వాత ఆ స్థాయిలో విజయాన్ని పొందిన చిత్రమేదీ లేకపోవడం గమనార్హం. సంక్రాంతి బరిలో భారీ అంచనాలతో దిగిన రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' పరాజయం పాలైంది. ఆ వెనుకే వచ్చిన 'డాకు మహారాజ్' విజయం సాధించింది, కానీ కొన్ని ఏరియాల్లో పంపిణీదారులకు నష్టం వచ్చిందని స్వయంగా నిర్మాత తెలిపారు. ఇక అదే సీజన్‌లో జనవరి 14న వచ్చిన వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' విజయ పతాకాన్ని ఎగరేసింది. సీనియర్ హీరోలలో తెలుగులో ఎవరూ సాధించని రూ.300 కోట్ల గ్రాస్‌ను ఈ సినిమా సాధించింది. ఇక ఆ తర్వాత వచ్చిన మరే చిత్రం ఆ నెలలో విజయాన్ని అందుకోలేదు.

ఫిబ్రవరిలో వచ్చిన నాగచైతన్య 'తండేల్' తొలిసారి అతన్ని వంద కోట్ల క్లబ్‌లోకి తీసుకెళ్లింది. ఈ సినిమా కోసం చిత్ర బృందం పడిన శ్రమ వృథా కాలేదు. ఫిబ్రవరిలో వచ్చిన విశ్వక్ సేన్ 'లైలా' అతడిని నిరాశ పాలు చేసింది. ఇక మార్చిలో వచ్చిన చిత్రాలలో చిన్న సినిమాలదే పైచేయి అయ్యింది. ప్రియదర్శి హీరోగా నాని నిర్మించిన 'కోర్టు' మూవీ చక్కని విజయాన్ని సాధించింది. అలానే 'మ్యాడ్' సీక్వెల్ గా సితార ఎంటర్ టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించిన 'మ్యాడ్ స్క్వేర్' కమర్షియల్‌గా వర్కౌట్ అయ్యింది. కిరణ్ అబ్బరవం 'దిల్ రుబా', నితిన్ 'రాబిన్ హుడ్' చిత్రాలు వీరిద్దరికీ సక్సెస్‌ను అందించలేదు.

ఈ యేడాదిలో అస్సలు విజయాన్ని చవిచూడని మాసం అంటే ఏప్రిల్. ఈ నెలలో 28 సినిమాలు విడుదలైతే ఒక్కటంటే ఒకటి కూడా బ్రేకీవెన్ సాధించలేదు. సిద్ధు జొన్నలగడ్డ 'జాక్', రాంగోపాల్ వర్మ 'శారీ', ప్రదీప్ మాచిరాజు 'అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి', తమన్నా 'ఓదెల-2', కళ్యాణ్ రామ్ 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి', ప్రియదర్శి 'సారంగపాణి జాతకం' అన్నీ కూడా పరాజయం పాలయ్యాయి. మేలో వచ్చిన సినిమాల్లో శ్రీవిష్ణు నటించిన 'సింగిల్', సమంత నిర్మించిన 'శుభం' చిత్రాలు ఫర్వాలేదనిపించాయి. కమర్షియల్‌గా ఈ సినిమా ఘన విజయాలను అందుకోకపోయినా... వాటి బడ్జెట్ దృష్ట్యా సేఫ్ ప్రాజెక్ట్స్‌గా నిలిచాయి. ఇక ఇదే నెల మొదటి వారంలో వచ్చిన నాని 'హిట్ -3'కి భారీ ప్రచారం చేశారు. కానీ మితిమీరిన వయొలెన్స్ కారణంగా ఆ సినిమా అనుకున్న స్థాయిలో జనాలను మెప్పించలేకపోయింది.

జూన్‌లో కూడా 21 సినిమాలు వచ్చాయి. అందులో 'కుబేర', 'కన్నప్ప' సినిమాలపై విపరీతమైన చర్చ జరిగింది. ఈ రెండు సినిమాలకు వచ్చిన టాక్‌కు తగ్గట్టుగా ఇవి బాక్సాఫీస్ బరిలో పెర్ఫార్మ్ చేయలేకపోయాయి. 'కుబేర' మూవీలో ధనుష్ అద్భుతంగా నటించాడని, శేఖర్ కమ్ముల దర్శకునిగా చక్కని ప్రతిభ కనబరిచారని కొందరు ఆకాశానికి ఎత్తేశారు. తెలుగులో ఫర్వాలేదనిపించిన ఈ సినిమా తమిళనాట బోర్లా పడింది. ఇక మంచు మోహన్ బాబు కుటుంబానికి సోషల్ మీడియాలో ఉన్న ట్రోలింగ్ వ్యవహారం అందరికీ తెలిసిందే. దీనిని ఎదుర్కొని 'కన్నప్ప' కాస్తంత నిలబడింది. వ్యతిరేకత పోయి... ఈ కుటుంబంపై కాస్తంత సానుభూతి, అనుకూల పవనాలు వీచాయి. అయితే 'కన్నప్ప' కూడా బ్రేకీవెన్‌ను అందుకోలేకపోయింది.

అనువాద చిత్రాల విషయానికి వస్తే ఈ ఆరు నెలలు పెద్దంతగా కలిసి రాలేదనే చెప్పాలి. చాలా సినిమాలు ఒరిజినల్ లాంగ్వేజ్‌లో సక్సెస్ సాధించినా... డబ్బింగ్ దగ్గరకు వచ్చేసరికి ఆ స్థాయిలో విజయం సాధించలేదు. జనవరిలో వచ్చిన 'మార్కో' దీనికి ఉదాహరణ. అలానే సంక్రాంతికి తమిళనాట విడుదలై జనవరి నెలాఖరులో తెలుగు డబ్బింగ్‌తో వచ్చిన 'మదగజరాజా, ప్రేమిస్తావా' చిత్రాలదీ అదే పరిస్థితి. ఫిబ్రవరిలో వచ్చిన అజిత్ 'పట్టుదల', ప్రదీప్ రంగనాథన్ 'రిటర్న్ ఆఫ్ ద డ్రాగన్', ధనుష్ డైరెక్ట్ చేసిన 'జాబిలమ్మ నీకు అంత కోపమా', ఆది పినిశెట్టి 'శబ్దం', జీవా 'అగత్య' సినిమాలు ఆడలేదు. మార్చిలో వచ్చిన జీవీ ప్రకాశ్ కుమార్ 'కింగ్‌స్టన్', మలయాళ అనువాద చిత్రం 'ఆఫీసర్', హిందీ డబ్బింగ్ సినిమా 'కిస్ కిస్ కిస్సిక్' పరాజయం పాలయ్యాయి. కొంతలో కొంత 'ఛావా' ఫర్వాలేదనిపించింది. మోహన్ లాల్ 'ఎంపురాన్' వివాదాలకు తెర లేపింది తప్పితే, తెలుగులో సొమ్ములు వసూలు చేయలేకపోయింది. విక్రమ్ 'వీరధీరశూరన్' సైతం ఫ్లాప్ అయ్యింది. ఏప్రిల్ వచ్చిన అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఆడలేదు. అయితే మోహన్ లాల్ 'తుడురమ్' కాస్తంత ఫర్వాలేదనిపించింది. ఇంగ్లీష్ నుండి వచ్చిన అనువాద చిత్రాలు సైతం గతంలో మాదిరి ఎలాంటి సందడి చేయడం లేదు. మొత్తం మీద ఈ యేడాది ప్రథమార్థంలో విజయం ఐదు శాతం మాత్రమే ఉంది. మరి ద్వితీయార్థంలో అయినా అది పెరుగుతుందేమో చూడాలి.

**– అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్



# కెనడాలో గంగాహారతి

నిజమే, కెనడాలో గంగాహారతి కార్యక్రమం సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. అక్కడ ఉన్న ప్రవాస భారతీయులు, భారత సంతతి వారు కలసి మిస్సిస్సాగా నదినే గంగానదిగా భావించి హారతి సమర్పించారు. టీమ్ ధిషమ్ ఆధ్వర్యంలో జూలై 8న జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ మూలాలు ఉన్నవారంతా సంప్రదాయక దుస్తులలో, శంఖాలు పూరిస్తూ హారతి పట్టారు. టొరంటోలో ఉన్న భారత కాన్సులేట్ జనరల్ సంజీవ్ సకలానీ ఇందుకు సంబంధించిన ఫోటోలు షేర్ చేశారు. వేదమంత్రాలతో, శంఖారావాలతో ఆ సాయంత్రం ఎంతో ఆహ్లాదంగా కనిపించిందని ఆయన అన్నారు. విదేశాలలోని నదికి గంగాహారతి ఏమిటని కొందరు నిత్యశంకితులు యథావిధిగా సామాజిక మాధ్యమాలలో చొప్పదండి ప్రశ్నలు సంధించారు. అందుకు చక్కని సమాధానాలే వెల్లాయి. నది ఏదీ అన్నది ముఖ్యం కాదు, ఇక్కడ భావనే ప్రధానం అని చెప్పారు చాలామంది. నిజానికి భారతదేశంలో నీటిని ఎక్కడైనా గంగ అనే గౌరవిస్తారు. కెనడాలో గంగాహారతి చేపట్టిన భారతీయుల భావన కూడా అదే అయి ఉంటుంది.







From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 39




మిమ్మల్ని ఆలోచింపజేసే ఇంటర్వ్యూలు,
ఆసక్తిని రేకెత్తించే సామాజిక, సాంస్కృతిక అంశాలను
జాగృతి ఇప్పుడు యూట్యూబ్ ద్వారా అందిస్తోంది.
జాతీయ దృష్టికోణంతో వివిధ అంశాలపై
మంచి ఆలోచనలు మన ముందుంచుతోంది.
రండి, జాగృతి యూట్యూబ్ ఛానల్‌ను చూడండి, సబ్‌స్క్రైబ్
చేయండి, మీ అభిప్రాయాలు అందరితో పంచుకోండి.

www.youtube.com/@Jagrititv

చెప్పండి మెచ్చండి పంచండి

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01